# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

ఆదివారం, సెప్టెంబరు 24, 2023




## మరో వివాదస్పద కామెంట్స్

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** రిటైర్డ్ ఐపీఎస్ ఎం.నాగేశ్వరరావు ట్విటర్ వేదికగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సంసారులపై బురద చల్లడానికి వ్యభిచారులు ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటారని అన్నారాయన. అది లైంగిక వ్యభిచారులైనా.. రాజకీయ వ్యభిచారులైనా అంతే నంటూ ట్వీట్ చేశారు. ఆయన ట్వీట్.. రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబు కేసులపై వైఎస్ఆర్ - మిగతా 2వ పేజీలో

## కొత్త పార్లమెంట్‌పై కాంగ్రెస్ ఆరోపణలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌పై విమర్శలు చేశారు. ఈ బిల్డింగ్‌ని పార్లమెంట్ భవనం అనే కన్నా "మోదీ మల్టీప్లెక్స్" - 2వ పేజీలో

# మైనంపల్లి.. కాంగ్రెస్‌లో చర్చ



**హైదరాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. అభ్యర్థుల ఎంపికపై స్పీడు పెంచింది హస్తం పార్టీ. ఇప్పటికే 70 స్థానాల్లో అభ్యర్థులపై కొలిక్కి వచ్చింది కసరత్తు. ఫైనల్ చేసిన జాబితాను అధిష్టానానికి నివేదించింది స్క్రీనింగ్ కమిటీ. జాబితాను పరిశీలించి కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తుంది. మిగతా స్థానాలపై స్క్రీనింగ్ కమిటీ సమావేశం కానుంది. మరోవైపు ఢిల్లీకి క్యూ కట్టారు ఆశావాహులు. అదిష్టానం పెద్దల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో చేరికల హడావిడి కనిపిస్తోంది. పార్టీలో చేరేందుకు ఒక్కక్కరుగా ఢిల్లీచేరుకుంటున్నారు. ఇప్పటికే ఢిల్లీలోనే మైనంపల్లి హనుమంతరావు, వేముల వీరేశం, రేఖానాయక్ ఉన్నారు. మైనంపల్లి ఫ్యామిలీపై కాంగ్రెస్‌లో చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది. తండ్రి హనుమంతరావు, కొడుకు రోహిత్‌లకు రెండు టికెట్లు ఇవ్వలేమంటోంది కాంగ్రెస్ పార్టీ. ఉదయపూర్ తీర్మానాన్ని ప్రస్తావిస్తున్న పార్టీ నేతలు కుటుంబానికి ఒక్కటే టికెట్ అంటున్నారు. కనీసం ఐదేళ్లు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికే రెండో టికెట్ ఇవ్వాలని ఉదయపూర్ తీర్మానంలో ఉంది.అటు రేఖానాయక్ ఫ్యామిలీపైనా ఉదయ్‌పూర్ తీర్మానం ఎఫెక్ట్ పడుతోంది. తనతో పాటు భర్త శ్యామ్ నాయక్ కు కూడా టికెట్ ఇవ్వాలని రేఖానాయక్ డిమాండ్ చేస్తున్నారు. ఇద్దరికీ టికెట్లు సాధ్యం కాదంటోంది కాంగ్రెస్ పార్టీ. మరి పార్టీలో రెండు టికెట్ల లొల్లిని కాంగ్రెస్ పార్టీ ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.



### కాంగ్రెస్‌లోకి మైనంపల్లి

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** తెలంగాణలో ఎన్నికల సమీపిస్తున్నాయి. ఎలాగైనా బీఆర్ఎస్‌ను గద్దె దింపి అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. ఆ దిశగా వ్యూహ రచన చేస్తోంది. ఇప్పటికే ఆరు గ్యారంటీల పేరుతో హామీల వర్షం కురిపించి ప్రజలు తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు అభ్యర్థుల జాబితాపై తీవ్ర కసరత్తు చూస్తోంది. ఇంకో వైపు... బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లోని కీలక నేతలను తమ పార్టీకి చేర్చుకునేందుకు పావులు కదుపుతోంది. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. ఢిల్లీ వెళ్లిన ఆయన... ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. వేముల వీరేశంతోపాటు బీసీ - 2వ పేజీలో

## గ్రూప్‌వన్ పరీక్ష ప్రిలిమ్స్ రద్దు




**హైదరాబాద్ సెప్టెంబర్ 23:** తెలం గాణలో మరోసారి గ్రూప్‌వన్ పరీక్ష ప్రిలిమ్స్ రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. మరో సారి నిర్వహించాలని సూచించింది. జూన్ 11న గ్రూప్ వన్ ప్రిలిమ్స్ రెండో సారి నిర్వహించారు. అం దులో కూడా అక్రమాలు జరిగా యని కొందరు అభ్యర్థులు కోర్టు మెట్లు ఎక్కారు. 503 పోస్టులతో విడుదల చేసిన నోటిఫికేషన్ కోసం రెండుసార్లు ఎగ్జామ్ రాశారు. లీకేజీ ఆరోపణలతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మొదటి సారి గ్రూప్ – 1 పరీక్షను రద్దు చేసింది. పకడ్బంధీగా రెండో సారి నిర్వహించాలని భావించారు. రెండోసారి పరీక్ష నిర్వహణలో కూడా లోపాలు తలెత్తాయి. వీటిని పాయింట్ అవుట్ చేస్తూనే కొందరు అభ్యర్థులు కోర్టుకు వెళ్లారు. పరీక్షలో బయోమెట్రిక్ వివరాలు తీసుకోలేదని... హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్లు ఇచ్చారని పిటిషన్ వేశారు. దీనిపై - 2 పేజీలో



## ఎమ్మెల్సీ కవితతో ఆర్ కృష్ణయ్య భేటీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** ఎమ్మెల్సీ కవితతో ఎంపీ ఆర్.కృష్ణయ్య భేటీ అయ్యారు. ఓబీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ల సాధనపై చర్చించారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు అమలు చేసేలా కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని కోరారు. దేశంలో 50 శాతం బీసీలకు న్యాయం చేసేలా చట్టాలు ఉండాలన్నారు. బీసీ బిల్లుకు సహకరిస్తానని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. 26వ తేదీన జలవిహార్‌లో బీసీ కుల సంఘాలతో ఆయన సమావేశమవ్వనున్నారు. పార్లమెంట్‌లో వెంటనే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు ఆర్.కృష్ణయ్య. లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు.



## అక్టోబరు 2న రాష్ట్రానికి మోడీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** లంగాణ అసెంబ్లీ ఎన్నికల కార్యాచరణ కసరత్తును బీజేపీ రాష్ట్ర నాయకత్వం కొలిక్కి తెచ్చింది. ఈ ఎన్నికల్లోనూ జాతీయ నాయకత్వాన్ని వీలైనంత మేరకు భాగం చేసేలా 3

## ఆర్టీసీ అదిరిపోయే ఆఫర్

**విజయవాడ, సెప్టెంబర్ 23:** 60 ఏళ్ల పైబడిన వారికి ఏపీఎస్ ఆర్టీసీ అదిరిపోయే ఆఫర్ ఇచ్చింది. బస్సుల్లో ప్రయాణ సమయమంలో 25 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ప్రకటించింది. అయితే రాయితీని పొందాలనుకునే వృద్ధులు 60 ఏళ్లు దాటినట్లుగా ఉండే ఆధార్ కార్డు, సీనియర్ సిటిజన్ ఐడీ కార్డు, పాన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాస్ పోర్టు, రేషన్ కార్డులు తీసుకెళ్లాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. అలాగే ఫోన్‌లో ఆధార్ కార్డు చూపించినా రుజువుగా భావిస్తామని 3




## ఢిల్లీకి షర్మిల



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనంపై షర్మిల ఏదో ఒకటి తేల్చుకోవాలనుకుంటున్నారు. ఓ వైపు కాంగ్రెస్ టిక్కెట్ల కసరత్తు పూర్తవుతోంది. కమ్యూనిస్టులతో పొత్తులపైనా చర్చిస్తున్నారు. కానీ షర్మిల పార్టీ గురించి మత్రం ఎలాంటి స్పందన వ్యక్తం చేయడం లేదు. దీంతో షర్మిల ఏదో ఓ విషయం తేల్చుకోవా లని ఢిల్లీ వెళ్తున్నట్లుగ తెలుస్తోంది. ఇటీవల సీడబ్ల్యూసీ సమావేశాల సందర్భంగా హైదరాబాద్‌లో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో షర్మిల భేటీ అయ్యారు. వైఎస్సార్‌టీపీ విలీనంకు సంబంధించి ఆయన మధ్యవర్తిత్వం వహిస్తున్నారు. ఆయన కూడా ఏమీ 3

# సీఐడీ కస్టడికి చంద్రబాబు

**రాజమండ్రి, సెప్టెంబర్ 23:** రాజమండ్రి సెంట్రల్ జైల్లో టీడీపీ అధినేత చంద్రబాబును సీఐడీ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. ఉదయమే చంద్రబాబుకు ప్రత్యేక వైద్య బృందం మెడికల్ టెస్టులు చేసింది. అల్పాహారాన్ని తీసుకున్న చంద్రబాబు మెడిసిన్స్ వేసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు సరిగ్గా ఉదయం 9.30 గంటలకు ఆయనను సీఐడీ అధికారులు కస్టడీలోకి తీసుకుని, విచారణను ప్రారంభించారు. సాయంత్రం 5 గంటల వరకు విచారణ కొనసాగింది. స్కిల్ డవలప్‌మెంట్ కేసు.. చంద్రబాబు నాయుడు విచారణ 2రోజులు.. 15గంటలు.. 120 ప్రశ్నలు.. మొత్తం ఆధారాలతో సీఐడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. డాక్యుమెంట్స్ ముందుపెట్టి బాబబుపై మోపిన మొత్తం 34 అభియోగాలపై ప్రశ్నలు సంధిస్తున్నారు సీఐడీ అధికారులు.. బాబు తరఫున ఇద్దరు లాయర్ల సమక్షంలోనే.. లోకేష్, కిలారి రాజేష్, పీఏ శ్రీనివాస్ పాత్రపై ఆరా తీస్తోంది. మధ్య మధ్యలో 5 నిమిషాలు విరామం తర్వాత..మళ్లీ ప్రశ్నిస్తోంది. ఉదయం పదిగంటలకు మొదలైన విచారణ లంచ్ బ్రేక్ వరకూ కొనసాగింది. మొదటి సెషన్‌లో 3 గంటలకు పైగా సీఐడీ అధికారులు విచారణ చేశారు. ప్రతి గంటలకు ఇద్దరు చొప్పున సీఐడీ అధికారులు చంద్రబాబును ప్రశ్నించారు. ఉదయం 9.30 గంటలకు రాజమండ్రి



రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబును విచారించి తిరిగి వెళ్తున్న సీఐడీ సిబ్బంది

### మొదటి సెషన్‌లో సీఐడీ అడిగిన ప్రశ్నలు ఇవేనా!

- సీమెన్స్‌కు తెలియకుండానే వారి పేరుతో దోపిడీకి స్కెచ్ గీశారా ?
- కేబినెట్ అనుమతి లేకుండానే స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంకి ప్లాన్ చేశారా ?
- స్కిల్ డెవలప్ మెంట్ లో సీమెన్స్ 90%, రాష్ట్ర ప్రభుత్వం 10% అని జీవో ఇచ్చారా? లేదా ?
- సీమెన్స్ కంపెనీతో కాకుండా.. సుమన్ బోస్ అనే వ్యక్తితో %మీూఖ% చేసుకున్నారా? లేదా ?
- 330 కోట్ల ప్రాజెక్టును.. దోచుకోవడం కోసమే ప్రాజెక్టు వ్యయాన్ని రూ.3356 కోట్లని చూపించారా? లేదా ?
- అధికారులు అభ్యంతరం చెప్పినా డబ్బు రిలీజ్ చేయాలని ఆదేశించారా? లేదా ?
- సీమెన్స్‌తో ఒప్పందం అని చెప్పి.. డైరెక్ట్‌గా డిజైన్ టెక్‌కు 371 కోట్లు రిలీజ్ చేశారా? లేదా?
- నిధుల విడుదల నుంచి షెల్ కంపెనీలకు డైవర్ట్ చేసేంత వరకు మీ కనుసన్నల్లోనే జరిగిందా? లేదా ?
- డిజైన్ టెక్ నుంచి రూ. 240 కోట్ల ప్రజాధనాన్ని షెల్ కంపెనీలకు మళ్ళించారా? లేదా ?
- గంటా సుబ్బారావుకు, లక్ష్మీనారాయణకు చెందిన కంపెనీలకు ఆ నిధులు వెళ్ళాయా? లేదా ?
- సుమన్ బోస్, ఖన్వేల్కర్ ను జీఎస్టీ, ఈడీ పట్టుకోవడంతో నోట్ ఫైల్స్ మాయం చేయించారా? లేదా ?
- సంబంధం లేదు అంటున్న మీరే.. 13 చోట్ల సంతకాలు పెట్టారా? లేదా ?
- మొదటి సెషన్‌లో 3 గంటలపాటు చంద్రబాబును విచారించారు సీఐడీ అధికారులు. రాజమండ్రి సెంట్రల్ జైలు కాన్ఫరెన్స్ హాల్లో సీఐడీ డీఎస్పీ ధనుంజయుడు ఆధ్వర్యంలో అధికారులు ప్రశ్నలు వేశారు. అయితే కోర్టు ఆదేశాల ప్రకారం విచారణ అంశాలు బయటికి రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

## సుప్రీం కోర్టుకు చంద్రబాబు

### సీఐడీ విచారణపై క్వాష్ పిటిషన్ దాఖలు

**విజయవాడ, సెప్టెంబర్ 23:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సీఐడీ విచారణపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. సీఐడీ విచారణ కొట్టేయాలంటూ క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ సోమవారం విచారణకు వచ్చే ఛాన్స్ ఉంది. క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై చంద్రబాబు సుప్రీంకోర్టును 2

## జగన్ రాక్షసానందం

### మోత్కుపల్లి నర్సింహులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** ప్రతిపక్ష నేత చంద్రబాబును జైల్లో పెట్టి ఏపీ సీఎం జగన్ రాక్షసానందం పొందుతున్నారని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మండి పడ్డారు. హైదరాబాద్‌లో ఎన్టీఆర్ ఘాట్‌లో 2



## జగన్‌కు బెయిల్ వచ్చి 10 ఏళ్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** అక్రమాస్తుల కేసులో అరెస్టయిన సీఎం జగన్ పదహారు నెలల పాటు జైల్లో ఉన్న తర్వాత బెయిల్ పొందారు. పదేళ్లల కిందట సెప్టెంబర్ 23నే బెయిల్ లభించింది. దీనిపై టీడీపీ నేతలు సెటైర్లు వేస్తున్నారు. నారా లోకేష్ సోషల్ మీడియాలో జగన్ పై విమర్శలు గుప్పించారు. బెయిల్ డే పదో వార్షికోత్సవ శుభాకాంక్షలు జైలు మోహన్. 42 వేల కోట్లు ప్రజాధనం దోచేసి, సీబీఐ-ఈడీ పెట్టిన 38 కేసుల్లో ఏ1 అయినా పదేళ్లుగా బెయిలుపై ఉన్న ఆర్థిక 2




## పోచారం వ్యాఖ్యలపై బొత్స ఫైర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** స్కిల్ స్కామ్ కేసు ఏపీ రాజకీయాల్లో సెగలు పుట్టిస్తోంది. ఈ సెగ తెలంగాణకు కూడా తాకింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును బీఆర్ఎస్ నేతలు కొందరు వ్యతిరేకిస్తుండటంపై వైసీపీ మంత్రులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తాజాగా.. తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చంద్రబాబు అరెస్టుపై చేసిన వ్యాఖ్యలపై మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. రాజ్యాంగ పదవిలో ఉండి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలు సరికాదంటూ పేర్కొన్న ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ.. పోచారం శ్రీనివాస్‌రెడ్డి 2

## కాంగ్రెస్‌లోకి మైనంపల్లి

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య పలువురు ముఖ్యనేతలు కూడా కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. 2014 ఎన్నికల్లో నకిరేకల్‌లో బీఆర్ఎస్ నుంచి వీరేశం ఎమ్మెల్యేగా గెలిచారు. 2018లో ఓడిపోయారు. ఆయన మీద గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బీఆర్ఎస్‌లో చేరడంతో వీరేశాన్ని పార్టీ పక్కన పెట్టింది. గత ఐదేళ్లుగా ఆయన స్వతంత్రంగానే పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ టికెట్ దక్కకపోవడంతో... కాంగ్రెస్‌లోకి జంప్ అవుతున్నారు వేముల వీరేశం. రాజీనామా చేసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కుమారుడు రోహిత్‌తోపాటుతో ఢిల్లీ వెళ్తున్నట్టు తెలుస్తోంది. శుక్రవారం రాత్రి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ఆయన.. కాంగ్రెస్‌లో చేరికపై ఇవాళ కాంగ్రెస్ పెద్దలతో సంప్రదింపులు జరపనున్నారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో మైనంపల్లి కూడా ఢిల్లీ వెళ్లి... వారితో చర్చలు జరపనున్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ అయ్యి.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరికపై అధికారిక ప్రకటన చేస్తారని సమాచారం. కూత్బుల్లాపూర్ నుంచి మైనంపల్లికి, మెదక్ నుంచి ఆయన కుమారుడు రోహిత్‌రెడ్డికి టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ నెలాఖరులోగా మైనంపల్లి, ఆయన కుమారుడు కాంగ్రెస్ కప్పుకుంటారని చెప్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతూనే ఉంటాయని అంటున్నారు ఆ పార్టీ నేతలు. భువనగిరికి చెందిన బీఆర్?ఎస్ నేత కూడా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సమాచారం. వారు కాకుండా బీఆర్ఎస్, బీజేపీ నుంచి మరో 10 నుంచి 12 మంది నేతలు మరో వారం రోజుల్లో కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## మరో వివాదస్పద కామెంట్స్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించే ఆయన ఈ ట్వీట్ చేశారంటూ చర్చ జరుగుతోంది. ఎం.నాగేశ్వరరావు.. ఆయన రూటే సపరేటు. ఐపీఎస్ అధికారిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే ఎన్నో వివాదాస్పద ట్వీట్లు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పేర్లపై జరుగుతున్న రగడపైనా ఆయన కాంట్రావర్సీ కామెంట్స్‌తో స్పందించారు. ఆంధ్రప్రదేశ్ పేరును వైఎస్ఆర్ ప్రదేశ్‌గా మార్చేస్తే ఎలాంటి సమస్య ఉండదంటూ ఏపీ సీఎం జగన్‌కు సలహా కూడా ఇచ్చారు. కోనసీమ జిల్లా పేరు మార్పుపై ఆందోళనలు విస్తృతమైన సమయంలో ఆయన అలాంటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక, ఐపీఎస్ ఆఫీసర్‌గా రిటైర్ అయ్యే వారం ముందు కూడా హిందూత్వానికి అనుకూలంగా ట్వీట్ చేసి వివాదాలకు తెరతీశారు. స్వాతంత్ర్య కాలం నాటి ముస్లిం విద్యావేత్తలను కించపరిచేలా, మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఆయన చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇప్పుడు కూడా ఆయన ఘాటు వ్యాఖ్యలతోనే ట్వీట్ చేశారు. సంసారులపై బురద చల్లడానికి వ్యభిచారులు ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటారని.. అది లైంగిక వ్యభిచారులైనా.. రాజకీయ వ్యభిచారులైనా అంతేనంటూ ట్వీట్ చేశారు. అంటే... చంద్రబాబును అనుకూలంగానే ఆయన ట్వీట్ చేశారంటున్న కొందరు విశ్లేషకులు. స్కిల్ స్కామ్‌లో అరెస్ట్ అయిన చంద్రబాబును రెండు రోజుల సీఐడీ కస్టడీకి అప్పగించింది ఏసీబీ కోర్టు. ఆయన అవినీతి చేశారని... ఆధారాలతో సహా దొరికిపోయారని వైసీపీ సర్కార్, మంత్రులు, నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ సమయంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎం.నాగేశ్వరరావు చేసిన ఈ ట్వీట్ వివాదాస్పదంగా మారింది. సంసారులపై బురద చల్లడానికి వ్యభిచారులు ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటారంటూ ఆయన ట్వీట్ చేయడంతో.. చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడాలంటూ చర్చ జరుగుతోంది. 1986 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన మన్నెం నాగేశ్వరరావు తెలుగువ్యక్తి. ఒడిశా క్యాడర్ చెందిన ఐపీఎస్ అధి.కారి. వరంగల్ జిల్లామంగపేట మండలం బోర్‌నర్సాపూర్.. ఆయన స్వగ్రామం. 2018లో సీబీఐ డైరెక్టర్‌గా కూడా పని చేశారు. 2020 ఆగస్టులో రిటైరయ్యారు. పదవిలో ఉన్నప్పటి నుంచే వివాదాస్పద వ్యాఖ్యలు చూస్తున్నారు నాగేశ్వరరావు. ఇప్పుడు మరోసారి... ఆయన స్టయిల్‌లో ట్వీట్ చేసి... మరో వివాదానికి అగ్గి రాజేశారు.

## కొత్త పార్లమెంట్‌పై కాంగ్రెస్ ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

అంటే మంచిదంటూ మండి పడ్డారు. అక్కడ అంతా ఆయన చెప్పినట్టే నడుస్తోందని అసహనం వ్యక్తం చేశారు. పాత పార్లమెంట్ భవనాన్ని బాగా మిస్ అవుతున్నానని, కొత్త భవనం చాలా ఇరుగ్గా ఉందని అన్నారు. మోదీ ప్రభుత్వం కావాలనే హైప్ చేసి కొత్త పార్లమెంట్‌ని నిర్మించారని, ఈ ఆర్కిటెక్చర్‌తో ప్రజాస్వామ్యాన్ని చంపేశారని ఫైర్ అయ్యారు. ట్విటర్‌లో సుదీర్ఘ పోస్ట్ పెట్టి మోదీ సర్కార్‌పై ఇలా ఆగ్రహం వ్యక్తం చేశారు. "కొత్త పార్లమెంట్ ప్రారంభోత్సవానికి మోదీ సర్కార్ చాలా హడావుడి చేసింది. అనవసరంగా హైప్ చేసింది. అది కేవలం ప్రధాని మోదీ ఆలోచనలకు అనుగుణంగా కట్టుకున్న భవనం మాత్రమే. అందుకే దాన్ని పార్లమెంట్ అనడం కన్నా మోదీ మల్టీప్లెక్స్ అంటే మంచిది. నాలుగు రోజుల పాటు ఆ పార్లమెంట్‌కి వెళ్తే కానీ అర్థం కాలేదు ఎంత ఇరుగ్గా ఉందో. రెండు సభల్లోని లాబీల్లో అనవసరమైన చర్చలు జరుగుతున్నాయి. అబద్ధాలు ప్రచారమవుతున్నాయి. ఆర్కిటెక్చర్ ప్రజాస్వామ్యాన్ని చంపేస్తుందనడానికి ఇదే నిదర్శనం. ఈ విషయంలో ప్రధాని మోదీ సక్సెస్ అయ్యారు"పాత పార్లమెంట్ భవనంతో పోల్చుకుంటే...కొత్త భవనంలో హాల్స్ సౌకర్యంగా లేవని, ఒకరినొకరు చూడాలంటే బైనాక్యులర్స్ వాడాలేమో అంటూ సెటైర్లు వేశారు జైరాం రమేశ్. సభల మధ్య నడిచేందుకు పాత భవనంలో చాలా సులువుగా ఉండేదని, ఇక్కడ మాత్రం అంతా ఇరుగ్గా ఉందని అన్నారు. "కొత్త పార్లమెంట్ హాల్స్‌లో ఒకరినొకరు చూసుకోవాలంటే బైనాక్యులర్స్ వాడాలేమో. ఏ మాత్రం సౌకర్యంగా లేవు. పాత పార్లమెంట్ బిల్డింగ్ ఎన్నో చరిత్రాత్మకైన చర్చలకు వేదికగా నిలిచింది. అందులో రెండు సభల మధ్య నడవడానికి ఎంతో అనువుగా ఉండేది. కొత్త బిల్డింగ్‌లో పొరపాటున దారి తప్పితే వెనక్కి వచ్చేందుకు కూడా లేదు. అంతా కన్‌ఫ్యూజన్‌గా ఉంది. 2024లో మోదీ ప్రభుత్వం మారాక కానీ ఈ కొత్త భవనాన్ని సరైన విధంగా వినియోగించుకునే అవకాశముండదు. అసలు ఈ బిల్డింగ్ నిర్మించేటప్పుడు సరైన విధంగా సలహాలు తీసుకోలేదని మాకు సమాచారం అందింది. అందుకే ఇలా తయారైంది. మా వాళ్లందరి అభిప్రాయం ఇదే. **- జైరాం రమేశ్, కాంగ్రెస్ సీనియర్ నేత**

## సీఐడీ కస్టడికి చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సెంట్రల్ జైలుకు చేరుకున్నారు సీఐడీ అధికారులు బృందం. 9 మంది అధికారుల బృందం స్కిల్ స్కాంలో ఉదయం 10 గంటలకు విచారణ మొదలు పెట్టింది. జైలులోని చంద్రబాబు బ్యారక్ ప్రాంతంలోనే ప్రత్యేక గదిలో విచారణ కొనసాగింది. విచారణలో ఇద్దరు మధ్యవర్తులు, ఒక ఫొటో గ్రాఫర్ ఉన్నారు. ధనుంజయ నేతృత్వంలో ఒక్కో టీమ్‌లో ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు ఉన్నారు. చంద్రబాబు సమాధానాలను రికార్డు చేసేందుకు ల్యాప్‌టాప్, ప్రింటర్లు, వీడియో చిత్రీకరణ చేశారు. విచారణకు ముందు చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించారు.మొదటి గంటలో చంద్రబాబును వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు సీఐడీ అధికారులు. ఇప్పటివరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు సేకరించిన ఆధారాలకు అనుగుణంగా ప్రశ్నలు సంధించారు. చంద్రబాబు పీఏ శ్రీనివాస్ ఎందుకు అమెరికా పారిపోయాడు? పెండ్యాల శ్రీనివాస్‌కు అమెరికా వెళ్లేందుకు విమాన టికెట్లు ఎవరు తీసుకున్నారు? సీమెన్స్ మాజీ ఎండి సుమన్ బోస్‌తో ఏ ఏ లావాదేవీలు నిర్వహించారు? చంద్రబాబు పీఏ శ్రీనివాస్‌కు ఇన్‌కమ్‌టాక్స్ శాఖ ఇచ్చిన నోటీసులపై ఏమంటారు? డిజైన్టెక్ కంపెనీ అధిపతి ఖన్వేల్కర్‌తో ఉన్న అనుబంధమేంటీ?షెల్ కంపెనీల ఏర్పాటు వెనక ఎవరెవరు ఉన్నారు? స్కిల్ డెవలప్‌మెంట్ నిధుల విడుదలకు ఎందుకు తొందరపడ్డారు? అధికారులపై ఎందుకు ఒత్తిడి తెచ్చారు? కీలకమైన ఫైళ్లు ఎలా మాయమయ్యాయి?

# జగన్ రాక్షసానందం: మోత్కుపల్లి నర్సింహులు

నివాళులు అర్పించిన తర్వాత ఆయన మీడియతో మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్ తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. . "జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్‌దే బాధ్యత. జగన్‌ను నమ్మి ఏపీ ప్రజలు పూర్తిగా మోసపోయారు. చంద్రబాబు లాంటి నేతలను తీసుకెళ్లి జైలులో పెట్టి రాక్షసానందం పొందుతున్నారు. వైఎస్ కూడా ఇలా ఎప్పుడూ పరిపాలన చేయలేదు. ప్రజల కోసం ఐదేళ్లలో బడ్జెట్‌లో రూ.7-8 లక్షల కోట్లు ఖర్చు చేసిన పెద్ద మనిషి చంద్రబాబు. అలాంటి వ్యక్తి ముష్టి రూ.300 కోట్లకు ఆశపడతారా?" అని ఏపీ మోత్కుపల్లి ప్రశ్నించారు.

2018 ఎన్నికల సమయంలో ఇదే ఘాట్ నుంచి నేను మాట్లాడుతూ జగన్ గెలవాలని ప్రచారం చేశానన్నారు. తన పిలుపుతో దళిత వర్గాలు, పేద వర్గాలన్నీ ఏకమై జగన్ ను గెలిపించాయన్నారు. అధికారంలోకి వచ్చిన తెల్లారే జగన్ మైకంలోకి వెళ్లాడు. ఆ మైకం ఎంత వరకు వెళ్లిందంటే... తల్లిని ఇంటి నుంచి బయటకు పంపించాడు. జైల్లో ఉన్నప్పుడు ఆయన కోసం వేల కిలోమీటర్లు నడిచిన చెల్లెలు షర్మిలను మెడబట్టి బయటకు గెంటాడు. ఆయన పాలన ఎలా



ఉందంటే... రాజధాని లేని రాజ్యాన్ని నడిపిస్తున్నాడు. జగన్ పాలించే రాష్ట్రంలో రాజధానే లేదు. 151 సీట్లు ప్రజలిస్తే అది అహంకారంలోకి వెళ్లింది. ఒక్క ఛాన్స్ ఇస్తే బాగా పాలిస్తాడని ప్రజలు నమ్మారు. కానీ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా జగన్ పాలిస్తున్నాడు. మాట్లాడిన వాడినల్లా కొట్టి, తిట్టి, భయపెట్టి నియంత మాదిరి జగన్ రాజ్యమేలుతున్నాడని మోత్కుపల్లి మండిపడ్డారు. 74 సంవత్సరాల పెద్దమనిషి, ఈ దేశానికే నాయకుడు, వాజ్ పేయి ప్రభుత్వానికి సలహాదారుడిగా ఉన్న చంద్రబాబును జైల్లో పెట్టి రాక్షసానందం పొందుతున్నావా? నువ్వొక దుర్మార్గుడివి. 2021లో కేసు బుక్ అయింది. కేసులో ఉన్న వారంతా బెయిల్ పై ఉన్నారు. ఇప్పుడు చంద్రబాబును ఏ ఆధారాలు లేకుండా అరెస్ట్ చేయడం ఏమిటి? చంద్రబాబు వంటి పెద్ద మనిషిని అరెస్ట్ చేయాలంటే గవర్నర్ పర్మిషన్ తీసుకోవాలి. ఏపీలో టీడీపీ హయాంలో రూ. 7 - 8 లక్షల కోట్ల బడ్జెట్ చంద్రబాబు చేతుల మీదుగా ప్రజలకు వెళ్లింది. అలాంటి పెద్ద మనిషి ముష్టి రూ. 371 కోట్లకు దిగజారుతాడా? మాట్లాడేందుకు నీకు సిగ్గు, బుద్ధి ఉందా? మూడు సార్లు ముఖ్యమంత్రి, ఎన్నడూ ఏ ఆరోపణ కూడా రుజువు కాలేనటువంటి పెద్దమనిషి చంద్రబాబు. ఆయన ఏనాడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. వ్యక్తులే లేకుండా చేయాలనుకుంటున్నావా జగన్? ఈ నాలుగేళ్లు ఏం పీకావని నేను అడుగుతున్నా. ఎన్నికలు రేపు అనగా.. ఈరోజు చంద్రబాబును అరెస్ట్ చేయడంలో నీ ఉద్దేశం ఏమిటి? చంద్రబాబు వయసుకు విలువిచ్చి నీవు వెంటనే ఆయనకు క్షమాపణ చెప్పు" అంటూ జగన్ పై మోత్కుపల్లి ఫైర్ అయ్యారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీలో కీలకంగా ఉన్న మోత్కుపల్లి ఆ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత చంద్రబాబుపై విమర్శలు చేశారు. గత ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీకి పని చేశారు.

# సుప్రీం కోర్టుకు చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఆశ్రయించారు. ఆయన తరపున లాయర్లు సుప్రీకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో ఇప్పటి వరకు ఏపీలో ఉన్న కేసు ఇప్పుడు ఢిల్లీకి చేరింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్‌లోని కోర్టుల్లో వరుస షాక్‌లు తగిలాయి. విజయవాడ ఏసీబీ కోర్టు, హైకోర్టుల్లో చంద్రబాబుకు ఊరట లభించ లేదు. సీఐడీ పిటిషన్‌తో చంద్రబాబుకు రెండు రోజుల పాటు కస్టడీకి విజయవాడలోని ఏసీబీ కోర్టు అను మతించింది. ఇక ఈ కేసును కొట్టివేయాలంటూ చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేస్తూ తీర్పు వెలువరించింది. ఇకపై ఈ కేసులపై సుప్రీంకోర్టులోనే తేల్చుకోవాలని చంద్రబాబు టీం నిర్ణయానికి వచ్చింది. నిన్నటి నుంచి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఇవాళ సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ ఫైల్ చేశారు. నిన్న హైకోర్టులో పిటిషన్ కొట్టివేసిన తర్వాత టీడీపీ లీగల్ టీమ్ చంద్రబాబుతో చర్చించింది. చంద్రబాబుతో న్యాయవాది లక్ష్మీనారాయణ ములాఖత్ అయ్యారు. సీఐడీ కస్టడీ, క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన అంశాలను చంద్రబాబుకు వివరించారు. సుప్రీంకోర్టును ఆశ్రయించడంపై బాబుతో చర్చించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీలోని అంశా లను టీడీపీ లీగల్ టీమ్ అధ్యయనం చేసి సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసింది. చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను సోమవారం సుప్రీంలో విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న నారా లోకేష్.. సుప్రీంకోర్టు న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నారు. సుప్రీం కోర్టులో తీర్పు వచ్చేంతవరకు ఢిల్లీలోనే లోకేష్ ఉండనున్నారని తెలుస్తోంది. సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట వస్తుందని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. సుదీర్ఘ వాదనల తర్వాత



హైకోర్టు చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టేసింది. చంద్రబాబు క్వాష్ పిటిషన్ కొట్టిసిన హైకోర్టు తీర్పుకాపీలో చాలా అంశాలపై క్లారిటీ ఇచ్చింది. సెక్షన్ 482 సీఆర్‌పీసీకి సంబంధించి సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని పేర్కొంది. నిహారిక ఇన్‌ఫ్రా మహారాష్ట్ర ప్రభుత్వం కేసును న్యాయమూర్తి ఉదహరించారు. ఇన్ని ఆధారాలున్న ఈ కేసులో క్వాష్ పేరిట ఇప్పుడు మినీ ట్రయల్ నిర్వహించలేమని స్పష్టం చేసింది. 2021 నుంచి ఇప్పటివరకు 140 మంది సాక్షులను సీఐడీ విచారించిం దని తెలిపింది. దాదాపు 4వేల డాక్యుమెంట్ ఆధారాలను పరిశీలనలోకి తీసుకున్నట్టు వెల్లడించారు. ఈ కేసు అన్ని రకాలుగా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపాల్సిందని కోర్టు భావిస్తోం దన్నారు. ఈ కేసును క్వాష్ పేరిట నిలిపివేయలేమని... దర్యాప్తును నిలువరించలేమని అభిప్రాయపడింది. ఈ పరిస్థితుల్లో నిందితులకు ఎలాంటి ఊరట కలిగించలేమని... దీనికి సంబంధించిన అన్ని పిటిషన్లు డిస్మిష్ చేస్తున్నట్టు తీర్పు చెప్పింది. ప్రస్తుతం చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలులో సిఐడీ అధికారులు విచారిస్తున్నారు. ఉ.9.30 గంటల నుంచి విచారణ సాగుతోంది. గంటకోసారి ఐదు నిమిషాల గ్యాప్ ఇస్తూ క్వశ్చన్ చేస్తున్నారు. ఈ విచారణ ఆదివారం కూడా జరగనుంది.

## జగన్‌కు బెయిల్ వచ్చి 10 ఏళ్లు

ఉగ్రవాది జైలు మోహన్ ప్రజాస్వామ్య వ్యవస్థల్ని ధ్వంసం చేస్తూ, రాజ్యాంగాన్ని కాలరాస్తూ, నీతిమంతుల్ని జైలుకు పంపుతున్నాడు . జైలులో ఉండాల్సిన జగన్ పదేళ్లుగా బెయిలుపై ఉంటే, జనంలో ఉండాల్సిన నిజాయితీపరుడు సీబీఎన్ జైలులో ఉన్నారని అన్నారు. ఈ ట్వీట్ వైరల్ గా మారింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు జగన్ అక్రమాస్తుల కేసును సిబిఐ చేపట్టింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన తండ్రి అధికారాన్ని ఉపయోగించుకుని అక్రమ మార్గాల్లో భారీగా ఆస్తులు కూడబెట్టారని సీబీఐ కేసులు నమోదు చేసిది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు ప్రముఖ వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలు జగన్ అక్రమాస్తుల కేసుల్లో నిందితులుగా ఉన్నారు. సీబీఐ ఎఫ్‌ఐఆర్‌లో రిపోర్టులో 58 కంపెనీలు, 13 మంది వ్యక్తుల పేర్లను నమోదు చేసి 2012 మే 27న సీబీఐ.. జగన్‌ను అరెస్టు చేసింది. ఈ కేసుకు సంబంధించి 16 నెలల పాటు జగన్ చంచల్ గూడ జైలులో ఉన్నారు. 2013 సెప్టెంబర్ 23లో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అప్పట్నుంచి కేసు సాగుతూనే ఉంది.జగన్ అక్రమాస్తుల కేసులను సత్వరం విచారించాలంటూ తెలంగాణ హైకోర్టులో మాజీ ఎంపీ హరిరామజోగయ్య ప్రజా ప్రయోజన వ్యాజ్యం కూడా దాఖలు చేశారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై ఉన్న అక్రమాస్తుల కేసుల విచారణ గతంలో ప్రతి శుక్రవారం జరిగేది. సీఎంగా బాధ్యతలు చేపట్టక ముందు వరకూ ప్రతి శుక్రవారం జగన్ కోర్టుకు హాజరయ్యేవారు. అయితే సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వివిధ కారణాలు, అధికారిక బాధ్యతల కారణంగా విచారణకు హాజరు కావడం లేదు. మధ్యలో కోవిడ్ కారణంగా కోర్టు విచారణ నిలిచిపోయింది. ఆ తర్వాత శుక్రవారం కూడా విచారణ జరగడం లేదు. ప్రజాప్రతినిధులపై ఉన్న తీవ్రమైన నేరాల అభియోగాలను కూడా ఏడాదిలోపు విచారణ పూర్తి చేయాలని గతంలో సుప్రీంకోర్టు నిర్దేశించింది. గతంలో రోజువారీ విచారణ ప్రారంభమయింది. కానీ తర్వాత ఆగిపోయింది. సీఎం జగన్ తో పాటు ఇతరులు రకరకాల పిటిషన్లు వేసి.. కేసు విచారణను ఆలస్యం చేస్తున్నారని సీబీఐ అధికారులు కూడా కోర్టుకు పలుమార్లు చెప్పారు. అయినప్పటికీ.. ఇంకా ఈ కేసుల్లో అసలైన ట్రయల్ ప్రారంభం కాలేదు. ఇప్పటికీ కొన్ని పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఉన్నాయి.

# పోచారం వ్యాఖ్యలపై బొత్సా ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. రిమాండ్ ఖైదీగా ఉన్న వ్యక్తి గురించి ఇలా మాట్లాడవచ్చా అని, వారి సీఎం కేసీఆర్‌ను అడిగితే చెబుతారంటూ పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఏదైనా మాట్లాడవచ్చు కానీ.. వ్యవస్థల ను తాకట్టు పెట్టేలా వ్యవహరించకూడదంటూ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ.. ఏపీలో గత టీడీపీ హయాంలో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో చంద్రబాబు అరెస్టు, తర్వాత చోటు చేసుకుంటున్న పరిణామాలపై మరోసారి ఘాటుగా స్పందించారు. ముఖ్యంగా చంద్ర బాబు తాజాగా జడ్జితో తాను నీతిమంతుడినని చెప్పుకోవడం.. ఆయనకు తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి మద్దతివ్వడంపై బొత్స ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజా జీవితంలో ఉన్నవాళ్లు అవినీతి లేకుండా పాలన చేయాలంటూ బొత్స పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 371 కోట్లు ఇచ్చిన తర్వాత సీమెన్స్ ఇవ్వాల్సిన 2900 కోట్లు ఏమైయ్యాయంటూ ఆయన ప్రశ్నించారు. మధ్యలో డిజైన్ టెక్ కంపెనీ ఎందుకు వచ్చిందని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. సీమెన్స్ కంపెనీని తాము ఎప్పుడూ తప్పు పట్టలేదని బొత్స తెలిపారు. గుజరాత్లో సీమెన్స్ కంపెనీ నేరుగా ప్రాజెక్టు చేపట్టిందని, ఏపీలో అలా జరగలేదంటూ బొత్స సత్యనారాయణ వివరించారు. ఈ కేసులో ఎవరెవరి పాత్ర ఉందో అందరినీ నిందితులుగా చేరుస్తా మని.. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాత చంద్రబాబు పాత్ర లేదని ఎలా చెబుతారంటూ బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై స్పందించిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి.. చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికమంటూ వ్యాఖ్యానించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే అరెస్ట్ జరిగిందని, రాజకీయాల్లో ఇలాంటి తీరు సరికాదంటూ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయం చేయకూడదని.. రాజకీయం అంటే కక్షలు, కుట్రలు కాదని గుర్తించాలంటూ వ్యాఖ్యానించారు.

# గ్రూప్ వన్ పరీక్ష ప్రిలిమ్స్ రద్దు

(మొదటి పేజీ తరువాయి)

విచారించిన న్యాయస్థానం పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. వీలైనంత త్వరగా మరోసారి పరీక్ష నిర్వహించాలని ఆదేశించింది

**విద్యార్థికి ఫేయిల్ లక్ష ఇవ్వాలి**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. గ్రూప్ -1 నోటిఫికేషన్ పై హైకోర్టు తీర్పుపై స్పందించారు. తెలంగాణ గ్రూప్ 1 నోటిఫికేషన్ లో జరిగిన అవకతవకల వల్లే బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ 1 నోటిఫికేషన్ తెలంగాణ ప్రభుత్వ తప్పిదమని ఆరోపించారు. ఒక్కో అభ్యర్థికి రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను, ప్రభుత్వ పెద్దలను జిల్లాల వారిగా అడ్డుకుంటామని హెచ్చరించారు. పారదర్శకంగా పని చేయాలని కోరారు. యువతకు న్యాయం జరిగేలా చేయూతనివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. హైకోర్టులు మూడు అంశాలను పరిగణనలోకి తీసుకున్నాయన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీని గెలిపించి యువత సమస్యలు పరిష్కరిస్తామని బల్మూరి వెంకట్ అన్నారు.గ్రూప్ వన్ పరీక్షలపై బలుమూరు వెంకట్ హైకోర్టును ఆశ్రయించారు. బల్మూర్ వెంకట్ పిటిషన్ పైనే హైకోర్టు తీర్పు ఇచ్చింది. గ్రూప్ వన్ పరీక్షలు రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. గ్రూప్ వన్ పరీక్షల్లో మళ్ళీ నిర్వహించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జూన్ 11వ తేదీన నిర్వహించిన పరీక్షలు రద్దు చేసింది. బయోమెట్రిక్ విధానంతో పాటు ఓఎంఆర్ విధానంలో అవకతవకలపై పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం పరీక్షలను సక్రమంగా నిర్వహించలేదని వెంకట్ అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. టీఎస్పీఎస్సీ తీరుపై హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. గ్రూప్-1లో, బయోమెట్రిక్ విధానం లేకపోవడం, అవకతవకలు జరి గాయని హైకోర్టు భావించి రద్దు చేసిందన్నారు. ఇప్పటికైనా టీఎస్పీఎస్సీ ప్రక్షాళన జరగాలన్నారు. విద్యార్థులు మనోధర్యం కోల్పోరాదని తెలిపారు. టిఎస్పిఎస్సి ప్రక్షాళన చేసి మళ్ళీ గ్రూప్ 1 పరీక్షలు యధావిధిగా నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పందించి టిఎస్పిఎస్‌ని ప్రక్షాళన చేయాలని తెలిపారు.అలా చేయకపోతే మంత్రులను అధికారులు ఎక్కడెక్కడ అడ్డుకొని తీరుతామన్నారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు తగిన న్యాయం చేస్తామన్నారు. గ్రూప్ 1 రద్దుతో ఆందోళన చేస్తున్న విద్యార్థులది న్యాయపోరాటమని తెలిపారు. ప్రక్షాళన చేయాలని మేము చెప్తూ వచ్చామన్నారు. కానీ ప్రభుత్వం మొండిగా వ్యవహారం చేసిందన్నారు. గ్రూప్ వన్ లో బయోమెట్రిక్ విధానం అమలు చేయలేదన్నారు. షీట్ లో గందరగోళం సృష్టించారని మండిపడ్డారు. ఎగ్జామ్ ఐపోగానే హాజరైన విద్యార్థుల వివరాలకు 17 రోజుల తర్వాత ఇచ్చిమ వివరాలకు తేడా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 258 మంది అదనంగా ఎలా వచ్చారు? 258 షీట్స్ అదనంగా జోడించారు? అని ప్రశ్నించారు. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారికి నిరాశ ఎదురైతుందన్నారు. మీద నమ్మకం లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెంబర్లు..అధికారులపై చర్యలు తీసుకోవాలని, సీఎం కేసీఆర్ నైతిక బాధ్యత వహిస్తూ.. రాజీనామా చేయాలన్నారు.

# అక్టోబరు 2న రాష్ట్రానికి మోడీ



(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికలు రచిస్తోంది. బహుముఖ వ్యూహంతో ఎన్నికల కార్యాచరణను ముం దుకు తీసుకెళ్లాలని కిషన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. సభలు, సమావేశాలు, ఇతర ఎన్నికల కార్యక్రమాలు ఎలా చేపట్టాలి, ఎప్పుడు చేపట్టాలని అనే కార్యాచరణపై ఈ నెల ఆఖరు లోపు తుది నిర్ణయానికి వచ్చి.. వచ్చే నెల నుంచి దానిని అమలు చేయడానికి సిద్ధమైంది. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు రానున్నారు. అదే రోజు నిజామాబాద్, మహబూబ్‌నగర్ లలో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొంటారని రాష్ట్ర నాయకత్వం వెల్లడించింది.మోదీ పర్యటన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆ తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలు రాష్ట్రానికి రానున్నారు. వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఈ మేరకు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి.. రాష్ట్ర నేతలతో సమావేశమై ఎన్నికల కార్యాచరణను ఖరారు చేస్తారని పార్టీ నేతలు తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 119 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 3 మార్గాల్లో బస్సు యాత్ర చేపట్టాలని రాష్ట్ర నాయకత్వం మొదటి ప్రణాళిక వేసుకుంది. ప్రస్తుతానికి బస్సు యాత్రలను వాయిదా వేసింది. బస్సు యాత్రల స్థానంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు, నాలుగు సభలను నిర్వహించాలని నిర్ణయించారు. ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే సభలను రాజకీయ సభలుగానే పరిగణించి.. వాటిని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది.అసెంబ్లీ నియోజకవర్గాల్లో సభల తేదీలను.. ఒకటీ రెండు రోజుల్లో ఖరారు చేసే అవకాశాలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సభలను ప్రారంభించి.. ముఖ్యనేతలు, కేంద్ర మంత్రులు, పార్టీ జాతీయ నాయకులు పాల్గొనేలా షెడ్యూల్ రూపొందించాలని భావిస్తున్నారు. బీఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించింది.. కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన ఒకటీ రెండు రోజుల్లో ఉండనున్నట్లు తెలుస్తోంది.. ఈ నేపథ్యంలో బీజేపీ అభ్యర్థుల జాబితాను కూడా వీలైనంత త్వరగా అక్టోబర్ మొదటి వారంలో వెల్లడించడానికి సిద్ధమవుతున్నారు రాష్ట్ర నేతలు. నియోజకవర్గానికి ముగ్గురు లేదా నలుగురి పేర్లను గుర్తించి.. సర్వేలు, పార్టీ నేతల అభిప్రాయాలు, వివిధ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీ ముఖ్యనేతలంతా.. అసెంబ్లీ బరిలో నిలవాల్సి ఉంటుందని ఇప్పటికే జాతీయ నాయకత్వం సంకేతాలు ఇచ్చింది. కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సహా ఇతర కీలక నేతలు అందరూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం దాదాపు ఖాయం అయిపోయినట్లు తెలు స్తోంది. బూత్ కమిటీలు, మండల కమిటీలతో సమావేశం అవుతూ ఎన్నికల సంసిద్ధతపై.. నియోజకవర్గాల వారీ నాయ కులు పరిశీలన చేస్తున్నారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరకించే విషయంపై దృష్టి పెట్టారు. నియోజకవర్గ ఇంఛార్జీలు తమ రాష్ట్ర కమిటీకి సెగ్మెంట్ల వారీగా నివేదికలను అందజేయనున్నారు.

# ఢిల్లీకి షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

చెప్పకపోతూండటంతో షర్మిలకు ఏ నిర్ణయం తీసుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ కాంగ్రెస్ నేతలు షర్మిలను చేర్చుకోవద్దన్న గట్టి పట్టుదలతో ఉన్నారు. కోమటిరెడ్డి వంటి ఒకరిద్దరు ఓకే చేసినా..ఇతరులు మాత్రం వద్దంటున్నారు. షర్మిల ను పార్టీలో చేర్చుకోవడం వల్ల కాంగ్రెస్‌కు తీవ్ర నష్టం ఉంటందని భావిస్తున్నారు. అందుకే..షర్మిల ఏపీలో పని చేయాలని కాంగ్రెస్ హైకమాండ్ సూచిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటికే పార్టీ విలీనంపై షర్మిల నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే ప్రకటన చేస్తానంటూ ఇటీవల వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలో తెలిపారు. కానీ తెలంగాణలో రాజకీయాలు చేయాలా? లేదా ఏపీలో షర్మిల సేవలను ఉపయోగించుకోవాలా? అనే దానిపై తర్జనభర్జన జరుగుతోంది. ఏపీకి వెళ్లాలని షర్మిలను కాంగ్రెస్ కోరుతుండగా.. ఆమె అక్కడికి వెళ్లేందుకు తిరస్కరిస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లోనే ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం తెలంగాణకు భారం అని భావిస్తోంది. షర్మల పార్టీ కాంగ్రెస్ లో విలీనం కారణంగా ఆ పార్టీలో ఉన్న ఒకరిద్దరు నేతలు కూడా వెళ్లిపోతున్నారు. షర్మిల పాదయాత్రలో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి తన పార్టీ తరపున ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న పోటీ చేస్తారని ప్రకటించారు. ఆయనను తన సోదరుడిగా చెప్పారు.కానీ ఇప్పుడు ఆ ఏపూరి సోమన్న షర్మిల పార్టీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరిపోవాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఇందిరా శోభన్ రాజీనామా చేశారు. ఇక ఆ పార్టీలో ముఖ్య నేతలంటూ ఎవరూ లేకుండా పోయారు. షర్మిల ఒంటరిగా నిలిచారు. పార్టీ కార్యక్రమాలను కూడా ఆమెపెద్దగా చేపట్టడం లేదు. షర్మిల వచ్చే ఎన్నికల్లో పాలేరు నుంచి పోటీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరగా.. ఆయన అక్కడ నుంచి టికెట్ ఖరారు చేశారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నయి. దీంతో షర్మిల పోటీ చేసే విషయంపై క్లారిటీ రాకపోవడంతో కాంగ్రెస్‌లో వైఎస్సార్‌టీపీ విలీనానికి బ్రేక్‌లు పడ్డాయి. ఢిల్లీ పర్యటనలో పార్టీ విలీనంపై తుది చర్చలు జరుగుతాయని, అనంతరం షర్మిల క్లారిటీ ఇచ్చే అవకాశముందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఒక వేళ కాంగ్రెస్ హ్యాండిస్తే షర్మిల ఏం చేస్తారన్నదానిపై ఆసక్తి ఏర్పడింది.

# ఆర్టీసీ అదిరిపోయే ఆఫర్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పుకొచ్చారు. పైన చెప్పిన వాటిల్లో ఏ ఒక్క కార్డును వెంట తీసుకొచ్చినా.. టికెట్లలో పాతిక శాతం రాయితీ కల్పిస్తామన్నారు. అయితే అన్ని జిల్లాల డీఎంలు, సూపర్ వైజర్లు.. కండెక్టర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆర్టీసీ అధికారులు వివరించారు. ప్రత్యేక సమావేశాల ద్వారా సిబ్బందికి, ఏటీబీ ఏజెంట్లకు ప్రజల్లో ఎలా అవగాహన కల్పించాలో సూచించాలన్నారు. విమాన ప్రయాణాల తరహాలోనే ఆర్టీసీ బస్సుల్లోనూ మల్టీ సిటీ టికెటింగ్ సదుపాయాన్ని ఆర్టీసీ ప్రవేశ పెట్టబోతున్నట్లు వెల్లడించింది. ఒక పట్టణం లేదా నగరం నుంచి మరో పట్టణం, నగరానికి నేరుగా బస్సు సౌకర్యం లేనప్పుడు బ్రేక్ జర్నీ విధానంలో ఆన్ లైన్ ద్వారా రిజర్వేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది. తిరుపతి నుంచి భద్రాచలం వెళ్లేందుకు నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తిరుపతి నుంచి విజయవాడకు, అక్కడి నుంచి భద్రాచలానికి ఒకేసారి రిజర్వేషన్ చేసుకోవచ్చు. అదే విధంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి చెన్నై, బెంగళూరు వంటి దూర ప్రాంతాలకు కూడా బస్ రిజర్వేషన్ చేసుకునే సౌలభ్యం కల్పించారు. బ్రేక్ జర్నీ సమయం కనీసం రెండు గంటల నుంచి గరిష్టంగా 22 గంటల వరకు ఉండొచ్చు. మొదటి దశలో రాష్ట్రంలో 137 పట్టణాలు, నగరాల నుంచి ఈ మల్టీ టికెటింగ్ సదుపాయాన్ని ఆర్టీసీ ప్రవేశ పెట్టింది. ఆ తర్వాత దశల్లో మరిన్ని పట్టణాలకు ఈ సౌలభ్యాన్ని విస్తరించనుంది.దసరాకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ అదిరిపోయే శుభవార్త చెప్పింది. ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే వారికి 10 శాతం రాయతీ ఇవ్వబోతున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 15వ తేదీ నుంచి 29వ తేదీల మధ్యలో ప్రయాణానికి రానుపోనూ ఒకేసారి టికెట్లు బుకింగ్ చేసుకుంటే, తిరుగు ప్రయాణంపై 10 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు వెల్లడించింది. ఆయా తేదీల్లో ప్రయాణానికి ఈ నెల 30వ తేది వరకు ముందస్తు రిజర్వేషన్ చేసుకునే ప్రయాణికులకు మాత్రమే 10 శాతం రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేసింది. రిజర్వేషన్ సదుపాయమున్న అన్నీ సర్వీసుల్లో రాయితీ అమల్లో ఉంటుందని పేర్కొంది."బతుకమ్మ, దసరా చాలా పెద్ద పండుగలు. ఈ పర్వదినాలకు హైదరాబాద్ నుంచి ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ అనేక మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేందుకు 10 శాతం రాయితీని ఇవ్వాలని సంస్థ నిర్ణయించింది. దసరా పండుగ సెలవుల సమయంలో 15 రోజులు మాత్రమే ఈ రాయితీ అమల్లో ఉంటుంది. సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు ఈ డిస్కౌంట్ సదుపాయాన్ని ఉపయోగించుకొని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి. టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం సంస్థ అధికారిక వెబ్ సైట్ http://tsrtconline.inని సంప్రదించాలి."

*– టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్*

## ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆర్మూర్:** PVR భవన్‌లో ఘనంగా నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నవనాథ సిద్ధుల గుట్టకు వెళ్లి నవనాథ సిద్దేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అర్మూర్ నియోజక వర్గంలో మాక్లూర్ మం డలం, మాదాపూర్, నందిపేట్ టౌన్, షాపూర్, డొంకేశ్వర్ మండలం, కుదావంద్పూర్, మచ్చెర్ల,ఆలూరు మండలం, ఆర్మూర్ రూరల్ ఫతేపూర్ లో ఆయా గ్రామాల్లో కార్యకర్తల సమక్షంలో కేకులు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు యవకులు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సహాయం



**నిజాంబాద్ జిల్లా, వాయిస్ టుడే (సెప్టెంబర్ 23):** సుర్బిర్యాల్ గ్రామంలో క్యాన్సర్‌తో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త తిరుపతి గౌడ్‌ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మాజీ జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులు, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోర్త రాజేంధర్ వీరి వెంట ఆర్మూర్ మండల వైస్ ప్రెసిడెంట్ రటం అరుణ్, నందిపెట మండల అధ్యక్షులు మంద మహిపాల్. జనరల్ సెక్రటరీ బత్తుల ప్రవీణ్ , పెంట ఇంద్రుడు, వైఎస్ గంగాధర్, మహేందర్ ఫతేపూర్ గ్రామశాఖ అధ్యక్షులు సునీల్ రెడ్డి. సుర్బర్యల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్యం లక్ష్మి కుటుంబానికి పరామర్శ



**నిజాంబాద్ జిల్లా, వాయిస్ టుడే (సెప్టెంబర్ 23):** భీంగల్ మండలం, సికింద్రాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మన్నం అంజా గౌడ్ తల్లి గారైన స్వర్గీయ మన్యం లక్ష్మి ద్వాదశ దిన కర్మకు పాల్గొని వారి కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించిన రాష్ట్ర మంత్రి ప్రశాంత్ రెడ్డి సతీమణి వేముల నీరజ రెడ్డి స్వర్గీయ మన్నం లక్ష్మి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి ఎప్పుడు ఏ అవసరం ఉన్న అండగా ఉంటానని వేముల నీరజ రెడ్డి ధైర్యాన్ని చెప్పి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ పార్టీ అధ్యక్షుడు దొనకంటి నరసయ్య కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుణ వీర్ రెడ్డి పచ్చల నడుకుడ సర్పంచ్ ఏనుగు శ్వేత గంగారెడ్డి, భీంగల్ పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ ,భీంగల్ సొసైటీ వైస్ చైర్మన్ జిన్న శోభన్, సికింద్రాపూర్ సర్పంచ్ గంగాధర్ బండారి సంధ్య గంగాధర్, పెద్దమ్మ గుడి తండా సర్పంచ్ సవిత రమేష్ తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

**జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ .. గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో సి.సి కెమెరాల ఏర్పాటు**



**జగిత్యాల జిల్లా బ్యూరో (సెప్టెంబర్ 23, 23)వాయిస్ టుడే:** (గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.జగిత్యాల పట్టణంలో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలు టవర్ సర్కిల్, లడ్డూ కాజా, తీన్ ఖని, నిమర్జనం జరిగే చింత కుంట చెరువు ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్లు ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.జిల్లా ఎస్పీ వెంట డిఎస్పి వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు, డి ఈ రాజేశ్వర్, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, ఆరిఫ్ అలీ ఖాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# మర్రి వెంకటయ్య కాలనీలో మహా అన్నదానం

**మహా గణపతి అందరికీ మంచి చేస్తాడనే నమ్మకం..**

**ప్రతి సంవత్సరం గణేషుడి కృప కోసం అన్నదానం తన కర్తవ్యంగా 'కొక్కొండ రమేష్ ' ఔదార్యం..**



**గ్రేటర్ వరంగల్, (వాయిస్ టుడే ప్రతినిధి):** ఆ అది దేవుడి కృపా, కటాక్షం కోసం తపించంది ఎవరు..? సకల దేవతలను పూజించే ముందు ఆది దేవుడైన గణపతి దేవుడిని ఆరాధించడం ముఖ్యం.. అలాంటి ఆది దేవుడి కోసం ప్రతి ఏటా నిర్వహించే గణపతి నవరాత్రి వేడుకలను ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహిస్తారు.. ఈ క్రమంలో కొందరు భక్తులు ఆ ఆది దేవుడి ఆరాధనలో భాగంగా భక్తులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఇదే నేపథ్యంలో వరంగల్ నగరంలోని మర్రి వెంకటయ్య కాలనీకి చేసిన ప్రముఖ లాయర్ కొక్కొండ రమేష్ తన విశాలమైన దాతృత్వం ద్వారా... గణపతి దేవుడి మీద గల అపార భక్తిని చాటుకుని శనివారం మర్రి వెంకటయ్య కాలనీలో మహా అన్నదానం కార్యక్రమం చేపట్టారు. సుమారు 800 మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు, భోజనం కోసం ఏ ఒక్కరికీ లోటు లేకుండా కొక్కొండ రమేష్ నిత్యం పర్యవేక్షణ చేస్తూ.. కాలనీ వాసుల మన్ననలు పొందారు.. ఈ సందర్భంగా కొక్కొండ రమేష్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం గణేషుడి కృప కోసం అన్నదానం చేయడం జరుగుతుందని అన్నారు...

## దుబ్బాకలో ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపిన అంగన్వాడీ ఉద్యోగులు



**దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి తమ న్యాయమైన డిమాండ్లకు కృషి చేయాలని అంగన్వాడీ ఉద్యోగులు కోరుతున్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఐ సి డి ఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి ఉద్యోగుల సమ్మె 13వ రోజు సందర్భంగా ఆయాలు అంగన్వాడి ఉద్యోగులు ఒంటి కాలు పై నిల్చోని ప్రభుత్వానికి నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైంది అన్నారు గత 13 రోజులుగా అంగన్వాడి ఉద్యోగులు తమ కుటుంబాలను వదిలేసిన సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరించడం సరిఅయిందని కాదన్నారు ప్రభుత్వం శాంతియుతంగా చేసుకుంటే కక్ష సాధింపు చర్యలకు పును కుంటుందని అదే కాకుండా వారికి చౌక బోటీలు అందజేయడం ఎంత వరకు సమన్వయమని ప్రశ్నించారు మన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి తమకు చర్చలకు పిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

## సామాజిక మాద్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు...!

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్**



**వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి):** సామాజిక మాద్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే వారిపై చట్టపరమైన తీసుకోబ డుతాయని వరంగల్ పోలీస్ కమీషనర్ సూచిం చారు. ఎవరైన వ్యక్తులుగాని, సంస్థలు గాని ఎవరిపైనగాని తప్పుడు ఆరోపణలకు చేసిన అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, యూట్యూబ్ లాంటి సామాజిక మాద్యమాలను వేదుక చేసుకోని తప్పుడు పోస్టులు చేస్తే వారిపై తీసుకునే చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి. ఇందులో భాగంగా ఆరోపణలకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేయడంతో పాటు సామాజిక మాద్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేసేందుకుగాను వినియోగించిన కంప్యూటర్లు, ల్యాప్ టాప్లు, హర్డ్ డిస్కు, సెల్ఫోన్లు ట్యాబ్లతో పాటు ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు సాక్ష్యాల సేకరణ, దర్యాప్తులో భాగంగా వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

# సమ్మె చేస్తుండగా సొమశిలి పడిపోయిన అంగన్వాడి ఆయమ్మ ఆసుపత్రికి తరలింపు



**దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 23:** సిద్దిపేట జిల్లా దుబ్బాక ఐ సి డి ఎస్ కార్యాలయం వెనుక రుద్రారం గ్రామానికి చెందిన అంగన్వాడి ఆయా స్పృహ తప్పి పడిపోయింది ఈ సందర్భంగా అంగన్వాడి ఆయాలు సమ్మెలో భాగంగా అంగన్వాడి ఉద్యోగులతో రుద్రారం కు చెందిన అంగన్వాడి ఆయా లక్ష్మీనరసమ్మ సమ్మెలో పాల్గొన్నారు ఒక్కసారిగా ఆయా సృహ తప్పి పడిపోవడంతో అంగన్వాడీ ఉద్యోగులు ఆందోళనకు గురయ్యారు వెంటనే అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం ఆయా లక్ష్మీ నరసవ్వ పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్పారు.




అమీన్‌పూర్, బంధం కొమ్ము పరిధిలోని "కృష్ణ బృందావన్ కాలనీ అసోసియేషన్" అధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు అన్నసమరధన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో కాలనీ వాసులు , అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు

**శ్రీనివాసనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

అంబర్ పెట్ : సెప్టెంబర్ 23, (వాయిస్ టూ డే) అంబర్ పేట నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుగుతున్నాయి. బాగ్ అంబర్ పెట డివిజన్‌లోని శ్రీనివాసనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దర్శించుకున్నారు. ఇక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు డా.నాగసాయన్న, పులిపాటి శ్రీనివాస్, రాజ్ పాల్, శేషుకుమార్, డా.శివప్రసాద్, కోడూరి సురేష్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు సీహెచ్ చంద్రమోహన్, ఎర్రబోలు నరసింహారెడ్డి, శ్రీరాములుముదిరాజ్, టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూను దొంగిలించిన ఇద్దరి అరెస్టు

ఎల్బీనగర్, వాయిస్ టుడే: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడి చేతిలో ఉంచిన లడ్డూలను దొంగలించిన ఇద్దరిని వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ జలంధర్ రెడ్డి కథన ప్రకారం మన్సూరాబాద్ కు చెందిన కావేరి పృథ్వీరాజ్, జి.అజయ్, బొడ్డుపల్లి మహేష్ గణనాథుల చేతిలో ఉంచిన లడ్డూలను దొంగిలించారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టగా, అందులో ఇద్దరు యువకులను అరెస్టు చేశారు. చోరీ కేసులో మరో ఇద్దరు మైనర్ బాలలుగా గుర్తించినట్లు ఇన్‌స్పెక్టర్ జలంధర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నారు.




# గ్రూప్ వన్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలి

- టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే రద్దుచేసి, కొత్త బోర్డు నియామకం చేపట్టి గ్రూప్ వన్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలి
- ఓయూ విద్యార్థి నిరుద్యోగ యువకులు



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): గ్రూప్-1 ప్రిలిమ్స్ మళ్లీ రద్దు చేయడం పట్ల, టీఎస్పీఎస్సీ వైఖరిని నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నిరుద్యోగులు, గ్రూప్స్ అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. యూనివర్సిటీ లైబ్రరీ నుండి విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, వర్సిటీ మెయిన్ రోడ్డుపై బైఠాయించి టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డితో కలిసి మార్కెట్లో చేపలను అమ్మినట్లు, ప్రతి పేపర్ ని అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మీద, టీఎస్పీఎస్సీ బోర్డు మీద తమకు నమ్మకం లేదని స్పష్టం చేశారు. ఎన్నో ఆశలతో తమ తల్లిదండ్రులు, తిని,తినక కూలి పనిచేసి డబ్బులు పంపిస్తుంటే, ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్ నగర్ , దిల్ షుఖ్ నగర్, ప్రాంతాల్లో ఉంటూ కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సంపాదించాలి అనుకున్న తమకు, అవినీతి పాలకుల వల్ల నిరాశే మిగిలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ బోర్డు కుమ్మక్కై పేపర్లను అమ్ముకుంటు తమ జీవితాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లిళ్లు కాకుండా, గడ్డాలు పెంచుకొని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఎంతోమంది అభ్యర్థుల ఉసురు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగులుతుందని హెచ్చరించారు. రాజ్యాంగబద్ధమైన టీఎస్పీఎస్సీ బోర్డును అవినీతి మయం చేసి, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న బోర్డు చైర్మన్ తక్షణమే బర్తరఫ్ చేయాలన్నారు. బోర్డును రద్దు చేసి, నూతన టిఎస్పిఎస్సి ఏర్పాటు చేశాక తిరిగి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రతి విద్యార్థి నిరుద్యోగి, గ్రామ గ్రామాన తిరిగి కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి, బీఆర్ఎస్ పార్టీని బొంద పెడతామని హెచ్చరించారు.

### కాంగ్రెస్ హయాంలో చేయని అభివృధిని

# కేసీఆర్ వేల కోట్లతో అభివృద్ధి చేశారు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 23(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం లోని కే.పి.హెచ్.బి కాలనీ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి శనివారం 41 వ రోజు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర నిర్వహించారు. పలు కాలనీలలో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 4,5, ఎంఐజీ బ్లాక్ లో రూ. 20 లక్షలు నీటి పైపు లైన్ కు కేటాయించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో వేలకోట్ల తో అభివృద్ధి చేశామని, అందులో భాగంగానే కెపిహెచ్బి డివిజన్లో పార్కులను, రోడ్లు ,డ్రైనేజీలు ఇండోర్ స్టేడియంల ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలను కలిగించమన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో 74 పార్కులను ఇప్పటివరకు అభివృద్ధి చేశామని, ప్రతి డివిజన్ లో ఇండోర్ స్టేడియాలు వ్యాయామ శాలలు సైతం ఏర్పాటు చేసి అభివృద్ధి చేశామని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టాభిషేకం కడతారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.



## గ్రూప్ వన్ రద్దు కి నైతిక బాధ్యత వహిస్తూ సీఎం క్షమాపణ చెప్పాలి

- టీఎస్పీఎస్సీ చైర్మన్, చైర్మన్ పదవికి రాజీనామా చేసి... క్షమాపణ చెప్పాలి
- ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు జీవన్

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిరుద్యోగుల విశ్వసనీయత కోల్పోయిందని, ప్రశ్న పత్రాల లీకేజీ ఘటన అనంతరం ప్రభుత్వం పక్కా ప్రణాళికతో, పకడ్బందీగా నిర్వహించకుండా అనేక లోపాలతో నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహించడంతో మరోసారి హై కోర్టు గ్రూప్ -1 రద్దు చేయడంతో నిరుద్యోగ యువత దిగ్భ్రాంతికి గురి కావడం జరిగింది. దీనికి నైతిక భాధ్యత వహిస్తూ... కేసిఆర్ తక్షణమే గన్ పార్క్ వద్దకు వచ్చి మోకాళ్ళపై ఉండి నిరుద్యోగ యువతకు క్షమాపణ చెప్పాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు జీవన్ డిమాండ్ చేశారు. ప్రశ్న పత్రాల లీకేజీ, లోపభూయిష్టమైన పరీక్షల నిర్వహణతో నిరుద్యోగుల జీవితాల పాలిట శాపమైందని, పరీక్షల నిర్వహణలో తీవ్రంగా విఫలమైన కమీషన్ చైర్మన్, సభ్యులు నిరుద్యోగులకు క్షమాపణ చెప్పి, వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక



### అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ లో చేరికలు

ఎల్బీనగర్, వాయిస్ టుడే: పేద, బడుగు, బలహీనవర్గాల కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు హరీష్ రెడ్డి, రోహిత్, సురేష్ యాదవ్, మహేష్, శ్రీహరి, శరత్, వేణు, ప్రశాంత్, శ్రీనిధి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందోజు సత్యంచారి ఆధ్వర్యంలో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నానని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త శ్రీనివాస్ యాదవ్, హస్తినపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ రెడ్డి, నాయకులు దేరంగుల కృష్ణ, కంచర్ల శివారెడ్డి, నాగిరెడ్డి, సాయి, విజయ్, మహేష్, అధిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్, వాయిస్ టుడే: మంత్రి పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. మంత్రి మహేందర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి నివాసానికి తరలివెళ్లి పుష్పగుచ్చాలను అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామ రమణారెడ్డి మాట్లాడుతూ పట్నం మహేందర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, నాయకులు అర్విద్, ఖదీర్, హుస్సేన్, రాంలక్ష్మణ్, నాగరాజు, దర్వేష్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## గణపతి మండపాలలో కార్పొరేటర్ శిరీషా బాబూరావు ప్రత్యేక పూజలు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ కె.పి.హెచ్.బి కాలనీ రోడ్ నెంబర్ 2 లో యూత్ లీడర్ జాన్ మోసెస్ ఆహ్వానం మేరకు వివేక్ నగర్ లో ముత్యపాగ శ్రీనివాస్ మరియు లలితల ఆహ్వానం మేరకు రాఘవేంద్ర కాలనీలలో ఖైలా మరియు బీరప్ప ల ఆహ్వానం మేరకు బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు వివిధ ప్రాంతాలలో కొలువై ఉన్న గణనాధులను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, భీమ్ రావు, గడ్డం శీను, హైమవతి, సుభాషిణి, జ్యోతి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

బాలానగర్ :సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి శనివారం గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిర్వాహకులతో కలిసి కార్పొరేటర్ అవుల రవీందర్ రెడ్డి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరునికి ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రత్యేక పూజలు

ఫతే నగర్ :సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి కార్పొరేటర్ సతీష్ గౌడ్ హాజరై భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, ఫతేనగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, కన్నయ్య, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, శేఖర్ గౌడ్, బాలకృష్ణ, సురేష్ నాయుడు, సురేందర్ నాయుడు, నర్సింహులు, రవీందర్ గౌడ్, విజయ్, శ్రీనివాస్, రామ్ భద్రి కిరణ్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మహిళలకు 33% సీట్లు కెటాయింలి

- బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లోనే మహిళలకు 33 శాతం సీట్లు కెటాయించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి?
- కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్



కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 23(వాయిస్ టుడే) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చట్టసభలలో నారీశక్తి బలాన్ని పెంచుతూ 33% మహిళా రిజర్వేషన్ ఏర్పాటు చేస్తూ జీవోను అమలు చేయడంతో పీఆర్ నగర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పోరేటర్ కోడిచెర్ల మహేందర్ హాజరై మాట్లాడుతూ 6 దశాబ్దాలుగా గత ప్రభుత్వాలు చేయలేనిది కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నేడు మహిళా సాధికారతను గుర్తు చేస్తూ చట్టసభలలో మహిళలకు తగు గౌరవాన్ని పెంచి న్యాయం చేయాలని 33 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయమన్నారు. అలాగే గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ అనేక చట్టాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆధునీకరిస్తూ చట్టాలు చేయడం మనమంతా గమనిస్తున్నామని గుర్తు చేశారు. ఆర్టికల్ 370 రద్దు కావచ్చు, ముస్లిం సోదరీమణులకు త్రిబుల్ తలాక్ రద్దు చేస్తూ ఆ సోదరీమణులకు ఎంతో ఉపశమనం కలిగించారన్నారు. ఇవే కాకుండా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 70 సంవత్సరాల వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే పథకాలను కూడా తీసుకొచ్చారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా రిజర్వేషన్ లోనే అమలైతే వారి సీట్లకు ముప్పుతప్పదని భావించిన వ్యక్తులు అనేకమంది ఉన్నారన్నారు. నిన్న కేటీఆర్ ఒక సమావేశంలో మాట్లాడుతూ మహిళలకు సముచిత న్యాయం కల్పించాలని, అవసరమైతే తన సీటును వదులుకుంటానన్న వారు గతంలో టికెట్లు ప్రకటించేటప్పుడు వారు ఆపార్టీ అధిష్టానం ఎంత మంది మహిళకు సీట్లు కెటాయించారో గమనించాలన్నారు. కేవలం 7 సీట్లు మాత్రమే మహిళలకు కల్పించిన కేసీఆర్ కేటీఆర్ నేడు మా స్వీట్లు వదులుకుంటామని చెప్పడం హాస్యస్పదమ న్నారు. నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడొచ్చే ఎన్నికల్లోనే కేటీఆర్ కావచ్చు మరియు బీఆర్ఎస్ లో ఉన్న మంత్రి అజయ్ కుమార్ కావచ్చు వారి సీట్లను వారి కుటుంబాలలో మరియు వారి చుట్టాలలో ఉన్న మహిళలకు కాకుండా వారి పార్టీలో ఉన్నటువంటి సాధారణ కార్యకర్తలకు కేటాయించి మహిళలపై వారికున్న చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకోవాలన్నారు. ఈ రిజర్వేషన్ల ద్వారా రాజకీయ నాయకులలో ఉన్న వారి సతీమణులకు మరియు వారి బిడ్డలకు వారి కుటుంబీకులకు కాకుండా పార్టీలలో సాధారణంగా పనిచేసే మహిళా కార్యకర్తలకు కేటాయిస్తే ఎంతో ఉపయోగకరమన్నారు. అన్ని కులాల అన్ని వర్గాల మహిళా మణులకు 33 రిజర్వేషన్లలో కులాల వారిగా రిజర్వేషన్లు కేటాయించే అవకాశం కూడా త్వరలో ఉంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు డివిజన్ ఉపాధ్యక్షులు శోభ రాజన్, డివిజన్ అధ్యక్షులు మనోహర్, రమేష్ నాయుడు, భాస్కర్, పొలాకి కిషోర్, హదీప్, సుహాసిని, జానకి, రంగమ్మ, నవ్య, కావేరి, దీవెన, సుప్రియ, శ్యామల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలి



అంబర్ పేట: సెప్టెంబర్ 23, (వాయిస్ టూ డే) తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే అగ్రగామిగా ఉన్నాయని ఆ సంక్షేమ పథకాల పనితీరును గమనించే రాష్ట్రంలోని ప్రజలు కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి అభివృద్ధిని కొనసా గించాలనుకుంటున్నారని దానిలో భాగంగా ఆటో యూనియన్ నాయకులు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చేసి బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రచారం నిర్వహించాలను కుంట న్నట్లు తెలిపి స్వచ్ఛందంగా పోస్టర్లను తమ ఆటోలకు పెట్టుకొని తమ మద్దతును తెలియ జేస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. అంబర్పేట్‌లోని మున్సిపల్ గ్రౌండ్లో హైదరాబాద్ బిఆర్టియు కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గెలవయ్య, బి.ఆర్టియు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నిరంజన్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ప్రచారం నిర్వహించదలుస్తూ పోస్టర్లను తమ ఆటోలకు అంటించి ప్రచారం నిర్వహించ తలబెట్టామని పోస్టర్లను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆవిష్కరించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి మరియు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని మరోసారి అధికారంలో కూర్చోబెడుతుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు.

## అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ బింగి జంగయ్య

బోడుప్పల్, క్రాంతి కాలనీ సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) : క్రాంతి నగర్ కలని శ్రీ కొండ పోచమ్మ దేవాలయం లో గణేష్ మండపం వద్ద కార్తికేయ రియల్ ఇస్టేట్స్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అన్న ప్రసాదాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, బింగి యోగేష్ యాదవ్, తదుపరి స్టాలిన్ కాలనీ ,ఆర్టీసీ కాలనీ మరియు ఓల్డ్ విలేజ్ లో శ్రీ గణనాథుని మండపాలను సందర్శించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఈపీటీఆర్ఐతో ఏఎంఎస్ అవగాహన ఒప్పందం



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) ఉస్మానియా యూనివర్సిటీలోని ఆంధ్రమహిళా సభ (ఏఎంఎస్) ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ వుమెన్ బోటనీ విభాగం ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ (ఈపీటీఆర్ఐ)తో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మేరకు ఈపీటీఆర్ఐ లో నిర్వహించిన కార్యక్రమంలో ఒప్పందంపై కళాశాల సెక్రెటరీ డాక్టర్ పి. రజని, ఈపీటీఆర్ఐ డీజీఎం, ఐఏఎస్ అధికారి వాణీప్రసాద్ సంతకాలు చేశారు. కళాశాల లైఫ్ సైన్సెస్ విద్యార్థినులు ఎడ్యుకేషనల్ టూర్లో భాగంగా ఈపీటీఆర్ఐ ప్రాంగణాన్ని సందర్శించారు. అనంతరం చేసుకున్న ఒప్పందం ప్రకారం కళాశాల విద్యార్థినులకు ఇంటర్న్షిప్లు, శిక్షణా కార్యక్రమాలు, ప్రాజెక్టులు తదితర అంశాలలో ఈపీటీఆర్ఐ సంపూర్ణ సహకారం అందించనుంది. పర్యావరణ పరిరక్షణ అంశాల్లో విద్యార్థినులు తగిన శిక్షణ అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రతినిధులు మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థినులకు ఇంటర్న్షిప్, శిక్షణా కార్యక్రమాలు ప్రవేశపట్టడం ఆనందంగా ఉందన్నారు. కళాశాల చైర్మెన్, మాజీ ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి ప్రత్యేక చొరవ తీసుకుని ఈ ఒప్పందం కుదిర్చేందుకు కృషి చేశారని అన్నారు. కళాశాల తరపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినులకు ఉపాధి అవకాశాలు పెరిగేందుకు ఈ కార్యక్రమాలు దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థినులకు అదనపు నైపుణ్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ఝాన్సీరాణి, బోటనీ విభాగం హెడ్ డాక్టర్ ఏ ప్రమీల, కెమిస్ట్రీ విభాగం హెడ్ డాక్టర్ కిరణ్మయి, అఖిల తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఎంపీ సోయం బాబురావు, కాంగ్రెస్ నేత హిడ్మాబొజ్జులకు శరత్ నాయక్ సవాల్

# లంబాడీల చట్టబద్ధత పై బహిరంగ చర్చకు చర్చకు సిద్ధమా



సికింద్రాబాద్' తార్నాక: సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న బిజెపి ఎంపీ సోయం బాబురావు, ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత హిడ్మా బొజ్జు మరియు తదితరులు పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలో పాల్గొని మాట్లాడడం జరిగింది, ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు శరత్ నాయక్ డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఇద్దరూ ఎక్కడ ఏ పార్టీ తరఫున రాబోయే ఎన్నికల్లో నిలబడ్డ వారిని చిత్తు చిత్తుగా ఒడగొట్టే కార్యక్రమం గిరిజన శక్తి, లంబాడి బిడ్డలు తీసుకుంటారని హెచ్చరించారు, అదేవిధంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఎంపీ సోయం బాబురావు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి హిడ్మా బొజ్జు సస్పెండ్ చేయాలని లేదంటే బిజెపి, కాంగ్రెస్ పార్టీలను లంబాడి ద్రోహి పార్టీగా ముద్ర వేసి రాబోయే ఎన్నికల్లో ఎక్కడ వారి అభ్యర్థులను నిలుచున్న చిత్తుచిత్తుగా ఓడిస్తామని కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలను హెచ్చరించారు. పార్లమెంటులో ఏ రోజు కూడా జీవో నెంబర్ 3 పునరుద్ధరణకై, ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకై అదేవిధంగా గిరిజన సమస్యల మీద మాట్లాడని ఎంపీ సోయం బాబురావు ఎంపీ లాండ్స్ తోని బిడ్డల పెళ్లిలు చేసుకొని, సొంత ఇంటికి ఖర్చు పెట్టుకున్న ఎంపీ ఇప్పుడు కలిసి ఉంటున్న గిరిజన బిడ్డల మధ్యన తమ రాజకీయ స్వలాభం కోసం మళ్లీ ఎన్నికలవేళ ఇలాంటి వ్యాఖ్యలు చేసి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు, ప్రజలందరూ కూడా గమనిస్తున్నారు ఇలాంటి చిల్లర రాజకీయాలు ఇప్పటికైనా మానకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని శరత్ నాయక్ హెచ్చరించారు,లంబాడీల చట్టబద్ధత గురించి బహిరంగ చర్చకు ఓయూ వేదికగా సిద్ధమా అని ఎంపీ సోయం బాబురావును, కాంగ్రెస్ నేత హిడ్మా బొజ్జును సవాల్ కు విసిరారు. అనవసరమైన వ్యాఖ్యలు చేసి శాంతిభద్రతలకు భంగం కలిగే విధంగా మరొకసారి వ్యాఖ్యలు చేస్తే లంబాడి బిడ్డలు సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థి సుబ్బు నాయక్, గిరిజన నేత రమేష్ రాథోడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్, ఓయు అధ్యక్షులు హనుమంతు నాయక్, సికింద్రాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు గణేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, మహేష్,బంతిలాల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సరూర్‌నగర్ పీఎస్ లో 5222 పలికిన గణనాథుడి చేతిలోని లడ్డూ



ఎల్బీనగర్, వాయిస్ టుడే: రాచకొండ కమీషనర్ పరిధిలోని సరూర్నగర్ పోలీస్ స్టేషన్‌లో నెలకొల్పిన గణనాధుడు విశేష పూజలు అందుకున్నాడు. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడిని నిమజ్జనం నిమిత్తం శనివారం సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్ కు తరలించారు. ఈ సందర్భంగా జరిగిన లడ్డూ వేలం పాటలో గణనాధుడి చేతిలోని లడ్డూను యాదగిరి 5222కు దక్కించుకున్నారు. లడ్డూను దక్కించుకున్న యాదగిరిని పోలీసు అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డీఐ యాదగిరి, ఎస్ఐలు లక్ష్మణ్, గణేష్ బాబు, మాధవరావు, కిషన్ నాయక్, సెక్షన్ ఇంచార్జి జానయ్య, ఏఎస్ఐ సుమలత, రత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామోదర, శ్రీనివాస్



వాయిస్ టుడే న్యూస్, పటాన్ చెరు: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నందిగామ గ్రామంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దామోదర రాజనర్సింహ, కాట శ్రీనివాస్ గౌడ్. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలో విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన లిసిడబ్ల్యుసి శాశ్వత కమిటీ ఆహ్వానితులు, మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌ శ్రీ దామోదర రాజనర్సింహ, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ జెరిపెటి జైపాల్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్స్ గడ్డం శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్స్ సుధాకర్ గౌడ్, క్రిష్ణ, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, యాదగిరి, ఉప సర్పంచ్ శ్రీశైలం, మాజీ ఎంపీపీ జంగయ్య, శివానందం, శ్రీహరి, గోరెమీయ, మాజీ సర్పంచ్ రాములు, సుభాష్ గౌడ్, రాధాక్రిష్ణ, రాజిరెడ్డి, స్టేట్ ఎస్ సి సెల్ కన్వీనర్ నరసింహ, అమీన్ పూర్ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టి యూ సి ప్రెసిడెంట్ పటాన్ చెరు టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, రాజు గౌడ్, గోపాల క్రిష్ణ, అశోక్, వెంకట్ గౌడ్, కుమ్మరి శ్రీను, ఎర్రోళ్ల శ్రీను, షరీఫ్, నాగప్ప, గోవర్ధన్ రెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సి సి రోడ్డు పనులకు శంకుస్థాపన



బోడుప్పల్,సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ) : బోడుప్పల్ నగర పాలక సంస్థ రాజలింగం కాలినిలో 7.50 లక్షలతో నూతన సి సి రోడ్డు మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించారు. మరో 2 రోజుల్లో ఇటీవల మంత్రివర్యులు మల్లారెడ్డి హామీ ఇచ్చిన రోడ్లకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేస్తూస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం రోడ్లు పూర్తి చేస్తామని మేయర్ కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ, బొమ్మకు కళ్యాణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భవాని నగర్ కాలనీ యందు డ్రైనేజి పనులను పర్యవేక్షించారు మరియు శిథిలావస్థలో ఉన్న కరెంట్ స్తంభాన్ని తొందరగా మార్చాలని కరెంట్ స్వామి కి ఫోన్లో మాట్లాడి ఆదేశించాడం జరిగిందిద.

## నిమజ్జనానికి తరలి వెళ్లిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ గణనాథుడు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన గణనాధునికి ఐదు రోజులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం శనివారం నాడు బీబీనగర్ చెరువులో గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు మండవ శ్రీశైలం, కోడికంటి శ్రీనివాస్, రాజు, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుకుట్ల నరోత్తం రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు వేముల తిరుపతిరెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు పల్లా మహేందర్ రెడ్డి, కార్యనిర్వహణ అధ్యక్షులు దూపాటి సురేష్ ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్ కుమార్, పారేల్లి సాగర్, ఏవీ శ్రీధర్ రావు, కోశాధికారి రెడ్డిమల్ల యాదగిరి, సంయుక్త కార్యదర్శిలు గ్యారంపల్లి శివాజీ, మునుకుంట్ల అశోక్, దాసరాజు, గుత్తి శేఖర్ జర్నలిస్టులు నరసింహారెడ్డి, శ్రావణ్ పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 24 సెప్టెంబరు, 2023



## హైకోర్టు జడ్జి ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం

భద్రాచలం ,సెప్టెంబర్ 23 ( వాయిస్ టు డే ) భద్రాచలం పట్టణానికి విచ్చేసిన హైకోర్టు జడ్జి బి.నగేష్ గారిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య, అధ్యాపక బృందం మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రగతి విద్యార్థుల పురోగతి గురించి చర్చించారు. విద్యార్థుల,విద్యార్థ క్యారియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమంలో పాలుపంచుకుంటానన్నారు.న్యాక్ లోకళాశాలకు బిoంగ్రేడ్ సాధించినందుకు సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డి.భద్రయ్య ,అధ్యాపక బృందం నరేందర్ రెడ్డి, వీరన్న, కామేశ్వరరావు, శ్యాం ప్రసాద్,కలిసిన వారిలో ఉన్నారు.




## కాంగ్రెస్‌కు అధికారం వస్తే అంగన్వాడీలను పర్మినెంట్ చేస్తాం

**భద్రాచలం MLA పొదెం వీరయ్య**

**భద్రాచలం MLA ఇల్లు ముట్టడించిన అంగన్వాడీలు**

భద్రాచలం, సెప్టెంబర్ 23 (వాయిస్ టు డే ): తెలంగాణ రాష్టం లో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే అంగన్వాడీ లను సమాన పనికి సమాన వేతనం ఇస్తామని సర్వీస్ రెగ్యులర్ కు తగు చర్యలు తీసుకుంటాం అని భద్రాచలం MLA పొదెం వీరయ్య హామీ ఇచ్చారు. శనివారం భద్రాచలం లో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ లు MLA ఇల్లు ముట్టడి సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ సీఎం కెసిఆర్ అంగన్వాడీ ల సమస్యలు పై ద్రుష్టి సారించాలి అని మంత్రి సత్యవతి రాథోడ్ అసత్య ప్రచారాలు చేస్తుంది అని సిత్త శుద్ధి లేని వైఖరి తో ప్రభుత్వం ఉన్నది అని తెలంగాణ లో రాష్టం లో కాంగ్రెస్ అదికారం రావటం తో అందరికి కనీస వేతనము ఇస్తాం అని కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ కెసిఆర్ ఎన్నికల హామీ లో చెప్పిన హామీ లు అమలు చెయ్యాలి అని అంగన్వాడీ లు కోరుతున్నారు అని అందరిని పర్మినెంట్ చేస్తా సమాన పనికి సమాన వేతనమ్ ఇస్తాం అని హామీ అమలుకు పది ఏళ్ళ అవుతున్న కెసిఆర్ కు టైం దొరకటం లేదా అని విమర్శించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షలు కే బ్రహ్మచారి , ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆకోజు సునీల్ , వి ,మల్లికార్జన్ ,రామి రెడ్డి , నర్సారెడ్డి , ఏఐటీయూసీ అంగన్వాడీ రాష్ట్ర నాయకులు రెడ్డి అరుణ , కృష్ణ కుమారి , పార్వతి , మీనా , సమ్మక్క , నర్సమ్మ , రత్నకుమారి , చిన్నారి , తదితరులు పాల్గొన్నారు



## భద్రాచలం నెహ్రూ మార్కెట్లో ఘనంగా గణపతి మహోత్సవాలు

భద్రాచలం, సెప్టెంబర్ 23 (వాయిస్ టు డే): గత 37 సంవత్సరాలుగా భద్రాచలం నెహ్రూ మార్కెట్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవపేతంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలను మార్కెట్లోని ప్రముఖ వ్యాపారస్తుల నేతృత్వంలో నిర్వహించబడుతున్నాయి. ప్రతిరోజు నెహ్రూ మార్కెట్ లోని మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్నారు.తొలి రోజు వినాయక పూజ, ఉండ్రాళ్ళ పూజతో ప్రారంభమై శ్రీ ఆంజనేయ స్వామి అష్టోత్తర పారాయణాలు,గరిక పూజ, శ్రీకృష్ణ తులాభారం, కుంకుమ పూజ, పుష్పాలంకరణ, అష్ట లక్ష్మీ అలంకరణ, అష్ట లక్ష్ముల పూజ, ప్రత్యేక పూజ కార్యక్రమాలు అత్యంత వైభవపేతంగా జరిగాయి. శనివారం చిన్నారుల చేత సరస్వతి పూజ, కూచిపూడి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ యొక్క కార్యక్రమాలను కమిటీ సభ్యులు కంభంపాటి సురేష్, బాఫ్న సంజయ్, ఆచంటి గుప్త, కంభంపాటి మనోజ్, పంచదార రాము, సుద్దాల మోహన్ మనోజ్ లతోపాటు, మార్కెట్లోని మహిళలు పాల్గొని దగ్గరుండి అంగరంగ వైభవంగా స్వామి వారికి ప్రత్యేక సేవలు నిర్వహిస్తున్నారు. స్థానిక నెహ్రూ మార్కెట్లో జరిగే కార్యక్రమాలకు భద్రాచలం పట్టణంలోని ప్రతిరోజు ప్రముఖులు హాజరై స్వామివారిని దర్శించుకుంటున్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుని పుట్టినరోజు!

గోదావరిఖని., సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): BRS పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు కోరుకంటి చందర్ జన్మదిన సందర్భంగా రామగుండం కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు రఫీక్ భాయ్ మరియు రామగుండం BRS పార్టీ మైనారిటీ నాయకులు యూత్ టీమ్ తరపున ఎమ్మెల్యే పుట్టినరోజు శుభసందర్భంగా ముస్లిమ్స్ పేద మదర్సా పిల్లలకు అన్నదానం కార్యక్రమం మరియు పండ్లు పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో BRS నాయకులు, ఖాజా సిరాజుద్దీన్, హమీద్, అక్రమ్, హఫీజ్, అక్బర్, ఫయాజ్, మున్వార్,జాహిద్ బేగ్, సాజిద్,హుస్సేన్, జియా, వాజీద్, ఖాజా మాజహార్,ఆఫ్సర్,కలీం, సలీం,తదితరులు పార్టీ నాయకులు యూత్ నాయకులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదకు ఇళ్లును బహుమతి...!

గోదావరిఖని, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) రామగుండం నియోజకవర్గంలో నిరుపేదలు,ఎవరు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పెళ్ళిళ్ళ కోసం పుస్తె-మెట్టెలు, మృతుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం తన విజయమ్మ ఫౌండేషన్ ద్వారా అందిస్తూనే ఉన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 37వ డివిజన్ కు చెందిన కొండ రాజేశ్వరి అనే నిరుపేదకు నివసించడానికి ఇల్లు లేకపోవడంతో.. ఐటీ శాఖా మంత్రి కేటిఆర్ 'గిఫ్ట్ ఏ స్మైల్' పిలుపు మేరకు ఇంటిని నిర్మించి శనివారం తన పుట్టినరోజున అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తానని, అభివృద్ధి కోసమే అడుగులు వేస్తానని అన్నారు. పేదల జీవితాల్లో ఆనందపు వెలుగులు నింపాలంటే సమాజంలో మంచిని పెంచే స్ఫూర్తిదాయక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రామగుండం నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ అవసరం వచ్చినా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. సీఎం కేసీఆర్ స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక విధాలుగా కృషి చేస్తూనే ఉన్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే



అగ్రగామిగా నిలిపిన ఘనత సీఎం కెసిఆర్ దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించి, కేసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, నాయకులు చెలుకలపల్లి శ్రీనివాస్, జేవి రాజు, మెతుకు దేవరాజ్, దొమ్మేటి వాసు, చెలుకలపల్లి సతీష్, అడప శ్రీనివాస్, ఇంజపురి నవీన్, దాసరి శ్రీనివాస్, కారం వినయ్, బిక్కినేని నర్సింగరావు, ముద్దసాని సంధ్యారెడ్డి, చిట్టవేణి వేణు, పిడుగు కుమార్, రంజిత్, కొర్రి ఓదెలు, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎస్.పి రామగుండం నియోజకవర్గ అధ్యక్షునిగా అంబాటి నరేష్...!

గోదావరిఖని , సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో పెద్దపెల్లి సభలో రామగుండం నియోజకవర్గం అధ్యక్షునిగా అంబటి నరేష్ నియమించడం జరిగింది, ఈకార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ కి అంబటి నరేష్ లాంటి యువ నాయకుడు, కావాలని కోరుతున్నాం అని




ప్రస్తావించారు, అనంతరం %దీూ్రా% పార్టీ జిల్లా అధ్యక్షులు గొట్టె రాజు చేతుల మీదుగా అంబటి నరేష్ రామగుండం నియోజక వర్గం అధ్యక్ష నియామక పత్రాన్ని అందజేసారు తదనంతరం, అంబటి నరేష్ మాట్లాడుతూ.. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఈ నీలి రంగు బహుజన జెండాను దొరల ప్రభుత్వం పై ధిక్కార పతాక లాగా ఎగుర వేస్తామని రాజ్యధికారం లక్షంగా బహుజన సమాజ్ పార్టీ బలోపేతం చేసి పార్టీ గెలుపునకు కృషి చేస్తానని సభలో అంబటి నరేష్ అన్నారు ఈ కార్యక్రమంలో %దీూ్రా%.పార్టీ కేతావత్ కృష్ణ నాయక్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ట్రైబర్ ఔట్ రీచ్ , పాలకుర్తి మండల నుండి సంజీవ్ పటేల్,శివ, పాల్గొన్నారు.



## స్టీల్ బ్యాంక్ ప్రారంభించిన నగర మేయర్, కమిషనర్...!

గోదావరిఖని, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) రామగుండం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర మేయర్ డా. బంగి అనిల్ కుమార్ ప్రజలను కోరారు. నాలుగవ డివిజన్ కృష్ణా నగర్ కు చెందిన సిందూర మహిళా స్వశక్తి సంఘం ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్ ను కమిషనర్ సి.హెచ్. నాగేశ్వర్ తో కలసి శని వారం ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్చతా హీ సేవా కార్యక్రమం లో భాగంగా ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీ గా అమలు చేయడానికి రామగుండం నగర పాలక సంస్థ చేస్తున్న ప్రయత్నానికి స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వేడుకలలో ప్లాస్టిక్ , పేపర్ ప్లేట్లు వినియోగ%శీ%తో ఖర్చు పెరగడం, అనారోగ్యం , పర్యావరణానికి నష్టం జరుగుతుందని అన్నారు. వాటికి ప్రత్యామ్నాయంగా స్టీల్ పాత్రలు ఉపయోగించడం అన్నిటికీ మంచిదని అన్నారు. జీవనోపాధి కొరకు శ్రీ దుర్గా భవానీ మహిళా సమాఖ్య సహకారంతో రుణం పొంది స్టీల్ బ్యాంక్ ను ఏర్పాటు చేసి తక్కువ ధరకే శుభకార్యాలకు స్టీల్ పాత్రలు అద్దెకు అందిస్తున్నందున అందరూ ఆదరించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ త్రియంకేశ్వర్ రావు , మెప్మా డి ఎం సి రజనీ , ఎ డి ఎం సి మౌనిక , కమ్యూనిటి ఆ ర్గనైజర్లు ఊర్మిళ , ప్రియ దర్శిని , శమంత , స్వప్న , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షులు నూనె లతా మోహన్ సింధూర స్వశక్తి మహిళా సంఘం సభ్యురాళ్ళు నోముల గీత , ధన లక్ష్మీ , ఆర్ పి. తిరుమల పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన వరంగల్ మహా నగర మేయర్..!

**నగరంలోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు...**



గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) నగర పరిధి వరంగల్ ఆర్.యన్.టి. రోడ్లో ది వరంగల్ బులియన్ జ్యూవెల్లరీ, డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం, 14వ డివిజన్ పరిధి ఎనుమాముల ప్రాంతం లోనీ ఎన్.టి.ఆర్. నగర్ లో యువసేన అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద, బల్దియా పరిధి 29 వ డివిజన్ గాంధీ విగ్రహం వెనుక వీధి, రామన్నపేటలో ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద నగర మేయర్ గుండు సుధారాణి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంబించారు.

ఈ కార్యక్రమం లో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ది వరంగల్ బులియన్ జ్యూవెల్లరీ, డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోట హరీష్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు పడిశాల నాగరాజు, సహాయ కార్యదర్శి ముంద్రాతి రాజేష్, యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు బూతం రాజు, రఘు, గడ్డం రాజు, నాగ రాజు, కుమార్, చందు,ఆదర్శ యూత్ అసోసియేషన్ సభ్యులు పూజారి కుమార స్వామి, తాళ్ళపెల్లి సంతోష్, శ్రీకాంత్ రెడ్డి, శివాలి, సంతోష్, వినయ్, రాజేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సమస్యల పరిష్కారానికే ప్రత్యేక ప్రజావాణి

**వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**- పలు సమస్యలపై 41 దరఖాస్తుల స్వీకరణ..**

వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): దివ్యాంగుల, వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగుల, వృద్ధుల సమస్యల పరిష్కార



నిమిత్తం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రకుమార్, సంబంధిత అధికారులు తో కలిసి వృద్ధుల దివ్యాంగుల నుంచి వివిధ సమస్యలపై 41 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్ధులు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సానుకూలంగా స్పందించి పరిష్కార దిశగా కృషి చేస్తున్నదని, ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం అధికారులపై ఉన్నదని తెలిపారు. వారు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని అన్నారు. అనంతరం ఓటర్ నమోదుపై డి.డబ్ల్యు.ఓ. ఓటర్స్ కు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై స్వయంగా ఓటు నమోదు చేయించి అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటే వజ్రాయుధం ఓటు నమోదు తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పటిష్టమైన ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

**ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ.శ్రీధర్**

గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): పటిష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జార్వర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ. శ్రీధర్ అన్నారు. శనివారం బల్దియా కౌన్సిల్ హాల్ లో వరంగల్ తూర్పు, అసంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితపై ఈ.ఆర్.ఓ.లు, ఏఈఆర్ఓలు, సూపర్వయిజర్లు, బిఎల్లోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్ల జాబితా సిద్ధం చేసిన తీరును పరిశీలించారు. ఓటర్ల జాబితాలో 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్ల నమోదు, ట్రాన్స్జెండర్స్, దివ్యాంగులు నమోదు, మరణించిన, డబల్ ఓటర్లు, శాశ్వతంగా వలస పోయిన ఓటర్ల తొలగింపు ప్రక్రియను, ఫారం నంబర్ 6 ద్వారా ఓటర్ల నమోదు, 7 మరియు 8 ద్వారా చేసిన మార్పులు చేర్పుల తీరును పోలింగ్ బూత్ల వారీగా ఆయా

బిఎల్లోలు, సూపర్వైజర్లతో నేరుగా అడిగి, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమీక్షలో జిడబ్ల్యూఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, తాసిల్దారులు ఇక్బాల్, నాగేశ్వరరావు, సూపర్వయిజర్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించుటకు సమష్టిగా కృషి :: వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): రాబోయే అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించుటకు సమష్టిగా కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి.రంగనాథ్, హనుమకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ లతో కలసి పోలీస్, రెవిన్యూ, ఎక్సయిజ్ అధికారుల తో ఎన్నికల నిర్వహణ పై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై సంపూర్ణ అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకొనే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు అనేక మార్పులు చేపడుతూ ఓటర్ల సౌకర్యార్థం పలు రకాల సదుపాయాలను కల్పిస్తున్నదని తెలిపారు. పోలింగ్ సెంటర్ లలో మౌలిక వసతులు యుద్ధ ప్రతిపదికన పూర్తి చేయాలి అని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా మద్యం, డబ్బు, బహుమతుల పంపిణీ పై గట్టి నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, గత ఎన్నికల సమయంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ దఫా ప్రత్యేక శ్రద్ద వహించాలని అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి.రంగనాథ్ మాట్లాడుతూ పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న మార్గదర్శకాలను పాటించాలి అని అన్నారు. గణాంక నివేదికలు సంపూర్ణ సమాచారంతో అందించాలని అన్నారు. ఎన్నికల్లో మద్యం, నగదు, విలువైన వస్తువుల పంపిణీని నిరోధించేందుకు జిల్లా స్థాయిలో ఇంటెలిజెన్స్ కమిటీలు సమర్థ వంతంగా పని చేయాలని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం భారత దేశమని పారదర్శకంగా ఎన్నికల నిర్వహణతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందన్నారు. సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటన చేస్తూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ బారి హనుమకొండ డి.ఆర్వో గణేష్, పోలీస్, రెవిన్యూ, ఎక్సయిజ్, ఏ.ఈ.ఆర్.ఓలు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పాస్ కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కవితను కలిసి ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు చెప్పారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలంటూ, ఇందుకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని గుర్తు చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కవిత పెద్ద ఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. రవిచంద్రతో పాటు ఎంపీలు ఆర్.కృష్ణయ్య, ముఠా జైసింహ బోర్లకుంట వెంకటేష్ నేతకాని,మాలోతు కవిత, మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, సభ్యులు కిశోర్ గౌడ్, మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తం రావు తదితర ప్రముఖులు కవితకు తమ శుభాకాంక్షలు తెలిపారు.



పరిగి /కొండాపూర్: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే, కొప్పుల హరీశ్వర్ రెడ్డి స్వగృహంలో పరిగిలో వారి పార్థివ దేహానికి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రివర్యులు కేటీఆర్ చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి మంత్రి హరీష్ రావు శ్రీనివాస్ గౌడ్ జగదీశ్వర్ గౌడ్ ఎమ్మెల్యే కాలే యాదయ్య కలసి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ . ఈ సందర్భంగా కొప్పుల హరీశ్వర్ రెడ్డి కుమారుడు, పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని, కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్

## కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అద్యక్షుడు కసుబోజుల వెంకన్న తన నివాసంలో మీడియా సమావేశం



జమ్మికుంట(వాయిస్ టుడే): ప్రభుత్వ పథకాలు విఫలం చెందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అద్యక్షుడు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అద్యక్షుడు కసుబోజుల వెంకన్న తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూం, గృహలక్ష్మి, బీసీ, మైనార్టీ పథకాలు హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అమలు చేయడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇంతవరకు పేదలకు పంపిణీ చేయలేదని ధ్వజమెత్తారు. ఎన్నిక దృష్ట్యా ముఖ్యమంత్రి గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారు. అసంపూర్తి పథకాలతో మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. బీసి బందు, మైనార్టీ బందు పథకమని తెరమీదికి తెచ్చి ప్రజలను అయోమయ పరిస్థితిలో పడేశరని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బందు, మైనార్టీ బందు ఇంతవరకు ఒక్కరికీ కుడా పంపిణీ చేయలేదని మండిపడ్డారు. విఫలం చెందిన పథకాలను సఫలైయ్యాని మాయమాటలు చెప్పుకుంటూ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పాడి కౌశిక్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు కానీ గోడలమీద రాతలకు, ఫ్లెక్షిలకు, హోర్డింగులకు,ప్రచార సంచులకు మాత్రమే పరిమితమవుతున్నారు. కానీ ప్రజల గుండెల్లో ఇముడలేక పోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలనే బీ.ఆర్.ఎస్ పార్టీ కొనసాగిస్తుందని తెలిపారు. సోనియా గాంధీ ప్రజలకు అమలు చేయబోతున్న ఆరు డిక్లరేషన్ పథకాలను కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి బల్మూరి వెంకట్ అధ్వర్యంలో త్వరలో గడప గడపకు తీసుకెళ్లే ప్రచార కార్యక్రమం చేపట్టబోతున్నామని తెలిపారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.

## సాగర్ నీటిని మొదటి జోన్‌కు విడుదల చేయాలని డిమాండ్

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు పద్మావతి రెడ్డి




మునగాల, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): సాగర్ నీటిని మొదటి జోన్ కు విడుదల చేసి ఖరీఫ్ పంటలను కాపాడాలని కోరుతూ మునగాల హెడ్ రెగ్యులేటర్ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వద్ద కాంగ్రెస్ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ధర్నాలో పాల్గొని ప్రసంగించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే, టీ పీ సీ సీ ఉపాధ్యక్షురాలు పద్మావతి రెడ్డి . ధర్నా అనంతరం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలసి పద్మావతి రెడ్డి మునగాల హెడ్ రెగ్యులేటర్ వద్ద కాల్వ లోకి దిగి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోప్పుల జైపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ వంగవీటి రామారావు వేణి పల్లి వీరబాబు, బుచ్చి బాబయ్య మండల శ్రీను పసుపులేటి గోపి కాసర్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వేస్ట్ టు వండర్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన వరంగల్ మహా నగర మేయర్...!

– సెయింట్ పీటర్ స్కూల్ లో స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమం....

– విజేతలకు నగదు ప్రోత్సాహకాలు అందించనున్న బల్దియా....



గ్రేటర్ వరంగల్ , సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): వేస్ట్ టు వండర్ (చెత్త నుండి అద్భుతమైన పరికరాలు, ఉత్పత్తుల తయారీ) పోటీల పోస్టర్ ను నగర మేయర్ గుండు సుధారాణి శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు వేస్ట్ టు వండర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా చెత్త నుండి అద్భుతమైన పరికరాలు, ఉత్పత్తులు, వివిధ వస్తువులను తయారు చేసి నూతన ఆవిష్కరణలు చేసి ప్రదర్శించిన వారికి జీ.డబ్ల్యూ.ఎం.సి. తరపున నగదు ప్రోత్సహకాలను అందజేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విజేతకు రూ. వెయ్యి, రెండవ విజేతకు రూ.500లతో పాటు ఇందులో పాల్గొన్న వారికి కార్పొరేషన్ తరపున ధృవ పత్రాలను అందజేయడం జరుగుతుందని, ఆసక్తి గల నగర వాసులు, ఎన్.జీ. ఓ.లు, పిల్లలు, ఔత్సాహికులు ఇట్టి కార్యక్రమం లో పాల్గొనేవారు బల్దియా లో తమ పేరు ఫోన్ నంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.

అంతకుముందు స్వచ్ఛ ప్రతిజ్ఞ( స్వచ్ఛ ప్లెడ్జ్ ) కార్యక్రమ నిర్వహణ లో భాగంగా సెయింట్ పీటర్ స్కూల్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు తడి, పొడి చెత్త ను వేరు చేసి స్వచ్ఛ ఆటోకి అందజేయడం, తడి చెత్త నుండి కాంపోస్టు ఎరువు తయారు చేయడం, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి స్వచ్ఛ ప్రతిజ్ఞను నిర్వహించి ప్రజల్లో స్ఫూర్తి నింపేలా భారత దేశ పటం ఆకారం లో కూర్చోవడంతో పాటు మధ్య భాగం లో జీ.డబ్ల్యూ.ఎం.సి. అక్షరాలు కనిపించేలా కూర్చొని ఆలోచింపజేసేలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సీ.ఎం.హెచ్.ఓ. డా.రాజేష్, ఎస్.ఈ. ప్రవీణ్ చంద్ర, ఈ.ఈ. రాజయ్య, డి.ఈ. రవి కుమార్, సానిటరీ సూపర్వైజర్లు సాంబయ్య, భాస్కర్, నరేందరతో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు



## ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల్లో వేగం పెంచండి

### పనుల ప్రగతి పరిశీలన... మేయర్ గుండు సుధారాణి

గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను త్వరగా ప్రారంభించుటకు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి, అధికారులను ఆదేశించారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ నూతన సమావేశ మందిర భవనం మొదటి అంతస్తులో 90 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిని పరిశీలించారు. భవనం ఫినిషింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఐసీసీలో దశల వారిగా అన్ని కంపోనెంట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. నుతనంగా నిర్మాణం చేస్తున్న బల్దియా పరిపాలన భవన పనులను ఈ సందర్భంగా మేయర్ పరిశీలించి త్వరితగతిన చేపట్టాలన్నారు. అనంతరం జిడబ్ల్యూఎంసీ కార్యాలయంలోని ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల కార్యాలయాలను మేయర్ ఆకస్మికంగా సందర్శించి రికార్డుల ను పరిశీలించారు. మేయర్ వెంట ఎస్.ఈ. ప్రవీణ్ చంద్ర, ఈఈ రాజయ్య, సంజయ్ కుమార్, డీఈ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**మండలాల వారీగా అధికారులతో పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలపై సమీక్ష...**

వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సౌకర్యార్థం మౌలిక సదుపాయా కల్పనకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారుల ఆదేశించారు. శనివారం సాయంత్రం హనుమకొండలోని కలెక్టరేట్ సముదాయ మందిరంలో మండలాల వారీగా అధికారులతో పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట వరంగల్ తూర్పు నియోజకవర్గాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో తాసిల్దారులు సమన్వయంతో మండలాల, జి.పి.ల వారీగా మౌలిక సదుపాయాలైన మంచినీటి సౌకర్యం విద్యుత్ , వాష్ రూమ్స్, రాంప్, కేంద్రాలకు వెళ్ళుటకు రహదారి తదితర సదుపాయలు లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెంటనే నివేదిక సమర్పించాలన్నారు. దానికి అనుగుణంగా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ తెలిపారు. మౌలిక సదుపాయాల ఏర్పాట్లు అన్ని పక్షం రోజుల్లో గా పూర్తి కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ అశ్విని తానజీ, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## హవీష్ విజ్ఞాన్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



మునగాల సెప్టెంబర్ 23(వాయిస్ టుడే ): మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ లో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో. నడిగూడెం మండలం కేశవాపురం గ్రామానికి చెందిన గుజ్జర్ల పూడి విజయ్ కుమార్. సహకారంతో. వికారాబాద్ డిస్టిక్ తాండూరు వాస్తవ్యులు చెన్నూరి రాజేష్ జ్యోతిర్మయి రెండవ కుమారుడు హవీస్ విజ్ఞాన్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాథలకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేయడానికి ఆర్థిక సహకారం అందించారు. ఇట్టి కార్యక్రమం ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి లు వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి తదుపరి వారి మాట్లాడుతూ ఇలా ప్రతి ఒక్కరు. దాత రాజేష్ ను ఆదర్శంగా తీసుకొని తమ కుటుంబాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఇలా ఆశ్రమంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి వారికి అండగా నిలవడం సంతోషదాయకమన్నారు. దాతలు అందుబాటులో లేకుండా వారి సహకారంతో ఆశ్రమంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాగే దాతృత్వం గల దాతలు ముందుకు వచ్చి ఆశ్రమంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు వారి వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందించి తోడ్పాటు అందించాలని కోరారు.

## యువ స్టార్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



గంభీరావుపేట, వాయిస్ టుడే ప్రతినిధి: శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పదునాలుగవ వార్డులోని బెస్త వాడ యువ స్టార్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని యువ స్టార్స్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు తెలిపారు. ఆవునూరి శంకర్ ,లావణ్య యూత్ సభ్యులు సాయి, శ్రీకాంత్, గణేష్, బన్నీ, స్వామి, సంతోష్ ఏ ఆనందం తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం

కామారెడ్డి కలెక్టరేట్ (వాయిస్ టుడే): శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ లతో కలిసి కమిటీ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించుటకు గత ఎన్నికలలో జరిగిన అనుభవాలను మననం చేసుకొని వాటిని అధిగమించుటకు తగు ప్రణాళికలు రూపొందించాలన్నారు. గత శాసనసభ, పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన బ్యాంకు లావాదేవీల వివరాలు, మద్యం అమ్మకాల వివరాలు ప్రస్తుతం ఆరు మాసాలలో జరిగిన బ్యాంకు లావాదేవీలు, మద్యం అమ్మకాల వివరాలు రేపటిలోగా అందజేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా సమాన ప్రక్రియ పద్ధతి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ )న గత ఎన్నికలల్లో నియోజక వర్గంలో విచ్చలవిడిగా ధన వ్యయం చేసిన వివరాలను సెక్టార్ వారీగా, పోలింగ్ బూతుల వారీగా సమగ్ర నివేదిక అందించాలన్నారు. అదేవిధంగా గత ఎన్నికలల్లో నేరాలకు పాల్పడి రిజిస్టర్ చేసిన కేసుల వివరాలు, కుల, మత సంఘర్షణలు తదితర సంబంధించిన కేసుల వివరాలు, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వివరాలు అందజేయవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం , కేసులు నమోదు చేసిన వివరాలు, మాదక ద్రవ్యాల నిరోధక క్రింద నమోదు చేసిన కేసుల వివరాలు, తరచుగ నేరాలకు పాల్పడే వారి వివరాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆబ్కారీ అధికారి రవీంద్ర రాజు, ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ భార్గవ్, ఎస్.బి. సి.ఐ. చంద్రశేఖర్ రెడ్డి, ఎన్నికల పర్యవేక్షకుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక కరెంటు బిల్లు వాసులు



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని వినాయక మండపాలలో తాత్కాలిక కనెక్షన్ ఇచ్చిన విద్యుత్ సిబ్బంది బిల్లు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వా నిబంధనల ప్రకారం ప్రతి వినాయక మండపల నిర్వాహకులు తాత్కాలిక కరెంట్ కనెక్షన్ తీసుకొని బిల్లు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ అర్జున్,రమేష్ బాబు,సంతోష్, లక్ష్మిరాజం తదితరులు ఉన్నారు.

## మైసమ్మ గుడి స్థలంలో అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయండి

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**



కరీంనగర్ సెప్టెంబర్ 23(వాయిస్ టుడే) కరీంనగర్ నగరంలోని పదవ డివిజన్ పరిధిలో గల 415 సర్వే నంబర్లో మైసూర్ బేకరీ పక్కన ప్రభుత్వ స్థలంలో ఉన్న మైసమ్మ గుడిని తొలగించి అక్రమ నిర్మాణం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కౌంటర్ సభ్యులు పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు. శనివారం రోజునకబ్జాకు గురవుతున్న ప్రభుత్వస్థలాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలోని పదవ డివిజన్ పరిధిలో కోతి రాంపూర్ లో 415 సర్వే నెంబరు హైదరాబాద్ రోడ్డుకు ఆనుకుని ఉన్నదని దీనిని పై కన్నేసిన కొందరు కబ్జాదారులు నివేచ్చగా రాత్రికి రాత్రి గుడి ఉన్న స్థలాన్ని కూల్చివేసి ఆ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని ప్రారంభించారని దీనిపై కనీసం నగరపాలక సంస్థ అధికారులు రెవెన్యూ అధికారులు ఏం మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అయిన చర్య అని ఆయన విమర్శించారు.

ఈ యొక్క స్థలం రిజిస్ట్రేషన్ కూడా పక్కనున్న ఇంటి నెంబర్ కాకుండా ఎక్కడ ఉన్న ఇంటి నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఈ రిజిస్ట్రేషన్ వెంటనే రద్దు చేయాలని ఆయన ఆరోపించారు. తప్పుడు పత్రాలతో భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. కరీంనగర్ నగరంలో ప్రభుత్వ భూములు కబ్జాలవుతున్న రెవెన్యూ,మున్సిపల్ అధికారులు,స్థానిక కార్పొరేటర్ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. డివిజన్లో ఇంకా పలుచోట్ల ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని కార్పొరేటర్, మున్సిపల్ అధికారులు పట్టించుకోని వాటికి కంచె ఏర్పాటు చేయాలని అన్నారు. వెంటనే మైసమ్మ గుడి స్థలములో గుడిని నిర్మించాలని లేనిపక్షంలో డివిజన్ ప్రజల చేత, సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని పైడిపల్లి రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోపైడిపల్లి రాజుతో పాటు విష్ణు, సిద్ధు,ఐలేశ్వర్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ న్యాయవాదుల కాన్ఫరెన్స్‌కు కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



కామారెడ్డి టౌన్ (వాయిస్ టుడే): ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ న్యాయవాదుల కాన్ఫరెన్స్ కు కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హాజరయ్యారు. ఢిల్లీలో సెప్టెంబర్ 22 న ఈ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. కామారెడ్డి బార్ అసోసియేషన్ తరఫున అధ్యక్షులు అతిమాముల శ్రీధర్ ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. అంతర్జాతీయ సమస్యలు ఉచిత న్యాయ సహాయం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార పద్ధతులు, న్యాయ వ్యవస్థలో సమాన అవకాశాలు, కృత్రిమ మేధస్సు, తదితర అంశాలపై ఈ సదస్సు లో చర్చించడం జరిగింది. దేశ ప్రధానితో పాటు పలు దేశాలకు చెందిన న్యాయవాదులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# కేసీఆర్ సర్ ఉయ్యాలో.. మా ఉద్యోగం పర్మినెంట్ చెయ్యండి ఉయ్యాలో

**పద మూడవ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు**

**-ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి**



రాయికల్(వాయిస్ టుడే): అంగన్వాడీలను ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు పద మూడవ రోజు కు చేరుకున్నాయి. ఎంత వేడుకున్నా స్పందించని ప్రభుత్వ తీరుకు నిరసనగా నినాదాలు చేశారు బతుకమ్మ అడుతు నిరసన తెలిపారు. డిమాండ్ల ఉయ్యాల పాటలు పాడినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర తెలంగాణ మమ్మల్ని పట్టించుకోవడం లేదన్నారు. మేము మీ తెలంగాణ ఆడబిడ్డ లం మమ్మల్ని భాద పెట్టకుండా మా సమస్యలను పరిష్కరించండి ప్లీజ్ అంటూ అవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ఉద్యోగులను సుప్రీంకోర్టు ఆదేశాలను సారం పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలి గ్రాడ్యువిటి చెల్లించి కనీసం నెలకు జీతం 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు, హెల్పరులకు 5 లక్షలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామంలో ఓటర్లు సర్వే బాత్రూం సర్వే ల పేర్ల తో మీటింగులు పెడుతూ ఇతర పనులకు అంగన్వాడీలను పరిమితం చేస్తూ విద్యార్థులకు చదువు చెప్పే సమయంలో ఇవ్వకుండా చూస్తున్నారని ఒకవేళ విద్యార్థుల హాజరు శాతం తగ్గితే విద్యార్థులు ఎందుకు రావడం లేదంటూ తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆన్లైన్ మాధ్యమాలలో సమాచారాన్ని పొందుపరచుట కష్టంగా మారిందని వెబ్సైట్ లు పనితీరు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం ప్రభుత్వం టి ఎ.డిఎ లు కూడా ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ గుర్తించక అన్యాయంగా అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి ఇతరులకు భాద్యతలు అప్పగించడంతో మనోవేదకు గురు అవుతున్నామని ప్రభుత్వాలు మా సమస్యల పట్ల తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సత్యవతి పీఆర్సీ ప్రాకారం ఇస్తామని ప్రకటించారని గౌరవ వేతనం గా పీఆర్సీ ఇస్తారా ఉద్యోగులుగా పీఆర్సీ ఇస్తారు. దేని ప్రతి పదికన ఇస్తారో స్పష్టం చేయాలని,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మిట్ట పెల్లి పద్మ, రోజా, లావణ్య, రమాదేవి, పద్మ, రాధ, రమ, ఉమాదేవి,రాజేశ్వరి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఢిల్లీ చేరిన ఆదివాసీలు

### జంతమంతర్ వద్ద నిరసన

రాయికల్(వాయిస్ టుడే): రాజ్యాంగపరమైన ఆదివాసి హక్కులను అమలుపరచాలి దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కురిసేంగ వేణు మాట్లాడుతూ ఆదివాసి ఆదివాసి హక్కులను కాలరాస్తున్నారని సక్రమంగా చట్టాలను అమలుపరచకుండా ఆదివాసి దళిత యాక్షన్ ప్లాన్ నిధులు దారి ప్రభుత్వ దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు ఆదివాసీలకు అపూర్వమైన జల్ జంగల్ జమీన్ జన్నర్ హమారా అని కొట్లాడిన కొమురం భీమ్ వారసులకు డాక్టర్ బాబాసాహెబ్ ప్రసాదించిన వరాలు అందకపోవడం శోచనీయం కాకా ఇంక తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో సంపూర్ణ గిరిజన సంక్షేమ శాఖ ఆమలుపరచకపోవడం ఆదివాసీలకు నివాసి స్థలాలు వ్యవసాయ భూములు లేవని దారులు లేక దీనస్థితిలో గూడాలు ఇంకా గుండెలు మండుతున్నాయని తాగునీరు సాగునీరు బడి లాంటి సౌకర్యాలు లేక ఇంకా కూలీలుగానే జీవనం సాగిస్తున్నారు దీనికి తోడు నకిలీ సర్టిఫికెట్లతో తయారవుతున్న నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లకు తో కొనసాగుతున్న వ్యక్తులపై ముఖ్యంగా రామగులపై చర్య తీసుకోవాలని పై చర్య తీసుకోవాలని ఇట్టి సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పరిష్కరించాలని ఆ ఆకలితో ఆలమటించే వారిని ప్రభుత్వాలు పట్టించుకోవాలని ఎస్టీ నకిలీ సర్టిఫికెట్ల నిరోధించాలని డిమాండ్ చేశారు. ఆయనతో కురిసెంగ శ్రీనివాస్ ఆత్రం రఘునాథం ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనదని




కామారెడ్డి కలెక్టర్ (వాయిస్ టుడే): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనదని, ఓటరుగా నమోదయిన ప్రతి ఒక్కరు నైతిక బాధ్యతగా ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం కామారెడ్డి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలోని ఆడిటోరియం లో ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ప్రతి ఓటు కీలకమైనదని, ఒక్క ఓటు గెలుపు ఓటములు నిర్ణయించే వీలుందని అన్నారు. సుస్థిరమైన ప్రజాస్వామ్య నిర్మాణం ఓటరు చేతిలో ఉందని, ప్రతి ఒక్కరు నైతిక బాధ్యతగా తమ ఓటు హక్కు నియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఈవీఎం, వివిప్యాట్ ల ద్వారా ఓటు వేసే విధానం పై విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించి అవగాహన కలిగించారు. కామారెడ్డి తో పాటు ఎల్లారెడ్డి, బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా నేడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎవరెస్టు శిఖరం అధిరోహిత మాలవత్ పూర్ణ ఓటు అనేది మన హక్కని, భాధ్యతగా గుర్తించి ఓటు హక్కు వినియోగించాలని సూచించారు. ఓటు వజ్రాయుధం లాంటిందని, ఎలాంటీ ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛదంగా ఓటు వేయాలని హితవు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై ప్రదర్శించిన నాటిక ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రధానాచార్యులు కిష్టయ్య, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గణనాయకుని మండపాల్లో వైభవంగా కుంకుమ పూజలు

కామారెడ్డి పట్టణం, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి పట్టణంలో ప్రతి సంవత్సరం లాగే ఇప్పుడు కూడా వందల వినాయకుని మండపాలు వెలిశాయి. ఈ వినాయకుని మండపాలలో ఉదయం సాయంత్రం భక్తులు గణనాథుని పూజలు చేస్తూ కొలుస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం కుంకుమ పూజలు చాలా చోట్ల అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలో ఎక్కడ చూసినా వినాయకుడి పూజలతో మారుమోగుతున్నాయి. ఊరంతా ఒక పండుగ వాతావరణలో పట్టణ ప్రజలే కాకుండా పట్టణం చుట్టూ 100 కిలోమీటర్ల దూరం నుండి కామారెడ్డి వరకు వచ్చి గణనాథులు దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని భక్తులంతా సంతోషంగా ఇళ్ల చేరుకుంటున్నారు.



## ఘనంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కందుల ఆశన్న 17వ వర్ధంతి

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రెండవ పార్లమెంట్ సభ్యులు కందుల ఆశన్న 1957 నుండి 1962 వరకు పార్లమెంట్ సభ్యునిగా ఉన్నారు తన రాజకీయం చివరి వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగింది సందర్భంగా ఈ యొక్క మహా నాయకుని 17వ వర్ధంతి నిర్వహించడం జరిగింది ఈ యొక్క వర్ధంతి కార్యక్రమం చిలుకూరి రామచందర్ గారి నివాసంలో నిర్వహించడం విశేషం కందుల ఆశన్న యొక్క 17వ వర్ధంతి శ్రద్ధాంజలి ఘనంగా ఘటించినారు. ఆదిలాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ కార్యకర్తలు. మరియు నాయకులు. కందుల ఆశన్న కుటుంబ సభ్యులు. కందుల రవీందర్. కందుల సుఖేందర్. గజేందర్. సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి జిల్లా ఓబీసీ చైర్మన్ అంబకటి అశోక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపల్లి నగేష్. మాజీ పట్టణ అధ్యక్షులు వసీం. ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ శివాజీ కామ్లే. ముర్తుజా. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నాందేవ్ కాంబ్లీ. సంజీవ రెడ్డి . అడ్వకెట్. లింగన్న. మునీర్. అఖిల్. సభీర్. శంకర్. సిందే. అక్తర్ ఖాన్. అజీమ్. మీనాజ్. రహీం. ప్రవీణ్. పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె గ్యారెంటీగా హామీలను అమలు పరుస్తాం

**- బాన్సువాడ నియోజకవర్గపు ఇన్చార్జి కాసుల బాలరాజ్**



కామారెడ్డి / బాన్సువాడ (వాయిస్ టుడే): బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట గ్రామంలో శనివారం బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి కాసుల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే ఆరు గ్యారెంటీ హామీలకు, సంక్షేమ పథకాలకు నియోజకవర్గంలో ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాసుల బాలరాజు అన్నారు. శుక్రవారం బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ గడపగడపకు బాలరాజ్ కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరించి పార్టీ 6 గ్యారంటీ హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి తీర్మానాల పేరిట గ్రామాలలో కుల సంఘాల మధ్య ఇబ్బందులు పెడుతున్నారని ప్రజాస్వామ్యంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసి హక్కు రాజ్యాంగం కల్పించిందని కానీ రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలో కుటిల రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు 2500, గ్యాస్ సిలిండర్ 500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం, ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షలు, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు , రైతు భరోసా కింద 15000, కౌలు రైతులకు 12000, ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం మండలంలోని నాగారం గ్రామం నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు కాసుల బాలరాజ్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు డ్రైవర్ రాములు, మరాఠీ రాములు, దండు బాలయ్య, జరిగే చిన్న సాయిలు, మాదాని ప్రవీణ్, అచ్చాల శీను, అమృతం చిన్న సాయిలు, పుల్కంటి విట్టల్, అమృతం మొగులయ్య, కులకర్ణి పాపయ్య, ఇందుర్ రాజయ్య స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, కిసాన్ కేత్ మాజీ అధ్యక్షులు హన్మండ్లు, పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, ఎంపీటీసీ కళావతి హన్మండ్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విట్టల్ రెడ్డి,నాయకులు వెంకటరెడ్డి, బండి సాయిలు యాదవ్, గొల్ల వెంకన్న యాదవ్,నార్ల రాఘవేందర్, కొట్టం గంగాధర్, రేంజర్ల సాయిలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రూప్ సింగ్ , కాంగ్రెస్ యువ నాయకులు కాసుల రోహిత్, పర్వారెడ్డి, సతీష్ గౌడ్, దొంతురం కాశిరాం,శంభు లింగం, హన్మండ్లు సార్,బస్వా రెడ్డి ,నవీన్ రెడ్డి, శేఖర్, సాయిలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాంకు లావాదేవీలు, మద్యం అమ్మకాల వివరాలు అందజేయాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో సెప్టెంబర్23 (వాయిస్ టుడే): గత శాసనసభ, పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన బ్యాంకు లావాదేవీల వివరాలు, మద్యం అమ్మకాల వివరాలు ప్రస్తుతం ఆరు మాసాలలో జరిగిన బ్యాంకు లావాదేవీలు, మద్యం అమ్మకాల వివరాలు రేపటిలోగా అందజేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ లతో కలిసి కమిటీ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించుటకు గత ఎన్నికలలో జరిగిన అనుభవాలను మననం చేసుకొని వాటిని అధిగమించుటకు తగు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అందులో భాగంగా

సమాన ప్రక్రియ పద్ధతి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ )న గత ఎన్నికలల్లో నియోజక వర్గంలో విచ్చలవిడిగా ధన వ్యయం చేసిన వివరాలను సెక్టార్ వారీగా, పోలింగ్ బూతుల వారీగా సమగ్ర నివేదిక అందించాలన్నారు. అదేవిధంగా



గత ఎన్నికలల్లో నేరాలకు పాల్పడి రిజిస్టర్ చేసిన కేసుల వివరాలు, కుల, మత సంఘర్షణలు తదితర సంబంధించిన కేసుల వివరాలు, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వివరాలు అందజేయవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం , కేసులు నమోదు చేసిన వివరాలు, మాదక ద్రవ్యాల నిరోధక క్రింద నమోదు చేసిన కేసుల వివరాలు, తరచుగ నేరాలకు పాల్పడే వారి వివరాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆబ్కారీ అధికారి రవీంద్ర రాజు, ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ భార్గవ్, ఎస్.బి. సి.ఐ. చంద్రశేఖర్ రెడ్డి, ఎన్నికల పర్యవేక్షకుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికులు మోకాళ్ళపై నిరసన

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రము తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్నం భోజన కార్మికులు మోకాళ్ళపై నిరసన వ్యక్తం చేశారు. పెంచిన 3 వేల వేతనాన్ని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్,అసెంబ్లీ సాక్షిగా 2022 మార్చిలో ప్రతి ఒక్క మధ్యాహ్న భోజన కార్మికునీకి నెలకు 3000 చెల్లిస్తానని హామీ ఇచ్చి, కాలయ పనిచేస్తూనారు. 2023 మార్చి లో జీవో తెచ్చినప్పటికీ నెలకు 3000 చెల్లించడం లేదు.మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఇవ్వాల్సిన ఐదు నెలల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదు. ఈ ప్రభుత్వము ఉన్నోడికి దోచిపెడుతున్నది లేనోళ్లకు బిచ్చమడుకోమని చెప్పి విధంగా చేస్తా ఉన్నది. మధ్యాహ్న భోజన నిర్వాహకుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి విధానాలను నిరసిస్తున్నారు. ప్రభుత్వం బిల్లులు వేతనాలు చెల్లించకపోవడంతో ఇంట్లో ఉన్న ఆస్తులు తాకట్టు పెట్టిప్రభుత్వ పాఠశాలకు కావలసిన నిత్యవసర వస్తువులు కొనలేక నేడు కార్మికులకు మానసిక ఆర్థిక భారంతో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తా ఉన్నది. కార్మికులు మోకాళ్లపై ఉండి కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వారికి రావాల్సిన పెండింగ్ బిల్లులతో పాటు జీతభత్యాలు చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరి చక్రపాణి మాట్లాడుతూ... మద్నూర్ మండల సమితి ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, సాయమ్మ , ఈ కార్యక్రమంలో మండల కార్మికులు భూదేవి, గంగమణి, లక్ష్మి, సరిత, తదితరులు పాల్గొన్నారు.



## అనాధ పిల్లల మధ్యలో జన్మదిన వేడుకలు

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ కు చెందిన వారు ఒక అనాధ పిల్లల మధ్యలో జన్మదిన వేడుకలు నేటి సమాజం లో జన్మదిన పేరుతో పబులు స్టార్ హెూటల్స్ అంటూ మిత్రులా మధ్యలో కేకులు అంటూ సెలెబ్రేషన్స్ చేస్తున్న ఈ రోజులో మనవాత్వం చాటుకున్నది అని నిరూపించడని కి ఈ ఒకే విషయం సరిపోతుంది. మా పిల్లలు మా కుటుంబ అంటూతమ స్వంత స్వార్థం కోసం మాటిలో కలిసి పోతున్న ఈ సమాజంలో మీ మంచి ఆలోచన లతో మన పిల్లలు అంటూ ఆశ్రమం లో అనాధ పిల్లల మధ్య మీ జన్మదిన వేడుకలు జరుపుకుందున పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి ఉద్యోగుల 13వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

### మానవహారం చేసి ప్రభుత్వంపై నిరసన తెలిపిన కాంగ్రెస్ & సిపిఐ పార్టీ ,అంగన్వాడి ఉద్యోగస్తులు, నాయకులు



మేడిపల్లి,సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): మేడిపల్లి మండలం తాసిల్దార్ ఆఫీస్ ముందు చేపట్టిన తెలంగాణ అంగన్వాడి టీచర్స్ & హెల్పర్స్ నిరవధిక 13వ రోజు సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పిర్జాదిగూడ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మరియు సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ ఇరువురు సమ్మె చేస్తున్న స్థలాన్ని సందర్శించి ఉద్యోగుల కు మద్దతు తెలియజేయడం జరిగింది. అనంతరం మానవహారం చేసి ప్రభుత్వంపై నిరసన తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి తుంగతుర్తి రవి మరియు రచ్చ కిషన్ ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగస్తుల సమ్మె తెలపట్టి 13 రోజులు అయినా ఇప్పటికీ ప్రభుత్వం చర్చలు పిలవకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి అంగన్వాడి హెల్పర్స్ అండ్ టీచర్స్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారికి కనీస వేతనం 26,000/- లు చెల్లించాలని, గ్రాట్యుటీ అమలు, పర్మినెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగాచారి, సోమయ్య, ఐలేష్ యాదవ్, రమేష్, నగేష్, శ్రీకాంత్ పటేల్, సుధీర్, రవితేజ గౌడ్, మజాక్, ఉదయ్ రాజ్ గౌడ్, ఉదయ్ ముదిరాజ్, నాగరాజు అంగన్వాడి సమ్మె చేస్తున్న నాయకురాలు ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి, కోశాధికారి ఎం ప్యారిజాన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి సుచిత్ర, ఆర్ సులోచన, కోశాధికారి కే.కవిత జిల్లా సహకార కార్యదర్శి ధనలక్ష్మి ఘట్కేసర్ మండల్ నాయకులు ఎస్ భాగ్యలక్ష్మి, సులోచన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృష్ణకర్ రావు



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా లోని ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ, తోటి వారికి సహాయం చేయాలన్న దృఢ సంకల్పంతో ఇప్పటికి "36 సార్లు రక్తం, ప్లేట్లెట్స్" దానం చేసి ప్రాణధాతగా నిలుస్తున్న "ధర్మారావ్ పేట్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించే" "కృష్ణాకర్ ". కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ డెంగ్యూ వ్యాధితో లో చికిత్స పొందుతున్న ప్రదీప్ అను వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ జిల్లా రక్తదాతల సేవా సమితి వారిని సంప్రదించగా కృష్ణాకర్ వెంటనే వచ్చి ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో స్పందించి ప్లేట్లెట్స్ దానం చేసిన కృష్ణాకర్ ని నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# గద్దర్, జహీర్ స్మారక స్ఫూర్తి సదస్సుకు వేలాదిగా తరలి రావాలి

**సదస్సు వేదికగా అమరుల ఆశయాల సాధనకు ప్రతినభూనుదాం**

**ప్రజా ఉద్యమాలకు సదస్సును ప్రేరణగా నిలుపుతాం**

### విలేకర్ల సమావేశంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు



కొత్తగూడెం/వాయిస్ టుడే : కొత్తగూడెం క్లబ్ లో 24న జరిగే గద్దర్, జహీర్ స్మారక స్ఫూర్తి సదస్సుకు ప్రజలు, ప్రజాస్వామ్య, లౌకిక వాదులు, మేధావులు వేలాదిగా తరలి రావాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు, సదస్సు నిర్వాహకులు కోరారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవం నందు శనివారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తమ తుది శ్వాసవరకు ఆట, పాట, మాట, రచనలతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ తమకు జరుగుతున్న అన్యాయాలలపై, అకృత్యాలపై, దోపిడీ, పీడనలపై ప్రశ్నించే, నిలదీసే తత్వాన్ని నేర్పిన మహెూన్నత వ్యక్తులు గద్దర్, జహీర్ అని పేర్కొన్నారు. ఈ సదస్సును వేదికగా చేసుకొని ఏజెన్సీ ప్రాంతాలకు, కార్మిక, శ్రామిక వర్గాలకు నెలవై వున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజానీకానికి ప్రేరణ కల్పించే లక్ష్యంతో, లౌకిక ఆలోచన వైపు నడిపించేందుకు, సద్దస్సును వేదికగా చేసుకొని అమరుల ఆశయాల సాధనకు ప్రతినబునెందుకు జిల్లా స్థాయి స్మారక స్ఫూర్తి సదస్సు నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క, సిపిఐ జిల్లా కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొఫెసర్ కోదండరాం, న్యూ డెమొక్రసీ రాష్ట్ర నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధు, ఆత్మీయ అతిధులుగా ప్రొఫెసర్లు కంచె ఐలయ్య, ఖాసీం, డాక్టర్ వెన్నెల, జయరాజు, అందె శ్రీ, పాశం యాదగిరి తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర, జిల్లా గాయకులు, రచయితలచే కళాకారులచే ఆటా, పాట, మాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, అన్నవరపు కనకయ్య, నిర్వహణ కమిటీ కన్వీనర్ జేబీ శౌరి, టిజెఎస్ జిల్లా నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్ రావు, మల్లెల రామనాధం, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు కూసపాటి శ్రీనివాస్, బత్తుల కృష్ణయ్య, కల్లోజి శ్రీనివాస్, సుగుణారావు, రత్న, వై.శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి శ్రీనివాస రావు, గద్దం రాజశేఖర్, కె రత్నకుమారి, వెంకట్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హస్తం సామాన్యులకు అభయ హస్తం

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

కొత్తగూడెం/వాయిస్ టుడే : మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధి లోనీ మండలాల లో జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మహిళా కాంగ్రెస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ అమర్ జోహాన్ బేగం గడప గడపకు మహిళా కాంగ్రెస్ కార్యక్రమాలలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభయా హస్తం గ్యారెంటీ కార్డ్స్ అందజేశారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్ని మండలాలలో చేపట్టిన కార్యక్రమంలో మహిళలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చే హామీపై అవగాహన కల్పించారు. చుంచుపల్లి మండలం, సుజాతనగర్ మండలం, లక్ష్మీదేవిపల్లి మండలంలో పలుచోట్ల కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందనీ తెలిపారు. కాంగ్రెస్ హస్తం సామాన్యులకు అభయ హస్తం లాగా పని చేస్తుందని అన్నారు. పెరగని ఆదాయాలు పెరిగిన పన్నుల భారాల తో అన్ని వర్గాల ప్రజలు జీవితాలు అతలాకుతలమవుతున్నాయని, బిజెపి దేశభక్తి మతోన్మాద ముసుగులో ప్రజల కళ్ళు కప్పి సామాన్య ప్రజలను దోపిడీ చేస్తుందనీ, ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా మహిళల కొరకు మహాలక్ష్మి పథకం కింద ప్రతి గృహిణికి నెలకు 2500, 500 కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పేరిట ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇలా కాంగ్రెస్ పార్టీ మహిళలకు ప్రాముఖ్యత ఇచ్చి మహిళ సోదరీమణులకు పెద్దపీట వేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి నాగోసి, అసెంబ్లీ కోఆర్డినేటర్ గోద దివ్య, సరిత, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్య, రాజేశ్వరి, శారద, స్వర్ణకుమారి, అరుణ, యశోద, నాగేంద్రమ్మ, భూక్య దేవి, సావిత్రమ్మ, బాలచంద్రారావు, బాలు వీరభద్రం, పెద్దిరాజు, సురేష్ గుప్తా, భూక్య లింగన్న తదితరులు పాల్గొన్నారు.



## చేసిన అభివృద్ధి పనులే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

### నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నర్సాపూర్ సెప్టెంబర్ 23 వాయిస్ టూడే : తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలే తిరిగి మళ్ళీ బీఆర్ఎస్ ను గెలిపిస్తాయని ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వన్ని మూడవసారి గెలిపించి అధికారంలోకి తీసుకువస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 55 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పథకాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడవసారి గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ప్రతి గిరిజన తండాల్లో సిసిరోడ్ల నిర్మాణం చేపట్టి గిరిజనుల తాండాలకు మహర్దశ వచ్చిందన్నారు. శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి, వర్షానికి ఇల్లు కూలిపోయిన బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి పెద్దన్నగా ఉన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కౌడిపల్లి మండలాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లి రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉండేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, జడ్పిటిసి కవిత అమర్ సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాస్, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్ గౌడ్, కౌడిపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, కో ఆప్షన్ నెంబర్ హైమద్, వయా గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బందులో కూడా ఉప సర్పంచ్ జోక్యం...?

### మిగతా దళితులు నిలదీసి జిల్లా మండల అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించినారు

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలంలోని సిద్దాపూర్ గ్రామపంచాయతీ లో జిల్లా కలెక్టర్ కామారెడ్డి గారి ఆదేశానుసారం ఎస్సీ ఎస్టీ బీసీ బలహీన వర్గాలు గ్రామపంచాయతీ భవన నిర్మాణము సిద్దాపూర్ తండాలో స్థలము ఉచితంగా ఇచ్చుటకు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదును అనుసరించి ఎంపీఓ బ్రహ్మం పిట్లం విచారణకు హాజరై అందరి సమక్షంలో జరిగినది. అందుకు నిరుపేదలు అందరి అభిప్రాయంతో విచారణకు హాజరైనప్పటికీ ఉన్నత వర్గం వాళ్లు మరియు ఉప సర్పంచ్ హనుమంతరావు గత సంవత్సరం నుండి వాయిదా వేస్తూ జిపి నిర్మాణం అడ్డంకులు కల్పిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. అట్టి విషయాన్ని గ్రామస్తులు అందరూ ఏకమై నిలదీసినారు. ఇంకను దళిత బందులో కూడా ఉప సర్పంచ్ జోక్యం కల్పించుకొని తన అనుకూలురులకు పేర్లు ఇవ్వడంతో మిగతా దళితులు నిలదీసి జిల్లా మండల అధికారులకు ఇట్టి విషయాన్ని ఫిర్యాదు చేస్తామని హెచ్చరించినారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ బలహీన వర్గాలు సిద్దాపూర్ గ్రామం తండావాసులు కె. చందల్ నాయక్, కె. బాల్ సింగ్ నాయక్, కె. మిద్దింటి భూమయ్య, ఇతరులు ఉన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 24 సెప్టెంబరు, 2023



## అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రసముల్ల అశోక్ న్యాయవాదిగా పట్టా పొందిన సందర్భంగా ఘన సన్మానం

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో : నిర్మల్ జిల్లా కేంద్రం ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామానికి చెందిన రాసమళ్ళ అశోక్ పేద కుటుంబంలో జన్మించి ఎల్లప్పుడూ అంబేద్కర్ ఆలోచనలను అధిగమిస్తూ తన ఆశలను ముందుకు తీసుకెళ్తూ ప్రజల పక్షాన న్యాయం కొరకు పోరాడుతూ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గా బహుజన వాది నిత్యం పేద ప్రజలకోసం వారి హక్కులకోసం పేద ప్రజలకు అన్యాయం జరిగినప్పుడల్లా స్పందించే గుణం గల వ్యక్తిత్వం వారు జిల్లా లో అనేక పోరాటాలు చేసిన వ్యక్తి నిత్యం న్యాయం కోసం పోరాడే వ్యక్తి అంబేద్కర్ వాది రాసమళ్ళఅశోక్ న్యాయవాదిగా వృత్తి లోకి వెళ్తున్న సందర్బంగా సోన్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బక్కూరి రవీందర్ పోస్టల్ డిపార్ట్మెంట్ ఉమ్మడి జిల్లా ప్రదాన కార్యదర్శి రాసమళ్ళ శ్రీనివాస్ లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణవత్ గోవింద్ నాయక్ మరియు సోన్ పోస్టల్ డిపార్ట్మెంట్ మైస రవి సబ్ పోస్ట్ మాస్టర్ మరియు డాక్టర్ నరేష్ బోనగిరి నరేష్ తదితరులు సోన్ లో సన్మానం చేయడం జరిగింది



## గ్రామాలలో మౌలిక వసతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సూచించారు. శనివారం మండలంలోని గుర్జకుంట గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను, వివిధ కమ్యూనిటీ హాల్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ గుర్జాకుంట, ర్యాగట్లపల్లిలో ఏడు కోట్ల 14 లక్షల 64 వేల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని, గతంలో ఎన్నడు లేని విధంగా పెద్ద ఎత్తున రెండు గ్రామాలకు నిధులు కేటాయించడం జరిగిందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనోహర రమేష్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లూరి హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ పురం రాజమౌళి, జిల్లా రైతుబంధు డైరెక్టర్ బోయిని మాధవి బలరాం, ఎంపీటీసీ మీనా దుర్గ బాబు, రైతుబంధు మండల కన్వీనర్ రామచంద్రం, దేవాలయ పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షుడు సిద్ధిరాం రెడ్డి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, స్థానిక గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు



## ర్యాగట్లపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్

కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) మండలంలోని ర్యాగట్లపల్లిలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు రాజకీయ జన్మనిచ్చింది ర్యాగట్లపల్లి గ్రామమని, తాను మొదటగా బస్వాపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించామని, సొసైటీ పరిధిలోని గురజాకుంట,ర్యాగట్లపల్లి గ్రామాలు తనకు అప్పటినుండి ఇప్పటివరకు అండగా నిలుస్తున్నారని, తనకు అండగా నిలిచిన గ్రామస్తుల రుణం తీర్చుకునేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జి సర్పంచ్ నాగన్న గారి అనసూయ, గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, దూమల సాయిలు, ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ పురం రాజమౌళి, ఎంపీటీసీ మీనా దుర్గ బాబు, రైతు బంధు జిల్లా డైరెక్టర్ బోయిని మాధవి బలరాం, ఆయా గ్రామాల సర్పంచులు, సింగిల్ విండో సొసైటీ చైర్మన్లు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసాలమర్రిలో ఇండ్లు కూల్చివేసి పునర్నిర్మాణం కోసం త్వరితంగా చర్యలు చేపట్టాలి అధికారులకు సూచనలు

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



భువనగిరి( వాయిస్ టుడే ప్రతినిధి):- వాసాలమర్రి గ్రామ పునర్నిర్మాణంలో భాగంగా గత వారం అధికారులకు అప్పగించిన పనులను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వాసాలమర్రి గ్రామంలో సమీక్షించారు. ఈ గ్రామం పునర్నిర్మాణంలో భాగంగా ఇండ్లు కూల్చివేయుటకు,స్థలాలు చదును చేసేందుకు ఈ వారంలో నోటిఫికేషన్ ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, పంచాయతీ రాజు ఈఈ వెంకటేశ్వర్లు,ఆర్ అండ్ బి ఈ శంకరయ్య, మిషన్ భగీరథ ఈ ఈ కరుణాకరన్,విద్యుత్ శాఖ డీఈ మల్లికార్జున్,డి ఎల్ పి ఓ యాదగిరి,తహసిల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీవో సరిత, ఎంపీఓ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# లచ్చన్ గ్రామం లో ఎయిర్టెల్ సెల్ టవర్ పనూలు అపి వెయ్యాలి పాఠశాల పిల్లలు తల్లిదండ్రుల ఆవేదన..



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మడలంలోని లచ్చన్ గ్రామములో ఇండ్ల పరిసర ప్రాతంలలో ఎయిర్టెల్ సెల్ టవర్ నిర్మాణం ఆపివెయ్యాలని గ్రామస్తుల ఆవేదన మద్నూర్ మండలము, లచ్చన్ గ్రామ టవర్ పరిసర ప్రాంత ప్రజల మాయొక్క ఇంటి పరిసర ప్రాంతములో ఎయిర్టెల్ సెల్ టవర్ నిర్మాణం చేపట్టుతున్నారు అతి సమీపంలో ఇళ్లులు సెల్ టవర్ పక్కనే ప్రభూత్వ పాఠశాల కలదు. దీని మూలం విద్యార్థులకు గ్రామస్తులకు రెడియేషన్ ఇబ్బందులు అవుతుందని గ్రామస్తుల యొక్క ఆవేదన చెందుతున్నారు. కావున దయచేసి ప్రభూత్వ పాఠశాల విద్యార్థుల బవిషత్తు దృష్టిలో మరియు నీవాసప్రాంత ప్రజల ఆర్యోగ్యం పై రెడియేషన్ ప్రభావము పడుతుంది కనుక ఇట్టి టవర్ నిర్మాణ పనులను నిలిపి వేయించగలరని అధికారులను లచ్చన్ గ్రామస్తులు కోరుతున్నారు. లచ్చన్ గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ జాదవ్ మాట్లాడుతూ టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ గైడ్ లైన్‌లు లే కుండా ఒక అక్రమ మొబైల్ టవర్‌ను ఇన్‌స్టాల్ చేయడం ప్రారంభించరు. టవర్ నిర్మాణం కోసం కంపెనీ బ్యాండ్ ఆఫ్ వాటర్ ట్యాంక్ ( చెరువు కట్ట) కూల్చివేసింది మరియు పబ్లిక్ ట్యాంక్‌కు నష్టం కలిగించే చెరువు కట్ట తవ్వింది. మొబైల్ కంపెనీ ఎటువంటి ఎన్ ఓ సి లేదా గ్రామ స్థాయి అధికారుల అనుమతిని తీసుకోకుండా లేదా గ్రామ పంచాయితీకి సంబంధించిన ఎటువంటి తీర్మానాన్ని తీసుకోలేదు స్థాపన స్థలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చాలా సమీపంలో మరియు ప్రక్కనే ఉంది, చట్టవిరుద్ధమైన అంగస్తంభన మరియు పాఠశాల మధ్య దూరం ఏడు ఎనిమిది మీటర్లలోపు ఉంది, ఇది పాఠశాలకు వెళ్లే పిల్లలకు రేడియేషన్ సమస్య ఏర్పడుతుంది, ఆ స్థలం చాలా ముందు పాటి జనాభా నివాస ప్రాంతం. ఈ ప్రాంతంలో ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నాయి. అందువల్ల, తగిన విచారణ చట్టవిరుద్ధమైన మొబైల్ టవర్ వ్యవస్థాపనను నిరోధించడం ఆరోగ్యం మరియు ఆస్తిని రక్షించడం, విద్యార్థియులను రేడియేషన్ సమస్య నుండి రక్షించండి అని లెటర్ ద్వారా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు ఎంపీడీఓ సెక్రటరీ కు గ్రామస్తులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగా బాయి, గంగారాం, మాజీ సర్పంచ్ అశోక్ పటేల్, జాదవ్ విజయ్ పటేల్, మోహన్ గ్రామస్తులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు షూ పంపిణీ

సంగారెడ్డి: పుల్కల్ మండలం పుల్కల్ మండలంలోని పోచారం ప్రాథమిక పాఠశాలలో శనివారం పలువురు దాతలు విద్యార్థులకు షూ మరియు సాక్సులను పంపిణీ చేయడం జరిగింది. అదే గ్రామానికి చెందిన గూడెం రామ్ రెడ్డి బండారి అడివయ్య మన్నె శీను ఆర్డినరీ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు చేస్తూ సొంత గ్రామాన్ని మర్చిపోలేక విద్యార్థులకు ఏదో రకంగా సహాయం చేయాలని ఉద్దేశంతో 63 మంది విద్యార్థులకు అందజేసినట్టు వారు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు. దాతలను గ్రామస్తులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కిషన్ గౌడ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శివశంకర్ పాండురంగారెడ్డి పాల్గొన్నారు

## నిరుపేదలకు పట్టాల పంపిణీ

కామారెడ్డి కలెక్టరేట్ (వాయిస్ టుడే): బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం నిరుపేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వడంతో సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. గృహ లక్ష్మీ పథకం కింద లబ్ధిదారులు గృహాలను నిర్మించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకొని ఆదర్శ కాలనీగా మార్చుకోవాలని సూచించారు. కామారెడ్డి పట్టణం తో పాటు, బీబీపేట, జనగామ, మాందాపూర్ గ్రామాల పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి, దోమకొండ ఎంపీపీలు ఆంజనేయులు, బాలమణి, తహసిల్దార్ లత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




# సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ఎన్నికల బాధ్యత సెక్టార్ ఆఫీసర్ లదే**

**అన్ని పోలింగ్ కేంద్రాలు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్**





రాజన్న సిరిసిల్ల , సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): సెక్టార్ పరిధిలో ఎన్నికలు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చూడాల్సిన బాధ్యత సెక్టార్ ఆఫీసర్ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్ లదేనని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. శనివారం ఐడిఓసి ప్రజావాణి హాల్ లో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సెక్టార్ ఆఫీసర్ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్ ల కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ సెక్టార్ పరిధిలో పోలింగ్ స్టేషన్లోని ఎన్నికల అధికారులకు గైడింగ్ ఫోర్స్ సెక్టార్ అధికారులు చేయాల్సి ఉంటుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలు గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఏర్పాటు చేయాలన్నారు. తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్ , ఎలక్ట్రిసిటీ , త్రాగునీరు, రన్నింగ్ వాటర్ తో కూడిన మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు ( అస్యూర్డ్ మినిమం ఫెసిలిటీస్) వివరాలను సెక్టార్ అధికారులు వెంటనే అందించాలని అన్నారు. ఏమైనా లోటు పాట్లు ఉంటే వాటిని వచ్చే 2 రోజులలో ఏర్పాటు చేయాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తరచూ సెక్టార్ ఆఫీసర్ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు తరచూ సందర్శించాలన్నారు. తమ సందర్శన షెడ్యూల్ ముందుగానే ప్రజలకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సందర్శిస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు కాన్ఫిడెన్స్ ఇవ్వాలన్నారు. వల్నరెబిలిటీ మ్యాపింగ్ చేసుకుని జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జీరో వల్నరెబిలిటీ లక్ష్యంగా పని చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల లో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు . వారం రోజుల్లో ట్రైనింగ్ కార్యక్రమాలు పూర్తి చేసి మెటీరియల్ ను అందజేస్తామని చెప్పారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం భారత దేశమని పారదర్శకంగా ఎన్నికల నిర్వహణతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుంది అన్నారు. సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటన చేస్తూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అంతా ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని సూచించారు. ఎన్నికల కమి షనర్ ఆదేశాల మేరకు అధికారులు తమ విధులు నిర్వర్తించాలన్నారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ , ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు మున్సిపాలిటీ 4వ వార్డు కాటమయ్య నగర్ కాలనీ వాసులు శనివారం రోజు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే ని కలిసి కాలనీకి డ్రైనేజీ,సి సి రోడ్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాటమయ్య నగర్ కాలనీ వాసుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



హైదరాబాదులోని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసిన టిపిసిసి, ప్రధాన కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య తదితరుల దృశ్యం.

భువనగిరి
(వాయిస్ టుడే ప్రతినిధి)

# రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల 2వ సారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు

## నిరుద్యోగుల జీవితాలను మరోసారి రోడ్డు కిడ్చిన ప్రభుత్వం: మల్యాల రాకేష్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 23( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల 2వ సారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు వల్ల నిరుద్యోగుల జీవితాలను ప్రభుత్వం మరోసారి రోడ్డుకీర్చిందని ఎబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ మల్యాల రాకేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య పూరిత వైఖరి అని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ మండిపడ్డారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మరియు ఇతర ప్రశ్నపత్రాలను అమ్ముకోవడానికి ప్రయత్నించి లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసిన రాష్ట్ర ప్రభుత్వం పైన చేసిన అనేక ఉద్యమాల కారణంగా పరీక్షలను రద్దుచేసి నిర్వహించిన రీ ఎక్షమ్ లో కూడా సరైనటువంటి చర్యలు పాటించకుండా ఇష్టానుసారంగా గ్రూప్ -1ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించి రెండోసారి కూడా పరీక్ష రద్దుకి కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండోసారి నిర్వహించిన గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ వివరాలు, హాల్ టికెట్ నెంబర్ లేకుండా ఓఎమ్మార్ షీట్ ఇచ్చి అసైంటిఫిక్ గా పరీక్ష నిర్వహించడం కారణంగా పలువురు అభ్యర్థులు




న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో రెండోసారి గ్రూప్-1 పరీక్ష రద్దు చేయడం జరిగింది.ఈ ప్రభుత్వానికి ఉద్యోగాలు భర్తీ చేయాలనే ఉద్దేశం లేదని ఎలక్షన్లు దగ్గరకొస్తున్నాయనే కారణంతో ఓటు బ్యాంకు కోసం అడప, తడప నోటిఫికేషన్లు ఇస్తూ పేపర్ లీకేజీలతో కుట్రపూరితంగా నిరుద్యోగుల జీవితాలను రోడ్డుకి ఇడుస్తున్నారని మండిపడ్డారు.దీనిలో భాగంగా పేపర్లు అమ్ముకోవడానికి ప్రయత్నించడం, ప్రశ్న పత్రాల్లో తప్పులు దొర్లే విధంగా వ్యవహరించడం ఏదో ఒక రకంగా కోర్టు ద్వారా పరీక్షను రద్దు చేయించి ఉద్యోగాల భర్తీని ఆపడం కోసం చేస్తున్న కుట్ర మరోసారి తేటతెల్లమైంది అన్నారు. నిరుద్యోగుల ఆశలపైన నీళ్లు చల్లుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అనైతికంగా నిరుద్యోగుల పట్ల శాపంగా మారిందని అన్నారు.గతంలో ఏబీవీపీ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కి కారణమైన నిర్లక్ష్య ప్రభుత్వం పైన అనేక ఉద్యమాలు చేసి టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయాలని, పేపర్ లీకేజీకి కారణమైన టీఎస్పీఎస్సీ సెక్రటరీ ,చైర్మన్ లను తొలగించి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా మరొకసారి టీఎస్పీఎస్సీతో కుమ్మక్కై కుట్రపూరితంగా రెండోసారి పరీక్ష రద్దు కావడానికి కారణమైందని అన్నారు.గతంలో పేపర్ లీకేజీ సంఘటన పైన కనీసం స్పందించని చేతగాని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి నిరుద్యోగులకు ఏ విధంగా భరోసాని ఇస్తాడో వెంటనే బహిర్గతంగా క్షమాపణ చెప్తూ తమ తప్పుని ఒప్పుకొని బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఏళ్ల తరబడి కొలువుల నినాదంతో ఏర్పడ్డ రాష్ట్రంలో లక్షల మంది నిరుద్యోగులు తమ సర్వస్వాన్ని ధారపోసి కోటి ఆశలతో కొలువుల కోసం కష్టపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పేపరు లీకులతో పరీక్ష రద్దులతో తొమ్మిదేళ్లుగా నియామకాలను తుంగలోకి తొక్కుతూ లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇక పరిపాలించే నైతిక బాధ్యత లేదని హెచ్చరించారు .వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి దీని పట్ల స్పందించి తప్పిదాలు ఉన్నాయని గ్రూప్-1 పరీక్షలు ఏ విధంగా అయితే రద్దు చేశారో ఆ తప్పిదాలకు కారణమైనటువంటి టీఎస్పీఎస్సీ నీ రద్దుచేసి చేసి చైర్మన్ ,సెక్రటరీ మరియు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి బహిర్గతంగా క్షమాపణ చెప్పి రాష్ట్రాన్ని పరిపాలించడానికి ఎటువంటి నైతిక బాధ్యత లేదని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పూసాల విష్ణు,నగర కార్యకర్తలు సిద్దు, రంజిత్, సాయి చరణ్,రాజశేఖర్ పాల్గొన్నారు.




## "వివేకానందాలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు"

## "30 మంది విద్యార్థుల రక్తదానం...."

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 23( వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24 ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని,ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి.హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవా భావంతో సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఎన్ఎస్ఎస్, విద్యార్థుల్లో సేవాభావం, సోదర భావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం మరియు జాతీయత భావాన్ని పెంపొందిస్తున్నదని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ లో చేరి నవ సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల సీనియర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యూనిఫాం లేని సైనికుల వలె నిరంతరం సేవాభావంతో సామాజిక చైతన్యానికి నాంది పలకాలని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇప్పటివరకు దాదాపు 50 మంది జాతీయస్థాయిలో జాతీయ సమైక్యత శిబిరాలుజాతీయ సాహస శిక్షణ శిబిరాలు, జాతీయ యువజన ఉత్సవాలు, ప్రి-రిపబ్లిక్ డే మరియు రిపబ్లిక్-డే పరేడ్ శిబిరాలలో పాల్గొని కళాశాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారని ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 30 మంది విద్యార్థులతో పాటు కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకుడు ఏ రమేష్ బాబు రక్తదానం చేసి,సేవా నిరతిని చాటారు. ఈ సందర్భంగా రక్తదానంతో ప్రాణదాతలుగా నిలిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఎస్ శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్.ఆర్.గోపికృష్ణ, కచ్చు సతీష్ కుమార్, ఏ.సి.ఓ. బి. సంపత్ కుమార్, డాక్టర్ ఎండి. అలీఖాన్, ఏ.ఓ.బి.శ్రావణ్ కుమార్, బి.రామేశ్వరరావు, అధ్యాపక బృందం అభినందించారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన సర్దార్ రవీందర్ సింగ్

కరీంనగర్, సెప్టెంబర్ 23(వాయిస్ టుడే)చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ కవితక్కని వారి నివాసంలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మెన్ సర్దార్ రవీందర్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మొక్కను అందజేశారు. వారి వెంట రామగుండం మాజీ డిప్యూటీ మేయర్ శంకర్ తదితరులున్నారు.

## ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి



కరీంనగర్ సెప్టెంబర్23(వాయిస్ టుడే)ఒక ఇంట్లో ఉన్న ఓటర్లందరి పేర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. శనివారం కరీంనగర్ పట్టణంలోని రాంనగర్, భాగ్య నగర్, సంతోష్ నగర్, విద్యా నగర్లో ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాలను పరిశీలించి ఇంటి యజమానులను కలసి ఓటర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక ఇంట్లో ఉన్న ఓటు హక్కు ఉన్న వారందరూ వేరు వేరు పోలింగ్ కేంద్రంలో కాకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టీవో మహేశ్వర్, తహసీల్దార్ రమేష్, ఆర్ఎలు అన్వార్, రఘు, బీఎల్దీలు రజిత, తార, వనజ పాల్గొన్నారు.



## గణపతి మండపాలను సందర్శించిన కొత్త జయపాల్ రెడ్డి

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): కరీంనగర్లోని పలు గణపతి మండపాలను కాంగ్రెస్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి సందర్శించారు .ఈ సందర్భంగా ఆయా గణపతి మండపాల కమిటీ సభ్యులు జయపాల్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.గణ నాథుడికి ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.విగ్నేశ్వరుడి ఆశీస్సులు కరీంనగర్ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. త్వరలో కరీంనగర్ ప్రజలకు మంచి రోజులు రానున్నాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు కొత్త జయపాల్ రెడ్డి. మంకమ్మతోటలోని 36వ డివిజన్ లోని చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాన్నీ సందర్శించారు. ఈ సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన జైపాల్ రెడ్డి కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరం చైతన్య యూత్ క్లబ్ సభ్యులు జైపాల్ రెడ్డి ని పూలమాల శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, సాయి కిరణ్, రమాకాంత్, పొన్నం మధు, అనుదీప్, ప్రనీత్ రెడ్డి, గణేష్ కుమార్, పాల్గొన్నారు.

## వినాయక మండపం లో మున్సిపల్ చైర్మన్ దంపతులు ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

జమ్మికుంట(వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మెదరివాడ గణనాథుని వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రాధిక దంపతులు మరియు వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్స్ లు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం లో భక్తులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణనాధుడికి ప్రత్యేక పూజలు

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు



వేములవాడ, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణంలోని 12వ వార్డుల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మడ అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో, ఆటో కార్మికులకు చొక్కాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.అట్లాగే 27వ వార్డుతో పాటు సెస్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన మరో గణనాధుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వ్యాధి నిర్ధారణ పరీక్షలకు కృషి చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి లలితాదేవి

కరీంనగర్ సెప్టెంబర్ 23(వాయిస్ టుడే)గర్భిణీల నమోదు వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు పెంపొందించడానికి జిల్లాలోని సూపర్వైజరి సిబ్బంది కృషి చేయాలని కరీంనగర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.లలితాదేవి అన్నారు. శనివారం స్థానిక జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ ధవఖానాల యొక్క ల్యాబ్ టెక్నిషియన్స్, సూపర్వైజరి సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ల్యాబ్ టెక్నిషన్స్ ను ప్రతి రోజు 50 శాంపిల్స్ ఇందులో డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కోసం జ్వర పీడితుల నుంచి కనీసం 05 శాంపిల్స్ ఎలిసా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కోసం సేకరించి టీ హబ్ కి పంపించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి రోజు 15 శాంపిల్స్ సేకరించి, పరీక్ష నిర్వహించాలన్నారు. గర్భిణీల నమోదు వ్యాధి నిరోధక టీకాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు పెంపొందించడానికి జిల్లాలోని సూపర్వైజరి సిబ్బంది కృషి చేయాలన్నారు. అలాగే వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డేని పాటించి, దోమల నివారణ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఐఓ డాక్టర్ సాజిదా అతహరి, పీఓ డాక్టర్ వినీత, ఎంసీహెచ్ డాక్టర్ జ్యోతి, ఎపిడమలజిస్ట్, సీహెచ్.రంగా రెడ్డి, డెమో, ల్యాబ్ టెక్నీషియన్స్, సూపర్వైజరి సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలన

### పైన పటారం లోన లొటారం లా కేటీఆర్ ఇలాకాలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు

### నాలుగు,ఐదు గ్రామాలకు ఇళ్ల పంపిణీ మిగతా వారికి మొండి చేయి

### బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) : గంభీరావుపేట మండలంలో త్వరలో డబుల్ బెడ్ రూమ్ లో పంపిణీ ఉన్నందున వాటి యొక్క నాణ్యతను పరిశీలన చేయగా పైన పటారం లోన లొటారం లాగా ఉన్నాయి స్థానిక మంత్రిగారు కేవలం కాంట్రాక్టర్ల లబ్ధి కోసం ఇండ్ల నిర్మాణం చేసినట్టుగా ఉన్నాయని స్లాబ్ పైన పరిశీలన చేయగా చేతితో తీసేస్తే పెచ్చులుగా ఊడిపోయి ఇసుకనే తప్ప సిమెంట్ మాత్రం కనిపించడం లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆఘమేఘాల మీద పంపిణీ చేస్తున్నారు కానీ వాటి యొక్క నాణ్యతను



కూడా పరిశీలన అధికారుల చేత చేయించి పంపిణీ చేయాలని లేనియెడల లబ్ధిదారులకు ప్రమాదాలు జరిగే విధంగా ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయని రెడ్డబోయిన గోపి అన్నారు. గంభీరావుపేట మండలంలో గ్రామాలెన్నో ఉండగా కేవలం నాలుగైదు గ్రామాలలో తూతూ మంత్రంగా నిర్మాణాలు చేసి మిగతా గ్రామాల వారికి మొండి చేయి చూపించడం వలసవాది కేటీఆర్ కే చెందుతుందని ఆయన ఎద్దేవా చేశారు. అనంతరం ట్రూ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్దకు చేరుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించి ప్రార్థించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంట అశోక్, మండల ఉపాధ్యక్షులు దేవేందర్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడె రమేష్, యువ మోర్చా అధ్యక్షులు విగ్నేష్ గౌడ్, సీనియర్ నాయకులు పంగ బాలరాజు నరసింహచారి, తిరుపతి, విక్రాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన మేయర్

కరీంనగర్ సెప్టెంబర్ 23(వాయిస్ టుడే) కరీంనగర్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నగరంలోని పలు వినాయక మండపాలను మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు. 53వ డివిజన్ పరిధిలోని ఫండస్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక పండపాన్ని సందర్శించి, స్కూల్ చైర్మెన్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కాశ్మీర్ గడ్డ హనుమాన్ దేవాలయంలో ప్రతిష్టించిన వినాయక మండపాన్ని సందర్శించి స్థానిక కార్పోరేటర్ శ్రీదేవి చంద్రమౌళితో కలిసి గణపతికి ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం చేశారు. 33వ డివిజన్ పరిధిలోని పెద్దమ్మ టెంపుల్ దేవాలయం సమీపంలో పెద్దమ్మ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకుని భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం అయ్యప్ప దేవాలయంలో సమీపంలో ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..గణేష్ నవరాత్రి ఉత్సవాలను నగర ప్రజలు సంతోషాల మధ్య జరుపుకోవాలన్నారు. పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన భద్రత మధ్య నిమజ్జనానికి వినాయకులను తరలిస్తామన్నారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు



వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ క్లబ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్

వేములవాడ, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన విఘ్నేశ్వర స్వామి వారిని శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన కుంకుమ పూజలో పాల్గొన్నారు.ప్రజలందరూ ఎల్లవేళలా సుఖ,సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి కోరుకున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపిస్తేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ముఖ్యంగా కుల వృత్తులను నమ్ముకుని జీవనం కొనసాగించే ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.తదనంతరం అర్చకులు ఆయనను ఆశీర్వదించి తీర్థ, ప్రసాదాలు అందజేయగా సంఘం నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ ఘన విజయం సాధించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, తూం మధు ముదిరాజ్ సంఘం నాయకులు చిక్కుడు మల్లేశం, చెన్నవేని శ్రీనివాస్,బోడిగే దివ్యకాంత్, రేగుల శ్రవణ్ కుమార్, బొడిగే సాయి,బొజ్జ ప్రశాంత్,గౌరవేని నాగరాజు, బైరి రఘు, కీసరి సాయి, చెరుకు కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్‌ను గౌరవప్రదంగా కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు పొనగంటి మల్లయ్య



జమ్మికుంట(వాయిస్ టుడే): జమ్మికుంట కు చెందిన తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకుడు పొనగంటి. మల్లయ్య శుక్రవారం రోజున బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ని గౌరవప్రదంగా కలిసారు. హుజూరాబాద్ గడ్డ మీద గులాబీ జెండా ఎగిరే లా అహర్ నీషలు పార్టీకోసం, ప్రజలతో మమేకమై శ్రమిస్తాను అని తెలియజేశారు.

## లోక్ అదాలత్ లో 637 కేసుల పరిష్కారం

### పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించి ప్రశంశ పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి సెప్టెంబరు 9వ తేదీన నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి లోక్ అదాలత్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 637 కేసులు పరిష్కరించడం జరిగిందని,గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించి ప్రశంశ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ చంద్రయ్య, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వేస్ట్ టు వండర్ కాంపిటీషన్ యొక్క పోస్టర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు



వేములవాడ, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో వేస్ట్ టు వండర్ కాంపిటీషన్ యొక్క పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు తెలియజేస్తూ యువత మరియు పట్టణ గృహిణి లు వేస్ట్ వండర్ కార్యక్రమంలో భాగంగా ఇంట్లో ఉన్నటు వంటి వేస్ట్ ప్లాస్టిక్, లేదా కార్డ్ బోర్డ్స్,టైర్లు ల నుండి డెకరేటివ్ ఐటమ్స్ లాంటి వస్తువులు తయారు చేసి మున్సిపల్ కార్యాలయంలో సెప్టెంబర్ 30వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి అక్టోబర్ రెండో తేదీన ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేయడం జరుగుతుందని వేస్టేజ్ ను బయటపడి వేయకుండా రీసైకిల్,రీ యూస్,అండ్ రెడ్యూస్ చేయవచ్చని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత పట్టణ పౌరులకు ఎంతగానో ఉందని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దే బాధ్యత పట్టణ పౌరులకు తెలియజేస్తూ ఇందుకుగాను సహకరించాలని పట్టణ ప్రజలను చైర్ పర్సన్ కోరారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ సంపత్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సిస్టమ్ మేనేజర్ వంశీకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ బ్యాంకును ప్రారంభించిన మేయర్ సునీల్ రావు

## స్టీల్ బ్యాంకుల ఏర్పాటుకు శ్రీకారం: మేయర్ సునీల్ రావు



కరీంనగర్ సెప్టెంబర్ 23(వాయిస్ టుడే)ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిర్మూలించాలనే ధృఢ సంకల్పంతో నగరపాలక సంస్థ మెప్మా ద్వారా స్టీల్ బ్యాంకుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ప్రతి నిత్యం ఇంట్లో శుభకార్యాల్లో వాడుకునే ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ కవర్లను నిర్మూలించాలని పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ నగరపాలక సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సిరి సమైఖ్య సంఘం పేరుతో సిరి స్టీల్ బ్యాంకును ఏర్పాటు చేశారు. నగరంలో సమైఖ్య సంఘాలు సభ్యులు గానీ ఇతర ప్రజలు ఎవరైనా చేసుకునే శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన తక్కువ అద్దెకు పొందే విధంగా స్టీల్ బ్యాంకును అందుబాటులోకి తెచ్చారు. శనివారం నగరపాలక సంస్థ సమీపంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో మొట్ట మొదటి సారిగా సిరి సమైఖ్య ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు కార్పోరేటర్లు, మెప్మా సమైఖ్య సభ్యులతో కలిసి సిరి స్టీల్ బ్యాంకును లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం అద్దెకు ఇచ్చేందుకు అందుబాటులో ఉన్న పలు రకాల వంట సామాగ్రీ వస్తువులైన వంట గిన్నెలను, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, మగ్గులు, గరిటెలు, బకెట్లు తదితర వస్తులను పరిశీలించారు. స్టీల్ బ్యాంకు ద్వారా ఇతరులకు అద్దెకు ఇచ్చే ప్రక్రియకు సంబంధించిన పలు వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్య ప్రజలకు భారం కాకుండా ప్లాస్టిక్ వస్తువులు వాడకుండ ఉండేలా నగరపాలక సంస్థ మెప్మా ద్వారా స్టీల్ బ్యాంకు సౌకర్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. నగరంలో ఎవరైన 500 మందితో శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలు చేసుకునే వారు నగరపాలక సంస్థ సమీపంలో ఉన్న సిరి స్టీల్ బ్యాంకును సంప్రదించి తక్కువ అద్దెను చెల్లించి వంటకు సరిపోయే వంట పాత్రలు, ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు తదితర వస్తువు తీసుకెళ్లవచ్చని పిలుపునిచ్చారు. నగరంలో 60 డివిజన్లలో అన్ని సమైఖ్య సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకును ఏర్పాటు చేసేందుకు మెప్మా ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ మెప్మా ద్వారా ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకులో కేవలం రూ.500 నుంచి 1000ల వరకు డిపాజిట్ రూపంలో చెల్లించి స్టీల్ బ్యాంకు సేవలను నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని, ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య, నక్క పద్మ కృష్ణ, పిట్టల వినోద శ్రీనివాస్, తుల రాజేశ్వరి బాలయ్య, షేకీరా అంజూమ్ బర్కత్ అలీ, అసిస్టెంట్ కమిషనర్ నరేష్, టీఎంసీ అనిత, సీవోలు సునీత, దీప, పద్మ, స్వప్న, సమైఖ్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడులను దర్శించుకున్న కార్పొరేట్ జంగిలి సాగర్



కరీంనగర్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): నగరంలోని 21వ డివిజన్ సీతారాంపూర్ పరిధిలో పలు మండపాలల్లో గణనాథుడులను దర్శించుకున్న 21వ డివిజన్ కార్పొరేట్ జంగిలి సాగర్. కార్పొరేట్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఏర్పాటు చేసిన మండపాలకు లడ్డూలను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జంగిలి సాగర్ దంపతులను వినాయక మండపాల నిర్వాహకులు సన్మానించారు.



## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్23(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పులి రాజు అకాలం మరణం చెందిగా వారి కూతురు లు పులి జాహ్నవి, పులి భార్గవి లకు తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ల సహకారంతో సుల్తానాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇరువురికి పది వేల రూపాయల చెక్కును శనివారం అందించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లను ఆదుకోవడం కొరకు తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్, పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ లు నిరంతరం కృషి చేస్తున్నాయని అన్నారు. జాహ్నవి,భార్గవిలకు ప్రతి సంవత్సరం ఫోటోగ్రఫీ దినోత్సవం రోజున పది వేల రూపాయలను తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ద్వారా అందిస్తామని అన్నారు. మండలంలోని ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా పథకంలో చేరాలని అన్నారు. ఈ సందర్భంగా తమ పిల్లల చదువులకు ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల అసోసియేషన్ లకు పులి రాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండలం ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లరాజు, జిల్లా గౌరవ సలహాదారులు కుర్మ రమేష్ బాబు, గంధం రాజేష్, మండల కోశాధికారి రాపోలు తిరుపతి, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ఏదుల్ల సంపత్, మియాపురం చింటు,శ్రీ మంతుల శివ,పాల్గొన్నారు.



## దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్23(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం పూసాల రోడ్ ద్వారకా నగర్ కు చెందిన శ్రీనివాస స్టీల్ జనరల్ సుంక పావని వేణు ల దంపతులు పూసాల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి తమ వంతు సహాయంగా ఐదు వేల నూట పదహారు రూపాయల విరాళ%శీ% అందజేశారు,మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో అతి పురాతన దేవాలయం శ్రీ లక్ష్మి నారాయణ స్వామి పునర్నిర్మాణంలో భాగంగా దాతలు ముందుకు వచ్చి దేవాలయ పునర్నిర్మాణానికి సహకరించిన, ఆలయ కమిటీ చైర్మన్ కోట రంగారెడ్డి ఇతర సభ్యులు లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ పునర్నిర్మాణంలో తాము భాగస్వామ్యం అవుతామంటూ ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా విరాళం అందజేసిన దాతలకు ఆలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు, భగవంతుడు వారి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు కలగజేయాలని సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు ఆలయ కమిటీ సభ్యులు పురం రమణ, వైద్య శివకృష్ణ వడాల శేఖర్ చొప్పరి సుమన్ చొప్పరి రాజు లతో పాటు తదితరులు ఉన్నారు..



## వినాయకుడికి 108 ప్రసాదాల నైవేద్యం

కరీంనగర్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): నగరంలోని 21వ డివిజన్ సీతారాంపూర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ లో గౌడ్ హాస్టల్ దగ్గర ఏర్పాటు చేసిన చేసిన వినాయక మండపం వద్ద నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా శనివారం వినాయకుడికి ముందుగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి అనంతరం మహిళలు వివిధ రకాల తయారు చేసిన 108 ప్రసాదాల నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసేవ సంక్షేమ కార్యక్రమంలో ముందు వరుసలో ఉంటా: కౌన్సిలర్ నారాయణ గుప్తా





**ఘనంగా గణపతి పూజ,హెూమం, అన్నదానం నిర్వహించిన కౌన్సిలర్ కొడిప్యాక నారాయణగుప్త.**

**హాజరైన ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరిక్రిష్ణ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు.**

తూప్రాన్, సెప్టెంబర్,23 వాయిస్ టుడే ప్రతినిధి : మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని శివశక్తి యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద యజ్ఞ హెూమం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరిక్రిష్ణ హాజరై పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో అయు అర్యోగ్యలతో ఉండాలని కోరుకున్నమన్నారు.

శనివారం ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి, ప్రముఖ సంఘసేవ కులు మున్సిపల్ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యజ్ఞ యాగాదులు, హెూమం, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ గుప్త మాట్లడుతూ మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. అన్ని దానాల కన్న అన్న దానం మిన్న అని అన్నారు. లోక కళ్యాణం కోసం యజ్ఞ యాగాదులు హెూమం నిర్వహించి ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాని పేర్కొన్నారు. విఘ్నేశ్వరుడు క్రుప కటాక్షాలు ప్రజలందరి పై ఉండి సిరి సంపదలతో ఆయు ఆరోగ్యలతో సుఖ సంతోషాలతో వర్థిల్లాలి భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, నాయకులు గడ్డం ప్రశాంత్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, మన్నే శ్రీనివాసరావు, సతీష్ చారి,కిష్టారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి,గడ్డం రవీందర్, స్వర్గం మురళి, ప్రభాకర్ గుప్తా, చంద్రారెడ్డి, పొడలపల్లి రమేష్ ,ఉప్పల అశోక్ గుప్త, పడకంటి శ్రీనివాస్ గుప్త, చంద నారాయణగుప్త, బాలరాజు గుప్తా, కొడిప్యాక నాగరాజు, కొడిప్యాక చిన్న నారాయణ గుప్త, కమటాల రాజేశ్వర్ గుప్త, నీల ప్రవీణ్ గుప్త, పల్లేర్ల బాలేష్ గుప్త, గబ్బుల సిద్ధిరాములు గుప్త, ఉప్పల నర్సింలు గుప్త, కోవూరు శ్రీనివాస్ గుప్త, గంగం శ్రీనివాస్ గుప్త, గబ్బుల సత్యవ్రత్ గుప్త, తాటి చంద్రవధన్, విశ్వం ,అంజి ,నాని వెంకట్ , వెంకటేష్,సాయి యాదవ్, రవీందర్ తోపాటు ప్రజా ప్రతినిధులు శివశక్తి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బీఎస్పీ గద్దెను కూలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

## దుబ్బాక ఇన్చార్జ్ జింక సంజీవ్ డిమాండ్



దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 23,: సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ మండల కేంద్రం లోని మొన్న 19 తారీకు నాడు సిద్దిపేటలో బహుజన సమాజ్ పార్టీకి గద్దె కట్టడం జరిగింది అదే విధంగా గద్దెకు పూర్తిగా మున్సిపల్ అధికారులు పర్మిషన్ ఇస్తే రంగనాపల్లి చౌరస్తా దగ్గర గద్దె కట్టిన ఆ యొక్క గద్దెకు మరియు రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ వచ్చి ఆ యొక్క గద్దె ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా గద్దె అయిపోయిన తర్వాత మీటింగ్ అయిపోయిన తర్వాత కూడా బహుజన దండయాత్ర ఏదైతే ఉందో అది అయిపోయిన మూడు రోజులు గడిచిన వరకు మున్సిపల్ అధికారులు రాత్రి 1:30 గంటల సమయంలో గద్దె దగ్గరకు పోయి కూలగొట్టడం జరిగింది కావున బహుజన సమాజ్ పార్టీ నుంచి మేము డిమాండ్ చేయడం ఏమిటంటే తెలంగాణలో కనీసం గద్దెలు కట్టే అధికారం మాకు ఇవ్వలేరు అంటే మీది దొంగల రాజ్యం దొరల అహంకారం అని ఇవ్వాలా నిదర్శనం జరిగింది రాత్రి హరీష్ రావుకు రాని ప్రత్యేకమైన చొరవ తీసుకోని ఆ యొక్క గద్ద కూలగొట్టడానికి మున్సిపల్ అధికారులతో మాట్లాడి మళ్లీ పూర్తిస్థాయిలో మాట్లాడిన కేవలం హరీష్ రావు దే అని నేను డిమాండ్ చేయడం జరిగింది రాబోయే రోజుల్లో బహుజన సమాజ్ పార్టీ గద్దెకు మేము కట్టించుకున్నామో ఏదైతే మీరు కూలగొట్టినారో సమాజంలో కరెక్టు కాదని చెప్పి బహుజన సమాజ్ పార్టీ నుండి తెలియజేయడం జరుగుతుంది. అధికారంలో ఎప్పుడూ ఏ పార్టీ అయినా గాని గద్దెలు కూలగొట్టడం కరెక్టు కాదని మేము డిమాండ్ చేస్తున్నాము వెంటనే బహుజన్ సమాజ్ పార్టీ గద్దెను కులగోట్టిన వారిపై పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము.



## భాజపా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా కొప్పెర సంతోష్ రెడ్డి నియామకం

### భాజపా పార్టీ బలోపేతానికి, రైతు సంక్షేమానికి కృషి చేస్తాను

వేములవాడ, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో శనివారం భాజపా జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోల కృష్ణస్వామి,బీజేపీ పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు చేతులమీదుగా వేములవాడ పట్టణ బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులుగా కొప్పెర సంతోష్ రెడ్డిని నియమిస్తూ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా పట్టణాధ్యక్షులు కొప్పెర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోల కృష్ణస్వామి, భాజపా నాయకులందరికీ పేరు పేరునా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, భాజపా బలోపేతానికి, రైతు సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వేములవాడ పట్టణ ఉపాధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్,వేములవాడ పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు అప్పవారి హరికృష్ణ,గుడిసె వినోద్, నర్సయ్య,సగ్గు రాహుల్,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గోని కొప్పెర సంతోష్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## అంగన్ వాడీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ డిమాండ్

### సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం




కామారెడ్డి/ బాన్సువాడ (వాయిస్ టుడే): బాన్సువాడ పట్టణ కేంద్రంలో గత 13 రోజులుగా అంగన్ వాడీ టీచర్లు హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె చేస్తా ఉన్నారు, ఆ సమ్మెలో భాగంగా శనివారం అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది, ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు జె. రవీందర్ మాట్లాడుతూ. గత 13 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న యూనియన్ జేఏసీ నాయకులతోనే పిలిచి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని మినిస్టర్ ని డిమాండ్ చేశారు, శుక్రవారం శిశు %ꀬ% సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఇష్టం వచ్చినట్టు అడ్డగోలుగా మాట్లాడటం జరిగింది ఆగస్టు 18 వ తేదీన జరిగిన చర్చల్లో భాగంగా అంగన్ వాడీ టీచర్ కు రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని చర్చలు జరిపి ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్ళిన తర్వాత జీతం పెంపు పైన కూడా కచ్చితంగా మంచి హామీ వింటర్ అని వెళ్ళిన తర్వాత మరొకసారి మోసం చేయడం జరిగింది, అందుకోసమే అంగన్ వాడీ టీచర్లు అనేక దఫాలుగా చర్చ జరిపిన తర్వాతనే ఈ యొక్క సమ్మెలకు వెళ్లడం జరిగింది, ఈ కార్యక్రమంలో. విజయ, రేణుక, శివగంగా, అనసూయ, లక్ష్మీ, విజయలక్ష్మి, అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ , సీఐటీయూ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపిన అంగన్ వాడీ ఉద్యోగులు



కామారెడ్డి/నసురుల్లాబాద్ (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్ వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారంతో 13వ రోజుకు చేరుకుంది, ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ తమ డిమాండ్లను నెరవేర్చాలని మోకాళ్లపై కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ప్రభుత్వం గౌరవ వేతనం కాకుండా సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలన్నారు, అలాగే పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలి, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలి, రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలి, ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు చెల్లించాలి, గత నిబంధనల ప్రకారం ఎస్ ఎస్ సి అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి, బిఎల్ఓ డ్యూటీలురద్దు చేయాలి, ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులను చేయించకూడదు, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలి, పక్క భవనాలు మౌలిక వసతులు కల్పించాలి జీవో నెంబర్ 14, 19, 8, లను వెంటనే సవరించాలి, 5 సంవత్సరాల లోపు పిల్లలను చర్చుచుకోవద్దని ప్రవేట్ పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేయాలి, ఈ కార్యక్రమంలో. మండలంలోని అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.



## అంగన్ వాడీ నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి/ బీర్కూర్ (వాయిస్ టుడే): బీర్కూర్ మండల కేంద్రంలో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగన్ వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలపడం జరిగింది,రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాసరావు పీసీసీ డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి,డాక్టర్ అనిల్ రెడ్డి ,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్,దామరంచ ఛైర్మన్ కమలాకర్ రెడ్డి గార్లు మాట్లాడుతూ. గత 13 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం చాలా సిగ్గుచేటు బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్నతమైన పదవిలో ఉన్న స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ని అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలపై పలకరించకపోవడం ఇంకా సిగ్గుచేటు.వారి డిమాండ్లను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలి లేనియెడల రాబోవు రెండు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం రాబోతున్నది వారి డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని అన్నారు, కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ఏక్బాల్,డీసీసీ డెలిగేట్ గంగా ప్రసాద్, అమృత్, హన్మగొండ,అనిల్, గంగప్ప,బోయుడి లక్ష్మన్,గజ్జల సాయిలు,పీర్యా నాయక్, ఇమ్రాన్, శ్రీనివాస్,సాయిలు, మధు ,హన్మంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నాలుగవ రోజు మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

కామారెడ్డి/ బాన్సువాడ (వాయిస్ టుడే): బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె లో భాగంగా నాలుగవ రోజుకు చేరిన సమ్మె సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ. మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 25వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా కార్యక్రమంకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో. ముస్తఫా, శేషమ్మ, సఫియా, నజీమా బేగం, హైమది బేగం, సాయిలు, మధ్యాహ్నం భోజనం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






## బొమ్మనపల్లి వినాయక మండపం వద్ద అన్నదానం

### అన్నదానం ఏర్పాటు చేసిన మౌనిక చక్రధారికి కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు

చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యలో మౌనిక చక్రధారి దంపతులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన సామాజిక సేవకురాలు కొంకటీ మౌనికచక్రధారి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మౌనిక చక్రధారి దంపతులు భవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని,పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత కొంకటి అద్వైత భూషణ్, సీనియర్ జర్నలిస్ట్ కొంకట బాలయ్య స్వరూప,కొంకటి విజయ్ నిరోష,కొంకట వెంకట స్వామి, కళ్యాణి,మిట్టపల్లి ఆదర్శ్,వార్డు సభ్యురాలు,కొంకట రజిత,సమ్మరావు,అంబేద్కర్ సంఘం నాయకులు,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నల్ల



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్23(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం పూసాలలో హనుమాన్ నగర్ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ గణపతి నవరాత్రులు సందర్భంగా శనివారం దాతలు చొప్పరి రాజు ఆధ్వర్యంలో మూడు వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు, అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో మహా గణపతికి టెంకాయ కొట్టి పూజ లు నిర్వహించారు,ప్రతి సంవత్సరం ముస్లిం కుటుంబ సభ్యులు గణపతి నవరాత్రులలో పాల్గొంటూ కోలాటాలు ఆడుతూ పాడుతూ సంబరాలు చేసుకుంటూ ఎంతో సంతోషకరమైన విషయం.

## మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

ఖమ్మం, (వాయిస్ టుడే): మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జీప్ జాతా ఈరోజు ఖమ్మం టూటౌన్ పరిధిలో 43 వ డివిజన్ రేవతి సెంటర్‌లో జరిగింది ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ. మణిపూర్ మారణకాండ ను మరిపించి మహిళల. దృష్టిని మళ్ళి చండం కోసం వారిని . మభ్యపెట్టి ధోరణిలి తో గత 9 సంవత్సరాల బిజెపి పాలనలో మహిళలు గుర్తుకురాలేదని రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మహిళా ఓటర్లుకు గాలంవేయడం కోసం మహిళా రిజర్వేషన్ బిల్లు ఇచ్చి నట్టే ఇచ్చి అందని ద్రాక్ష లాగ తక్షణమే అమలు చేయకుండా పెట్టడం మహిళలను మోసగించడమే అనేక బిల్లులు పార్లమెంటు లో మెజారిటీ సభ్యులున్నారని ఏ నిబంధనలు లేకుండా పాస్ చేసుకున్నా బిజెపి. మహిళా బిల్లు కొచ్చే సరికి ఇంతకాలం జాప్యం చేయడంమే కాకుండా బిల్లు ప్రవేశ పెడుతూ జనగణన నియోజకవర్గ పునర్విభజన తరువాత బిల్లు అమల్లోకి వస్తుందని చెప్పడం లో కపట ప్రేమ కనిపిస్తుంది దీనివల్ల మహిళలు నష్టపోతారు అని అన్నారు.



## అంతరాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశం




### రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలు

ఖమ్మం: తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో చట్ట వ్యతిరేక కార్యకాలాపాలకు చెక్ పెట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ సూచించారు. రానున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అధ్యక్షతన అంతర్రాష్ట్ర మరియు జిల్లా సరిహద్దు పోలీసు అధికారులతో సత్తుపల్లి మున్సిపల్ కాన్ఫరెన్స్ హాల్ లో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ రూరల్ డీసీపీ అజీతా, ఏలూరు ఆడిషనల్ ఎస్పీ భాస్కర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒయస్డీ సాయి మనోహర్ , అడిషనల్ డీసీపీ కెఆర్కే ప్రసాద్ రావు, ఏసీపీలు రామనుజం, గణేష్, ప్రసన్న కుమార్, రహేమాన్, ఇంటిలిజెన్స్ అధికారులు, జిల్లా సరిహద్దు పోలీసు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దులో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు మద్యం, బోగస్ ఓటర్లు, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించాలన్నారు. ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ విషయంలో ఇరు జిల్లాల, రాష్ట్రాల అధికారులు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గతంలో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వారిని నియంత్రించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. సరిహద్దులో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని, పోలీస్ అధికారులు వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
ఆదివారం, 24 సెప్టెంబరు, 2023

### గ్రూప్ 1 పరీక్షను హైకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో

# బిఎస్పీ పార్టీ మీడియా సమావేశం

**మేడ్చల్ జిల్లా అధ్యక్షులు - బానోత్ రవీందర్ నాయక్**




మేడిపల్లి, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ) : ఈ రోజు గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ ని హైకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి కొన్ని ప్రశ్నలు సంధించారు.

తెలంగాణలో ఉన్న 50 లక్షల మంది నిరుద్యోగుల పక్షాన వారికి అండగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ %ఖ్రూా% గత సవత్సరం నుండి పోరాడుతున్నారని. నిరుద్యోగులకోసం ఆమరణ నిరాహారదీక్షను సైతం చేసి ప్రాణాలు లెక్కచేయకుండా దీక్ష చేపడితే ప్రభుత్వము దిగి వచ్చి గ్రూప్ 2 పరీక్షను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని రవీందర్ నాయక్ అన్నారు.గ్రూప్ 1 పరీక్షలను కూడా రద్దు చేయాలని %ఖ్రూరాజ% కమిషన్ ను పూర్తిగా రద్దు చేసి చేర్మెన్ జనార్ధన్ రెడ్డిని కమిషన్ సభ్యులను అరెస్ట్ చేయాలని గతంలో మా రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్ చేసారని గుర్తు చేశారు.

హైకోర్టు తీర్పుతోనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని పూర్తిగా రద్దు చేసి కమిషన్ ను ప్రక్షాళన చేసి మళ్ళీ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. 278 షీట్స్ పైన పూర్తి విచారణ జరపాలి. షీట్స్ ఎవరి ద్వార వచ్చయనేది నిగ్గు తేల్చాలి. నైతిక బాధ్యతా వహిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తక్షణమే రాజీనామ చేయాలని అన్నారు.

ఈ ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర గవర్నర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికి ప్రభుత్వము స్పందించకుంటే తెలంగాణలో ఉన్న నిరుద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.

రేపు జిల్లా వ్యాప్తంగా శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని విడతల వారీగా ఈ ప్రభుత్వం పై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. పత్రిక సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల అంబేద్కర్, జిల్లా కోశాధికారి కసుకుర్తీ శ్రీహరి పాల్గొన్నారు.

### ఘనంగా సీనియర్ బిఆర్ఎస్ నాయకులు యాచారం మహేష్ జన్మదిన వేడుకలు



పిర్జాదిగూడ, సెప్టెంబరు 23 (వాయిస్ టుడే) : పీఎంసీ 4 వా డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాసారం మహేష్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన దర్గా దయాకర్ రెడ్డి చైర్మన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ మరియు దేశ గొని శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ బోయిన్పల్లి మార్కెట్ కమిటీ, మరియు పీఎంసీ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ జనరల్ సెక్రెటరీ పాశం రాజు యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరమల్ల సత్యనారాయణ గౌడ్ , మున్సిపల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవ్ సింగ్ నాయక్, తండా శ్రీనివాస్ గౌడ్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు విజయ్ కుమార్, కాటపాక భరత్ , రాజు గౌడ్, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



### 13వ రోజుకు చేరిన అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె

**మానవహారం చేసి ప్రభుత్వంపై నిరసన తెలిపిన కాంగ్రెస్, సిపిఐ పార్టీ, అంగన్వాడి ఉద్యోగస్తులు, నాయకులు**

మేడిపల్లి,సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) : మేడిపల్లి మండలం తాసిల్దార్ ఆఫీస్ ముందు చేపట్టిన తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ నిరవధిక 13వ రోజు సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పిర్జాదిగూడ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మరియు సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ ఇరువురు సమ్మె చేస్తున్న స్థలాన్ని సందర్శించి ఉద్యోగుల కు మద్దతు తెలియజేయడం జరిగింది. అనంతరం మానవహారం చేసి ప్రభుత్వంపై నిరసన తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి తుంగతుర్తి రవి మరియు రచ్చ కిషన్ ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగస్తుల సమ్మె తెలపట్టి 13 రోజులు అయినా ఇప్పటికీ ప్రభుత్వం చర్చలు పిలవకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి అంగన్వాడి హెల్పర్స్ అండ్ టీచర్స్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారికి కనీస వేతనం 26,000/- లు చెల్లించాలని, గ్రాట్యుటీ అమలు, పర్మినెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగాచారి, సోమయ్య, ఐలేష్ యాదవ్, రమేష్, నగేష్, శ్రీకాంత్ పటేల్, సుధీర్, రవితేజ గౌడ్, మజాక్, ఉదయ్ రాజ్ గౌడ్, ఉదయ్ ముదిరాజ్, నాగరాజు అంగన్వాడి సమ్మె చేస్తున్న నాయకురాలు ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్%ఒ% హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి, కోశాధికారి ఎం ప్యారిజాన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి సుచిత్ర, ఆర్ సులోచన, కోశాధికారి కే.కవిత జిల్లా సహకార కార్యదర్శి ధనలక్ష్మి ఘట్కేసర్ మండల్ నాయకులు ఎస్ భాగ్యలక్ష్మి, సులోచన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక నిమర్జనం చేద్దాం




### మేయర్ - జక్కా వెంకట్ రెడ్డి పీర్జాదిగూడ మినీ ట్యాంక్ బండ్ పై ప్రత్యేకంగా క్రెన్ ఏర్పాటు

పీర్జాదిగూడ, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) : వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని వినాయక నిమజ్జనానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు "మినీ ట్యాంక్ బండ్" కట్టపై అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు పక్కాగా చేశామని మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ.

వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. శోభాయాత్ర జరిగే మార్గంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతులు చేప ట్టాలని మున్సిపల్ అధికారులకు అదేవిధంగా విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఉప్పల్ డిపో,మేడిపల్లి నుండి వరంగల్ జాతీయ రహదారి వెంట వచ్చే విగ్రహాలు మీదుగా పీర్జాదిగూడ ఓల్డ్ విలేజ్, పర్వతాపూర్ నుండి వచ్చే వినాయకులను రామకృష్ణ నగర్ మీదుగా ఒక రూట్‌మ్యాప్ ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనం చేసే ప్రాంతంలో ప్రత్యేకంగా క్రేన్‌లను ఏర్పాటు చేయటంతో పాటు, ప్రత్యేక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.విగ్రహాలను తీసుకు వచ్చే భక్తులు నగరపాలక సంస్థ సిబ్బందికి సహకరించాలని పేర్కొన్నారు. నిమజ్జనం సమయంలో చెరువు సమీపంలోకి చిన్న పిల్లలను పంపకుండా, మండప నిర్వాహకులు, తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసులు పకడ్బందీ భద్రత ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు.

### చెంగిచెర్లలో ఘనంగా గణనాథుని పూజలు

**ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్**

బోడుప్పల్, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) : ఈ రోజు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ చెంగిచెర్ల లో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్తలక్ష్మి రవి గౌడ్ పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం లడ్డు వేలంపాట నిర్వహించడం జరిగింది. లడ్డు వేలంపాటలో రూ. 18000/- కాలని అధ్యక్షులు జి. నర్సింహచారి, దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. అన్నదానంకు సహకరించిన దాతలు ఎం. సర్వయ్య , సోమలక్ష్మి దంపతులు వారి కుమారుడు, సాయికృష్ణ - సాహిత్య దంపతులు, శ్రీవష్ కూమార్ - గౌతమి దంపతులు. సురేష్ రెడ్డి, వీరాంజన్ రెడ్డి, మరియు కాలనీ సభ్యులు గణేష్ - ప్రసన్న దంపతులు.

ఈ కార్యక్రమంలో నాయకులు పల్సాం సోమన్న గౌడ్, ప్రెసిడెంట్ నరసింహ చారి, వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, జనరల్ సెక్రటరీ, ఎస్ రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ, ఎం వెంకటయ్య, ట్రెజరర్, కే సందీప్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి రాములు, జి కమలాకర్ రెడ్డి, సలహాదారులు, రామకోటేశ్వరరావు, వెంకటేష్, నవీన్ కుమార్, రాజు, రాజారెడ్డి, గణేష్ తదితరులు కాలనీ వాసులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.





### ఘనంగా ప్రతీ సంవత్సరం సంస్కృతిక, అన్నదాన కార్యక్రమాలు

**గత 40 సంవత్సరాలుగా కళ్యాణ్ పురి కాలనిలో కొనసాగిస్తున్న కమిటీ**

సికింద్రాబాద్/ఉప్పల్ సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి) గత 40 సంవత్సరాలుగా వినాయక చవితి వేడుకలను ఉప్పల్ కళ్యాణ్ పురి కాలనిలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కాలనీ ప్రెసిడెంట్ శివరామరాజు సెక్రటరీ వికాస్ తెలిపారు.

శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాలని లో కులమతాలకు అతీతంగా ఈ వినాయక చవితి పండగను జరుపుకుంటాము.ప్రతీ సంవత్సరం అన్నదాన కార్యక్రమం, ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు. కాలనీ వారికి వివిధ కళలపై శిక్షణ ఇప్పించి నృత్యప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ పురి కాలనీ వైస్ ప్రెసిడెంట్ శశి కుమార్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ మైపాల్ రెడ్డి,డ్యూటీ మెంబర్స్ శ్రీనివాస్ చారి,ప్రకాష్ రావు ,సూర్య ప్రకాష్, ఏ ఎస్ ఎన్ మూర్తి,మదన్ మోహన్ రావు ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

### చీరలో వయ్యారాలు ఒలకబోసిన

# నభా నటేష్..

ఇస్మార్ట్ శంకర్ సినిమాతో కెరీర్‌లో కావాల్సినంత పెద్ద బ్రేక్ అందుకున్నారు నభా నటేష్. దానికి ముందు చేసిన 'నన్ను దోచుకుందువటే' సినిమా ఫ్లాప్ కావడంతో అందం ఉన్నా కూడా ఎందుకో అమ్మాయికి క్రేజ్ రాలేదు. కానీ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో ఓవర్ నైట్ క్రేజ్ సంపాదించుకుంది నభా నటేష్. అడి అలా ఉంటే నభా నటేష్ తాజాగా కొన్ని ఫోటోలను పంచుకుంది.. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కన్నడ అందం నన్ను దోచుకుందువటే చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఇస్మార్ట్ శంకర్‌లో హీరోయిన్'గా నటించి బంపర్ హిట్ కొట్టింది. దీంతో తెలుగులో స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వస్తున్న సమయంలో నభా నటేష్ అనుకోని రోడ్డు ప్రమాదం కారణంగా సినిమాలకు దూరం అయ్యింది. ఈ విషయంలో నభా స్పందించింది. ఆ రోడ్డు ప్రమాదం అనేక అవకాశాలను దూరం చేసిందని తెలిపింది. ఏది ఏమైనా ఆరోగ్యంగా ఉండడం ముఖ్యమని.. తాను బతుకుతానని అనుకోలేదని.. భుజం ఎముక విరిగడంతో.. డాక్టర్స్ అనేక ఆపరేషన్లు చేశారని తెలిపింది.



### మట్టి గణపతిని ప్రతిష్టాపించిన వారికి 5 వేల రూపాయలు అందించిన దొంతిరి

పిర్జాదిగూడ, సెప్టెంబర్ 23 (వాయిస్ టుడే) : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మన 25వ డివిజన్ క్రాంతి కాలనీ ఫ్రెండ్ యూత్ అశోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతిని 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సందర్శించి గణనాధుని పూజలో పాల్గొన్నారు. అనంతరం గణమతి మండపం కోసం 30,000/ రూపాయలు యూత్ సభ్యులకు అందించిన స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, తదనంతరం 25వ డివిజన్ విహారిక కాలనీ గ్రీన్ రువెజ్అపార్ట్మెంట్ యందు ప్రతిష్ఠించిన మట్టి గణపతిని స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మట్టి గణపతిని ప్రతిష్ఠించినందుకు 5000 రూపాయలు అందించడం జరిగింది.



